: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

గుంటూరు

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

2-8-2026
ఆదివారం
సంపుటి: 32
సంచిక: 183
పేజీలు: 12
వెల: 8.00



# వికసిత్ ఆంధ్ర సాకారం

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోడీ

## నాడు కొబ్బరికాయ కొట్టాం నేడు గుమ్మడికాయ కట్టాం..

భోగాపురం ఎయిర్‌పోర్టుపై సిఎం చంద్రబాబు



భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఓవర్‌వ్యూ

# ఉత్తరాంధ్ర ఇక ఉత్తమాంధ్ర

## ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణం సఫలం

### భోగాపురం విమానాశ్రయంతో కొత్త దిశ

### వంశధార, గోదావరి నదులను అనుసంధానిస్తాం: సిఎం చంద్రబాబు

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశదిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేననని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారంచుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్యసమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జిఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, ప్రస్తుతం కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు >>2

## చంద్రబాబు కృషితో పెట్టుబడుల వెల్లువ

### - ప్రధాని ప్రశంస

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సిఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, >>2




శనివారం భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీకి బొబ్బిలి వీణను బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు రామ్మోన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, గవర్నర్ అబ్దుల్ నజీర్, డి.సిఎం పవన్, మంత్రి లోకేష్ తదితరులు

## సెమి కండక్టర్ యూనిట్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన

**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ తయారీ రంగానికి చిరునామాగా మార్చే క్రమంలో మరో ప్రతిష్ఠాత్మక అడుగు పడింది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆసిప్) సంస్థ, దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ భాగస్వామ్యంతో జిల్లాలో ఆనందపురం >>2

# వృద్ధి ఇంజిన్‌గా ఏపి

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'భోగాపురం' లాంచ్‌ప్యాడ్

### ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు భేష్: ప్రధాని మోడీ

### రూ. 18 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**విశాఖపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, స్వర్ణాంధ్ర - వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు నేటి రోజు ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి, శ్రీకూర్మం కూర్మనాథస్వామి, పైడితల్లి అమ్మవారికి నమస్కారాలు తెలుపుతూ ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని, విమానాశ్రయం ప్రారంభంతో పాటు రాష్ట్రంలో సుమారు రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరుపెట్టడం ఆనందంగాఉందని పేర్కొన్న మోడీ, ఉత్తరాంధ్ర యువతకు ఈ >>2

## మోడీ విధానం 'నేషన్ ఫస్ట్'

### -సిఎం చంద్రబాబు

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రపంచం ఐటీ నుంచి ఎఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోడీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సిఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోడీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్ధాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోడీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో.. భారత దేశానికి మోడీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని.. ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోడీఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి >>2



## ఎగతాళి చేసినవారి నోటికి తాళం

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్ర బస్సు రాని చోట ఎయిర్‌బస్సా అని ఎగతాళి చేసిన వారికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణమే గట్టి సమాధానం" అని అన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి ఏర్పడాలని తాను పట్టుదలగా కృషి చేసిన కారణం అభివృద్ధేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు పేరు విమానా >>2



## మోడీ, చంద్రబాబు విజన్‌కు నిదర్శనం

### - మంత్రి నారా లోకేష్

**భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, "ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం ఎందుకని ప్రశ్నించిన వారికి భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయమే సమాధానం. ఎర్రబస్సు రాదన్న చోట ఎయిర్‌బస్సు వచ్చింది.. ఇదే ఉత్తరాంధ్ర దెబ్బ" అని అన్నారు. ఇది కేవలం ఒక విమానాశ్రయం ప్రారంభం మాత్రమే కాదని, ప్రధాని మోడీ 'వికసిత్ భారత్' సంకల్పం, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కలిసిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం కీలక మలుపు అవుతుందని, రైతుల త్యాగం, కార్మికుల కష్టం, ప్రభుత్వ >>2

## రైతు బజార్లలో చౌక బియ్యం

**విజయవాడ.ఆగస్టు 1.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం నిత్యావసరాలను తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటోంది. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు భారీగా పెరగటంతో.. సామాన్యులకు రిలీఫ్ ఇచ్చేలా కొత్త విధానం అమలు చేయనుంది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో తక్కువ ధరలకే బియ్యం అమ్మకాలు ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకు బియ్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం డిసైడ్ అయింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైస్ మిల్లర్ల ప్రతినిధులతో చర్చలు జరిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను >>2

## డిప్యూటీ స్పీకర్‌పై సిబిఐకి ఫిర్యాదుచేసిన మాజీ ఐపిఎస్

**విజయవాడ,ఆగస్టు 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభ డిప్యూటీ స్పీకరు రఘురామపై మాజీ ఐపిఎస్ అధికారి పివి సునీల్ కుమార్ సిబిఐకి ఫిర్యాదు చేసారు, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కోరిన రికార్డుల విషయంలో రఘురామకృష్ణరాజు తనను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని, తనప్రాణాలకు ముప్పుఉందని మాదల శ్రీనివాస్ అనేవ్యక్తి పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఓ పత్రికలో వచ్చినకథనాన్ని సునీల్‌కుమార్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టానికి సంబంధించిన రెండు సిబిఐ కేసుల నేపథ్యంలో ఈ సంఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. 2019లో నమోదైన కేసులో రూ.947.71 కోట్లు, 2021 నాటి మరో కేసులో రూ.237.84 కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం >>2


## ఎపి అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం

### కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**విజయనగరం(భోగాపురం) ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఎపికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు పర్యటించడం నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భోగాపురంలో నిర్మించిన అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందని శ్రీనివాస వర్మ అన్నారు. సుమారు రూ.5,000కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ విమానాశ్రయం రాబోయే రోజుల్లో లక్షలాది మంది ప్రయాణికులకు సేవలు అందించ >>2

# ఉధృతంగా గోదావరి



శనివారం ధవళేశ్వరం వద్ద ఉధృతంగా గోదావరి

## ధవళేశ్వరం వద్ద తొలి ప్రమాద హెచ్చరిక

### 12.60 అడుగులకు చేరిన నీటిమట్టం

### కోనసీమ లంక గ్రామాలకు రాకపోకలు నిలిపివేత

**రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు1(ప్రభాత వార్త):** ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. భద్రాచలం నుంచి భారీ వరద ప్రవాహం ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి చేరుతుండటంతో గోదావరి ఉధృతి మరింత పెరిగింది. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు తొలి ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం 12.60 అడుగులకు చేరుకుంది. బ్యారేజీకి వస్తున్న భారీ వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని దిగువకు 10,94,162 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితిని బట్టి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశమూ ఉందని వెల్లడించారు. గోదావరి ఉధృతి కారణంగా కోనసీమ జిల్లాలోని పలు లంక గ్రామాలతో భూసంబంధ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ఉధృతికి కాజ్‌వేలు నీట మునగడంతో కొన్ని చోట్ల దెబ్బతిన్నాయి.
దీంతో లంక గ్రామాల ప్రజలు అత్యవసర అవసరాల కోసం బోట్ల ద్వారానే ప్రయాణాలు సాగిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరే అవకాశం ఉండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు సంయుక్తంగా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచారు. సహాయక శిబిరాలు, ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు వరదను వీక్షించేందుకు ప్రజలు, పర్యాటకులు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని పోలీసులు హెచ్చరించారు. సెల్ఫీలు, వీడియోలకోసం బ్యారేజీపైకి వెళ్లడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. గోదావరిలోస్నానాలు, చేపల వేట, పడవ >>2



# ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం,ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ప్రధాని మోడీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలసి ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం వేదికపై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను చేశారు. అనంతరం ప్రారంభోత్సవ వేదికపై అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు భాగస్వామ్యం అయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారిజరిగే వేడుకకాదు ఇదిఅని.. యుగానికి ఒకసారి జరిగే పండగఅని రామ్మోహన్ నాయుడు అన్నారు. అవకాశాలనిధి.. భోగా పురం విమానాశ్రయం.. ప్రధాని మోదీ చేతుల >>2

## రాష్ట్రానికి పన్నువాటా రూ. 4,597 కోట్లు విడుదల

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాల ఆర్థిక స్థితిని మరింత బలపరిచేందుకు, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులకొరత లేకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర పన్నుల వాటా కింద దేశంలోని అన్ని రాష్ట్రాలకు కలిపి ఒక్కసారిగా రూ.1,09,019 కోట్లను విడుదల చేసింది. పన్నుల వాటా కింద ఏపీకి రూ. 4,597 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణ రాష్ట్రానికి రూ. 2,370 కోట్లు కేటాయించారు. మూలధన వ్యయం పెంచడానికి, >>2

2-08pg2exHNWMJQE_2-08pg2exHNWMJQE.qxd 02/Aug/26 12:17 AM Page 1





శనివారం ప్రధాని భోగాపురం రాక సందర్భంగా థింసా స్వాగత నృత్యం దృశ్యం



కళాత్మకంగా రూపొందించిన భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఇన్నర్ వ్యూ



శనివారం భోగాపురంలో ప్రధాని మోడీకి వీడ్కోలు పలుకుతున్న మంత్రి లోకేష్

## మోడీ విధానం 'నేషన్ ఫస్ట్'

>> చెప్పారు. మోడీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోడీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, 'రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్' మోడీయేనని వ్యాఖ్యానించారు.

## పెట్టుబడుల వెల్లువ

>> రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. పెట్టుబడులు-ఉపాధి-అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఎ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఎపిలో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోడీ ప్రశంసించారు.

## చౌక బియ్యం

>> ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరకే బియ్యాన్ని విక్రయించేలా ప్రభుత్వానికి సహకరిస్తామని ఆయనకు మిల్లర్లు హామీ ఇచ్చారు. బిపిటి, కెన్‌ఎమ్ స్టీమ్ రైస్ కేజీ రూ.52, ముడి బియ్యం కెజి రూ.50 చొప్పున విక్రయించాలని ధరలను ఖరారు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, మరో 500 ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సిబిఐకి ఫిర్యాదుచేసిన మాజీ ఐపిఎస్

>> చేశారనే ఆరోపణలపై రఘురామపై సిబిఐ కేసులు నమోదయ్యాయని సునీల్ కుమార్ తెలిపారు. ఈ కేసుల దర్యాప్తు కొనసాగుతుండగా, సాక్షులను ప్రభావితం చేయడం, రికార్డులను మాయం చేయడం వంటివి దర్యాప్తు సమగ్రతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో చంద్రబాబుతో పాటు ఇతర నేతలపై అవినీతి ఆరోపణలతో కేసులు నమోదు చేసిన సమయంలో సునీల్ కుమార్ సిఐడి చీఫ్‌గా ఉన్నారు. 2024లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన్ను ప్రాధాన్యం లేని పోస్టుకు బదిలీ చేశారు. ఆ తర్వాత ఆయన సర్వీసు నుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

## రూ. 4,597 కోట్లు విడుదల

>> సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని కేంద్రం తెలిపింది. అనుకున్న రోజుకంటే ముందే ఈ అదనపు వాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల వద్ద తగినంత నిధుల లభ్యత పెరిగి, అభివృద్ధి ప్రాజెక్టులు మరియు సంక్షేమ పథకాలు మరింత వేగంగా ముందుకు సాగే అవకాశం కలుగుతుంది.

## వివేకానంద ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలి

### - ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

### మైసూరులో వివేక స్మారకాన్ని ప్రారంభించిన ప్రధాని

**మైసూరు, ఆగస్టు 1:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కర్ణాటకలోని మైసూరులో స్వామి వివేకానంద సాంస్కృతిక యువజన కేంద్రంవివేక స్మారకను ప్రారంభించారు. రామకృష్ణ మిషన్ బోధనలు తన జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని, సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రయాణం నుంచి ప్రధానమంత్రి పదవికి చేరుకునే వరకు రామకృష్ణ మిషన్ విలువలు తనకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. మైసూరు పవిత్ర భూమిపై అపూర్వమైన ఆధ్యాత్మిక శక్తిని చవిచూస్తున్నానని అన్నారు. మైసూరును భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చిరస్మరణీయ కేంద్రంగా అభివర్ణించిన ప్రధాని, రాజప్రాసాదాలు, ఉత్సవాలు, చారిత్రక వారసత్వాన్ని ఈ నగరం ఎంతో గొప్పగా పరిరక్షించిందని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఈ నగరంలోని ప్రతి అణువులోనూ ప్రతిబింబిస్తోందని అన్నారు. వివేకానందకు మైసూరు మహారాజు అందించిన ప్రోత్సాహం చిరస్మరణీయంస్వామి వివేకానంద జీవితంలోని ఓ చారిత్రక ఘట్టాన్ని ప్రధాని గుర్తు చేశారు. సుమారు 130 ఏళ్ల క్రితం ప్రపంచానికి అంతగా పరిచయం లేని యువ సన్యాసిగా ఉన్న సమయంలో మైసూరు మహారాజు ఆయన ప్రతిభను గుర్తించి అండగా నిలిచారని తెలిపారు. అనంతరం అమెరికాలో ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి పొందిన తర్వాత కూడా స్వామి వివేకానంద ఆ సహకారాన్ని కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారని చెప్పారు.ఒక సాధకుడిని అతని సాధన దశలో గుర్తించి ప్రోత్సహించే వ్యక్తి, అతని విజయానికి భాగస్వామి అవుతాడని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇతరుల కోసం జీవించడమే నిజమైన జీవితంస్వామి వివేకానంద బోధించిన "ఇతరుల కోసం జీవించేవారే నిజంగా జీవిస్తారు" అనే సిద్ధాంతాన్ని ప్రస్తావించిన ప్రధాని, అదే భావజాలంతో రామకృష్ణ ఆశ్రమం శతాబ్దకాలంగా విద్య, వైద్యం, ప్రకృతి విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. కొత్తగా ప్రారంభమైన వివేక స్మారక యువతలో దేశభక్తి, సేవా భావాన్ని పెంపొందించే కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలను, పేదల సంక్షేమాన్ని జీవిత లక్ష్యంగా భావించే యువతను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని నడిపిస్తున్న భారత యువశక్తిస్వామి వివేకానంద కాలంలో బానిసత్వంలోఉన్న భారత యువత, నేడు ప్రపంచ అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్నారని ప్రధాని అన్నారు.

# వృద్ధి ఇంజిన్‌గా ఎపి

>> విమానాశ్రయం రన్‌వే, లాంచ్‌ప్యాడ్‌లా మారి అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.గతంలో దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 166కు పెరిగిందని, ఉడాన్ పథకం ద్వారా సామాన్య ప్రజలకు కూడా విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.కేంద్రం కోస్టల్ ఎకనామిక్ కారిడార్, బ్లూ ఎకానమీ, పోర్టుల ఆధునీకరణ, జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, పిఎం గతిశక్తి మాస్టర్‌ప్లాన్ వంటి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశ అభివృద్ధిలో కీలక రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. విశాఖ-రాయపూర్ ఎక్స్‌ప్రెస్‌వే, మూలపేట, రామాయపట్నం పోర్టులు, రూ.1 లక్ష కోట్లతో రైల్వే ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు.విశాఖలో సెమీకండక్టర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడం, గూగుల్ డేటా సెంటర్‌తో పాటు అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్ర యువతకు భారీ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. నక్కపల్లిలో దేశంలోనే అతిపెద్ద ఫార్మా పార్కు ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని రెండింతల వేగంతో ముందుకు తీసుకెళ్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ప్రధాని కొనియాడారు.గత మూడు సంవత్సరాల పర్యటనల్లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.2 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేసిన మోదీ, పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి, ఎగుమతులు, ఉపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఆసియాలోనే కీలక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, నేడు ప్రారంభించిన అన్ని ప్రాజెక్టులు స్వర్ణాంధ్ర - వికసిత్ భారత్ సంకల్ప సాధనలో మైలురాయిగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర ఇక ఉత్తమాంధ్ర

>> ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగా పురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి..**

ప్రధాని మోడీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోడీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సిఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 యేళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార-గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్‌ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి..**

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోడీకి సిఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

# కేంద్రం పూర్తి సహకారం

>> నుందని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయనిఅన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ, ఆక్వా, వాణిజ్య ఉత్పత్తులను దేశ, విదేశీ మార్కెట్లకు వేగంగా తరలించేందుకు విమానాశ్రయం కీలకమైన రవాణా కేంద్రంగా మారుతుందని తెలిపారు.యేటా సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల కార్గోను నిర్వహించే సామర్థ్యంతో ఈ ప్రాంతంలోని ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునే అవకాశం మరింత పెరుగుతుందని చెప్పారు.

**దేశంలో మౌలిక వసతులకు పెద్దపీట :**

2014లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశారని శ్రీనివాస వర్మ అన్నారు. రహదారులు, రైల్వేలు, జలమార్గాలు, విమాన మార్గాలద్వారా దేశవ్యాప్తంగా కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి మెరుగైన కనెక్టివిటీ అత్యంత కీలకమని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయని పేర్కొన్నారు.

**ఉడాన్‌తో సామాన్యుడికి విమాన ప్రయాణం**

విమానయాన రంగంలో విప్లవాత్మక మార్పులకు 2016లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉడాన్ పథకం నాంది పలికిందని భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. విమాన ప్రయాణం కేవలం సంపన్నులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఉడాన్ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 'హవాయి చెప్పులు వేసుకునే సామాన్యుడు కూడా విమానంలో ప్రయాణించాలి' అన్న ప్రధాని మోడీ ఆకాంక్షకు అనుగుణంగా దేశంలో విమానయానరంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. 2014కు ముందు దేశంలో ఉన్న విమానాశ్రయాల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలకు కూడా విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తోందని చెప్పారు. దీంతో ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోందన్నారు.

**భోగాపురం విమానాశ్రయం కొత్త అభివృద్ధి అధ్యాయానికి నాంది :**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, లాజిస్టిక్స్, హోటల్ రంగం, ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చని శ్రీనివాస్ వర్మఅన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు గగనద్వారంగా నిలుస్తుందని, ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త శకం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు.

# ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర

>> మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థతో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్‌లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రిగా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**02-08-2026, ఆదివారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**ఆషాఢ మాసం, దక్షిణాయణం,**
**గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పుష్యమి కార్తె**
తి.చవితి రా.11.12
న.పూర్వాభాద్ర రా.9.34
వర్జ్యం లేదు.
దు.సా.4.52-సా.5.43
రాహు. సా.4.30-సా.6.00
శుభ సమయం లేదు.

## వార్తాఫలం

**మేషం :** సకుటుంబ సమేతంగా దూర ప్రాంత ప్రయాణాలు చేస్తారు. మొండితనం కన్నా సర్దుకు పోవటమే మేలు.

**వృషభం :** వ్యక్తిగత సమస్యల నుండి బయట పడతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్త్ర లాభం.

**మిథునం :** నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. ఎదుటివారి విషయంలో జోక్యం వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వ పరంగా ఆహ్వానాలు అందుకుంటారు. ధనలాభం.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు ముమ్మరంగా చేస్తారు. వస్తు కొనుగోలు.

**తుల :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

**వృశ్చికం :** దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు :** ఉద్యోగులకు పదోన్నతులు, విదేశీ పర్యటనలు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహన సౌఖ్యం.

**మకరం :** నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారి తీస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం :** చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. సోదరుల కలయిక.

**మీనం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శభాష్...లోకేష్!

## మంత్రి నారా లోకేష్ భుజం తట్టిన ప్రధాని మోడీ

**విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నువ్వు చాలా బాగా పని చేస్తున్నావు.. శభాష్..లోకేష్ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భుజం తట్టారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం చేసిన అనంతరం బయలుదేరిన ప్రధానికి నారా లోకేష్ వీడ్కోలు పలికారు. ఆప్యాయంగా భుజం తట్టిన ప్రధాని.. బాగా పని చేస్తున్నావు..ఇదే వేగం, స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. గతంలోనూ ఎపిలో ప్రధాని మోడీ పాల్గొన్న కార్యక్రమాలు విజయవంతం చేయడం, యోగాంధ్ర రికార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన లోకేష్ కృషిని అప్పట్లో ప్రధాని మెచ్చుకున్నారు. లోకేష్ పనితీరుకు ప్రధాని అభినందించడంలో ముఖ్యమైనఘట్టం థింసా నృత్యంకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్. సభలు సమావేశాలు సజావుగా నడపడంలో ఆయనకు అందవేసిన చేయి. ఒక ప్రాజెక్టు దిగ్విజయంగా సాగాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడంలో లోకేష్ నిష్ణాతుడు అని చెప్పవచ్చు. అందుకే ప్రధాని మనసును నచ్చారు.

# ఎగతాళి చేసినవారి నోటికి తాళం

>> శ్రయానికి పెట్టడం గర్వకారణమని పేర్కొన్న పవన్ కల్యాణ్, రాష్ట్ర అభివృద్ధికి ఇది నూతన అధ్యాయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా రూ.17,435 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ద్వారా రహదారులు, విద్యుత్, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.దేశం ప్రకటనలతో కాదు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో ముందుకు సాగుతుందని పేర్కొన్న ఆయన, వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలతో ప్రధాని మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖలో రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, అమరావతి నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రాయలసీమ అభివృద్ధి ప్రాజెక్టులు, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ వంటి కార్యక్రమాలు రాష్ట్ర పురోగతికి బలమైన పునాదులుగా నిలుస్తాయని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని, బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా దేశాభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని పవన్ కల్యాణ్ అన్నారు.

# మోడీ, చంద్రబాబు విజన్‌కు నిదర్శనం

>> దూరదృష్టికి ఇది ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు.రాష్ట్ర విభజన తర్వాత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, పోలవరం, అమరావతి, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు పరిరక్షణ, కర్నూలులో హైకోర్టు బెంచ్, గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఎఎంసిఎ ఫైటర్ జెట్ ప్రాజెక్టు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర సహకారంతోనే సాధ్యమయ్యాయని అన్నారు. మోడీ విజన్, చంద్రబాబు అమలు సామర్థ్యం కలిసి ఉత్తరాంధ్రను అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయని పేర్కొన్న ఆయన, భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రను ప్రపంచ పటంలో నిలబెడుతుందని చెప్పారు. రాజాంకు చెందిన పారిశ్రామికవేత్త జిఎంఆర్ గ్రంధి మల్లికార్జునరావు రికార్డు సమయంలో విమానాశ్రయాన్ని పూర్తి చేసి జన్మభూమి రుణం తీర్చుకున్నారని ప్రశంసించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, హాస్పిటాలిటీ రంగాలకు కొత్త ఊపు వస్తుందని, ఇది ఎగుమతులు-దిగుమతులకు ప్రధాన కేంద్రంగా మారుతుందని అన్నారు. రోడ్డు, రైలు, విమాన, సముద్ర రవాణా అనుసంధానంతో ఉత్తరాంధ్ర ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్గా అవతరిస్తుందని తెలిపారు.ఒకప్పుడు ఉత్తరాంధ్ర అంటే వలసలు, వెనుకబాటుతనం అనే అభిప్రాయం ఉండేదని, ఇప్పుడు ఉద్యోగాలు, ఉపాధి, పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందన్నారు. ఇకపై ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, అవకాశాలే ఉత్తరాంధ్రకు వస్తాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# యూనిట్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన

>> మండలం, తార్లువాడ గ్రామంలో ఏర్పాటు చేయనున్న సెమికండక్టర్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ భూమిపూజ కార్యక్రమానికి శనివారం ఉదయం భారత ప్రధాని నరేంద్ర మోడీ విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మితమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, సమాచార సాంకేతిక శాఖ (ఐటీ) మంత్రి నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆసిప్ ) సంస్థ ఎండీ, సిఇఒ వెంకట సింహాద్రి మాట్లాడుతూ, ఇండియా సెమికండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) ఆమోదం పొందిన దక్షిణ భారతదేశపు మొట్టమొదటి అవుట్‌సోర్స్డ్ సెమికండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓసాట్ ) ఫెసిలిటీ ఇది అన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో . తో సాంకేతిక భాగస్వామ్యం కుదుర్చుకున్నామని, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' మరియు 'మేక్ ఇన్ ఇండియా' ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకుందని, దక్షిణ భారతదేశంలో సెమికండక్టర్ తయారీకి ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన కేంద్రంగా మారుస్తుందన్నారు. నేను సిలికాన్ వ్యాలీలో ఏఎండిలో చేరినప్పుడు, కంపెనీలు సొంతంగా డిజైన్ చేసుకుని, తయారు చేసి, ప్యాకేజింగ్ చేసి, టెస్ట్ చేసేవి. కానీ కాలక్రమేణా, ఆ పరిశ్రమ క్వాల్కామ్, బ్రాడ్‌కామ్ , ఎన్విడియా వంటి అనేక సెమికండక్టర్ కంపెనీలకు అవకాశాలను కల్పిస్తూ ఒక ప్రత్యేకమైన పర్యావరణ వ్యవస్థగా మారింది. ఈ మార్పు మాలాంటి ఎంతో మంది వ్యవస్థాపకులకు అవకాశాలను సృష్టించిందని తెలిపారు. నేడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, ఇండియా సెమీకండక్టర్ మిషన్ ద్వారా భారతదేశం మరోసారి బోల్డ్ విజన్‌ను ప్రదర్శిస్తోంది. గత కొన్ని ఏళ్లలో, మేము వేలాది మంది ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చాము మరియు ఆ ఇంజనీర్లు ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమకు సహకరిస్తున్నారని నేను గర్వంగా చెప్పగలనని, నేడు భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద సెమీకండక్టర్ డిజైన్ ప్రతిభను కలిగి ఉన్న దేశాలలో ఒకటి. భారతదేశపు అత్యంత విజయవంతమైన సెమీకండక్టర్ వెంచర్‌లలో ఒకటిగా మారుతుందని నమ్మే సంస్థను ప్రారంభించడం నాకు చాలా సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో మొత్తం రూ.2,387.81 కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనుంది. తొలిదశ రూ.542.19 కోట్లు, రెండో దశ రూ.1,845.61 కోట్లు పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాబోయే రోజుల్లో 1,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష నైపుణ్య ఉద్యోగాలు 1,600 పైగా పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయన్నారు.. ఈ పరిశ్రమ ద్వారా సెమికండక్టర్ ప్యాకేజింగ్ రంగంలో విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గడమే కాకుండా, దేశీయంగా ఆధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కో లిమిటెడ్ సిఇఒ ఎస్.డి. లీ మాట్లాడుతూ, ఎఫెక్ట్ ఆఫ్ కొరియా ప్రారంభోత్సవంలో పాల్గొన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందిని, ఈ రోజు సెమీకండక్టర్ రంగంలో ఒక కొత్త అధ్యాయం. భారతదేశ సెమీకండక్టర్ పరిశ్రమకు, ముఖ్యమైన మైలురాయి. నేటి ఆధునిక ప్రపంచంలో సెమీకండక్టర్లు చాలా అవసరం. ఏఐ , డేటా సెంటర్లు, కార్లు, స్మార్ట్ పరికరాల పెరుగుదల కారణంగా, వీటి ప్యాకేజింగ్, టెస్టింగ్ ప్రపంచవ్యాప్తంగా చాలా ముఖ్యమైనవి. అందుకే ఈ ప్రాజెక్ట్ చాలా అవసరమన్నారు.

# ఉధృతంగా గోదావరి

>> హక ప్రాంతాల ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారుల సూచనలను మాత్రమే పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక అధికారులను లేదా అత్యవసర సేవల నంబర్ 112ను సంప్రదించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. వరద పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి, శబరి నదులు ఉప్పొంగి ఉగ్రరూపం దాల్చాయి. రెండు జాతీయ రహదారులు ఎన్ హెచ్. 30,ఎన్. హెచ్. 320 నీట మునగటంతో ఎపి, తెలంగాణ, ఒరిస్సా, ఛత్తిస్‌గడ్ మధ్య రాకపోకలు స్తంభించాయి. వరద గోదావరి ముంపు మండలాను చుట్టుముట్టింది. రహదారులన్నీ నీటమునిగి రవాణా మొత్తం స్తంభించింది. తెలంగాణలోని భద్రాచలం, ఏపి సరిహద్దులను కలిపే ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం భద్రాచలం పట్టణాన్ని వరద ముంపు నుంచి కాపాడుకోవటం కోసం కరకట్ట నిర్మించింది. ఒక్క జాతీయ రహదారి తప్ప మొత్తం కరకట్ట పూర్తి అయినా వరద నీరు జాతీయ రహదారిని ముంచేత్తి భద్రాచలం పట్టణంలోకి వరద నీరు ప్రవేశించింది.

## బ్రిటన్ ప్రధాని బర్న్‌హామ్‌కు ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్రిటన్ కొత్త ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల ప్రధాని బాధ్యతలు చేపట్టిన బర్న్‌హామ్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలియజేస్తూ, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భారత్ – యూకే ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించే అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్‌మీడియా ఖాతాలో వెల్లడించారు. భారత్, యూకే మధ్య ఇటీవల అమలులోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి కలిసి పనిచేయాలని ఇరువురు నేతలు అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా వాణిజ్యం, పెట్టుబడులు మరింత విస్తరించడంతో పాటు ఇరు దేశాల ప్రజలకు కొత్త ఆర్థిక అవకాశాలు లభిస్తాయని మోదీ అభిప్రాయపడ్డారు. ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## గుడ్ జాబ్.. ఎక్స్‌లెంట్ టీం వర్క్!

● థింసాతో స్వాగతం నుంచి సభ వరకు అన్నీ గ్రాండ్ సక్సెస్ ● భోగాపురం ప్రారంభం వైభోగంగా జరిగింది! ● ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారు.. ఓన్ చేసుకున్నారు

● సభ సక్సెస్‌పై మంత్రులు, అధికారులకు సిఎం చంద్రబాబు అభినందనలు



**విశాఖపట్నం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం గ్రాండ్ సక్సెస్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం వైభోగంగా జరిగిందని సిఎం చెప్పారు. థింసాతో స్వాగతం నుంచి సభ వరకు అన్నీ అద్భుతంగా నిర్వహించారని సిఎం చెప్పారు. సభను విజయవంతం చేయడంలో మంత్రులు, అధికారులు ఎంతో సమన్వయంతో పనిచేశారని సిఎం అభినందించారు. సభ అనంతరం విశాఖ నుంచి అమరావతి వచ్చిన ముఖ్యమంత్రి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సభకు ఉత్తరాంధ్ర సమాజం నుంచి ప్రజల నుంచి వచ్చిన స్పందన తాను ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. ఒక మంచి పని చేస్తే ప్రజా స్పందన ఎలా ఉంటుంది అనేదే మరోసారి నిరూపితం అయ్యిందని సిఎం అన్నారు. కార్యక్రమం ఆసాంతం ఎంతో ఉత్సాహంగా సాగిందని సిఎం చెప్పారు. బస్సుల ఏర్పాటు ద్వారా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను క్షేమంగా తీసుకువచ్చి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పని చేశారని సిఎం అధికారులను అభినందించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అందిన భోజనం, రవాణా సౌకర్యంపై సంతృప్తి వ్యక్తం అవుతుందని మంత్రులు వివరించారు. ఏ పెద్ద కార్యక్రమం పెట్టుకున్నా టీం వర్క్‌లా మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు కలిసి పని చేయడం మంచి పరిణామం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల్లో వచ్చిన స్పందన నిజంగా తనకు ఎప్పటికీ గుర్తిండిపోతుందని సిఎం అన్నారు. ప్రధాని పర్యటన ఎంతో ఆహ్లాదంగా, ఎంతో ఉత్సాహంగా సాగడం, అన్ని వర్గాలు స్పందించి తమ ఇంట్లో పండుగగా భాగస్వాములు అవ్వడం గొప్పవిషయం అని సిఎం ప్రశంసించారు. సభ సక్సెస్ కావడానికి శ్రమించిన అధికారులను ప్రత్యేకంగా కలిసి అవార్డులు ఇచ్చి ప్రోత్సాహిద్దామన్నారు. టెలీకాన్ఫరెన్సులో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, సీనియర్ అధికారులు, కృష్ణబాబు, వీరపాండ్యన్, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథ్‌తో పాటు సిఎంఒ అధికారులు పాల్గొన్నారు.

## నీట్ యుజి కౌన్సెలింగ్ షెడ్యూల్ ఖరారు

● డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్

● ఆగస్టు 4 నుంచి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** నీట్ యుజి 2026 ప్రవేశాలకు సంబంధించి అఖిల భారత కోటా, డీమ్డ్ యూనివర్సిటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర కోటా కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైందని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్ తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన తేదీలను గమనించి, నిర్దేశిత గడువులో అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నీట్ యుజి 2026లో తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నారన్నారు. అఖిల భారత కోటాలో చేరిన అభ్యర్థుల వివరాల ధ్రువీకరణ ఆగస్టు 23న జరుగుతుందన్నారు. రాష్ట్ర కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 13 నుంచి 22వ తేదీ వరకు కొనసాగనుండగా, చేరిన అభ్యర్థుల వివరాల రాష్ట్రస్థాయి ధ్రువీకరణ ఆగస్టు 29న నిర్వహించనున్నారన్నారు. తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్‌లో చేరేందుకు ఆగస్టు 22 చివరి తేదీ కాగా, రాష్ట్ర కౌన్సెలింగ్‌కు సంబంధించి చేరికకు ఆగస్టు 28 చివరి తేదీగా నిర్ణయించారన్నారు. రెండో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్ర కోటాలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్నారన్నారు. రెండో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 8, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 14 చివరి తేదీలుగా నిర్ణయించారన్నారు. మూడో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 10 నుంచి 18 వరకు, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 16 నుంచి 26 వరకు నిర్వహించనున్నారన్నారు. మూడో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 26, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 1 చివరి తేదీలుగా ఉన్నాయన్నారు. స్ట్రే వేకెన్సీ రౌండ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 3 వరకు, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. ఈ రౌండ్‌లో కేటాయించిన అభ్యర్థులు అక్టోబర్ 10లోపు చేరాల్సి ఉంటుంది. నీట్ యుజి 2026 ద్వారా యుజి కోర్సుల్లో విద్యా సంవత్సరం సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభం కానుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు సమయం పరిమితంగా ఉన్నందున, షెడ్యూల్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శని, ఆదివారాలు, గెజిటెడ్ సెలవు దినాలను కూడా పని దినాలుగా పరిగణించాలని అన్ని సంబంధిత వైద్య కళాశాలలు, సంస్థలకు సూచించినట్లు ఉప కులపతి పి. చంద్రశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు కౌన్సెలింగ్‌కు సంబంధించిన ప్రతి దశలోనూ నిర్దేశిత తేదీలను తప్పనిసరిగా పాటించాలని, గడువు ముగిసిన తర్వాత అవకాశాలు పరిమితమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రధాని సభ సక్సెస్ చేసినందుకు అభినందనలు

● పిఎం, సిఎంతో వేదిక పంచుకున్నందుకు ఆనందం ● మంత్రులు, అధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు ● మంత్రి శ్రీనివాస్



**విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ఉద్విగ్నంగా ఎదురు చూసిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ హరిత విమానాశ్రయం ప్రారంభ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ సభను విజయవంతం చేసినందుకు ఉత్తరాంధ్ర ప్రజానీకానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం అశేష ప్రజానీకం హర్షధ్వానాల మధ్య ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా మార్చే అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, యువనాయకులు నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించడం ఈ ప్రాంత భవిష్యత్తు అభివృద్ధికి పునాదులు వేసినట్లైందని మంత్రి తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సుందరంగా విమానాశ్రయం నిర్మించిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, జిఎంఆర్ అధినేత గ్రంధి మల్లిఖార్జున రావుకి, అలాగే విమానాశ్రయానికి శ్రీకారం చుట్టిన అశోక్ గజపతిరాజుకి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూములు త్యాగం చేసిన రైతన్నలకు ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అలాగే ప్రధానమంత్రికి స్వాగతం పలకడానికి విచ్చేసిన గిన్నీస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కిన ఉత్తరాంధ్ర ఐకాన్ కళ అయిన గిరిజన థింసా నృత్య కళాకారులకు, గురువులకు, ప్రజలను ఉత్తేజపరచడానికి తప్పెట గుళ్లు, కూచిపూడి భరతనాట్యం, జానపద గేయాలు, గరగ నృత్యం చేసిన కళాకారులకు కూడా మంత్రి అభినందనలు తెలిపారు. గత పది రోజులుగా విమానాశ్రయ ప్రారంభోత్సవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కూటమి పార్టీల నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు అందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బహిరంగ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజానీకానికి చేయూతగా నిలిచి, సమస్త ఏర్పాట్లు దగ్గరుండి నిర్వహించి, ముఖ్యంగా పకడ్బందీగా భోజన ఏర్పాట్లు చేసిన కూటమి నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ప్రధానితో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉంది:** ఉత్తరాంధ్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన విమానాశ్రయ ప్రారంభవేదికలో మహామహులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి వేదిక పంచుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తనకు అంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉత్తరాంధ్ర ప్రజల తరపున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఇంటింటికి టిడిపి' వస్తే బిసిల సమస్యలు చెప్పండి

**తాడేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు ఇంటింటికి వస్తున్న టిడిపి పెద్దలకు, బిసిల ప్రధాన సమస్యలను ప్రతి ఒక్క బిసి కుటుంబం తెలియజేసేలా విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మంగళవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇంటింటికి వచ్చే టిడిపి బృందానికి ప్రతి బిసి కుటుంబం సాదరంగా స్వాగతించి, కుటుంబ సభ్యులందరి సంతకాలతో 'ఇంటింటికి టిడిపి... ప్రతి బిసి కుటుంబ విన్నపం' అంటూ విజ్ఞాపన పత్రాలు సమర్పించాలన్నారు. రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలకు పంపే విజ్ఞాపన పత్రంలో, బిసిలకు చట్టసభలలో 33శాతం, స్థానిక సంస్థలలో 34శాతం రిజర్వేషన్లు ఇస్తామని చేసిన ఎన్నికల వాగ్దానాన్ని ప్రభుత్వానికి గుర్తు చేశామన్నారు. ఇంకా 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు ఉప కోటా కేటాయించాలన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం, 50 యేళ్లు నిండిన ప్రతి బిసికి వృద్ధాప్య పెన్షన్, 18-60 మధ్య వయస్సులైన మహిళలకు రూ.1500లు స్త్రీ నిధి అమలుపర్చాలన్నారు. జాతీయస్థాయి జనగణనతో పాటే సమగ్ర కుల గణన చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు పరచాలని, అన్ని రకాల రాజకీయ రిజర్వేషన్లను ఎబిసిడిలుగా వర్గీకరించాలని, ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర యువజన అధికార ప్రతినిధి తిరువీధుల కిరణ్,రాష్ట్ర నాయకులు గుర్రపు ద్వారక శ్రీను, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, జిల్లా యువజన నాయకులు ధనుంజయరావు పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## రాష్ట్రంలో జోరుగా ఇంటింటికీ టిడిపి

● రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం




**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇంటింటికీ టిడిపి - రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఆరో రోజుకు చేరుకుంది. ఆరు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14.60 లక్షల ఇళ్లను సందర్శించి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాయి. శనివారం ఒక్కరోజే కూటమి నాయకులు, కార్యకర్తలు సుమారు 2.60 లక్షల కుటుంబాలను కలిశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, అన్ని స్థాయిల నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు టిడిపి వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమ పురోగతిని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎప్పటికప్పుడు నియోజకవర్గాల వారీగా సమీక్షిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతూ కార్యక్రమాన్ని మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం, కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ అత్యధిక చోట్ల కూటమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రభుత్వానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లు

● ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం ● మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి వెల్లడి

**మర్రిపాడు (నెల్లూరు), ఆగస్టు 1 ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్ళలో ముందుకు తీసుకెళుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నకూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో శనివారం సామాజిక పించన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, విద్యార్థులతో సహపంక్తి భోజనం, రెండేళ్ళ నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభ తదితర కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు స్వయంగా పించన్లు అందజేశారు. అనంతరం మంత్రి మర్రిపాడులో మొత్తం రూ.3.95 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. మర్రిపాడు పర్యటనలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి గర్భిణీలను ఆశీర్వదించి సారె అందజేశారు. తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం, తొలి రోగనిరోధక శక్తికి మూలమని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం ప్రతి తల్లి బాధ్యత అని సూచించారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన భావితరం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.

**విద్యార్థులతో సహపంక్తి భోజనం:** అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.



**ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నాం:** అనంతరం నిర్వహించిన "రెండేళ్ళ నమ్మకం- అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ"లో మంత్రి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణల ద్వారా యువతను ప్రపంచస్థాయి పోటీలకు సిద్ధం చేయాలన్న లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి పాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25నెలలు పూర్తయ్యాయని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పిన మాట నిలబెట్టుకునే నాయకత్వమే కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

## సైబర్ క్రైం డిసిపి అరవింద్‌బాబు ఆకస్మిక బదలీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాత వార్త:** హైదరాబాద్ సైబర్ క్రైం డిసిపి వి.అరవింద్ బాబు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ప్రధాని నరేంద్ర మో దిపై మెటా ఇండియా అనే సోషల్ మీడియా సంస్థ అనుచితంగా వీడియోలు, ఫోటోలను ఇన్‌స్టాగ్రాం, ఫేస్ బుక్‌లో వుంచడంపై బిజెపి నేతలు శుక్రవారం అరవింద్ బాబును కలిసి దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మెటా ఇండియాపై సైబర్ క్రైం పోలీ సులు కేసు నమోదు చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం లేదని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయనపై సర్కారు వేటు వేసిందని తెలిసింది. అరవింద్ బాబును డిజిపి కార్యాలయానికి బదిలీ చేశారు.

శుక్రవారం రాత్రి ఈ ఉత్తర్వులు జారీ కాగా శనివారం ఆయన స్థానంలో సిసిఎస్ డిసిపికి ఇంఛార్జి బాధ్యతలు అప్పగిం చారు. గ్రూప్ వన్ అధికారి అయిన అరవింద్ బాబు ఏడాది క్రితం సైబర్ క్రైం డిసిపిగా ధార కవిత స్థానంలో నియమితులయ్యారు.



## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రాడార్ స్పీడ్ గన్స్

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రోజు రోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఎపి రవాణా శాఖ సరికొత్త వ్యూహాన్ని అమలు చేయబోతోంది. వాహనాల అతివేగానికి కళ్లెం వేసేలా రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులపై అత్యాధునిక రాడార్ స్పీడ్ లేజర్ గన్లను ఏర్పాటు చేస్తోంది. నిర్దేశిత పరిమితి దాటి ప్రయాణించే వాహనాలను ఇవి ఆటోమేటిక్‌గా గుర్తించి చలాన్లు విధిస్తాయి. ఇందుకోసం రూ. 21 కోట్ల రోడ్డు భద్రతా నిధులతో టెండర్లను కూడా రవాణా శాఖ దాదాపు ఖరారు చేసింది. ఇకపై హైవేలపై డేగకన్ను నిఘా ఉంటుంది. జాతీయ రహదారులపై ఇకపై అతివేగంతో వాహనాలు నడపడం కుదరదు. రహదారుల వెంబడి ప్రతి పది కిలోమీటర్లకు ఒకచోట చొప్పున ఈ పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా అతివేగాన్ని సమర్థవంతంగా అరికట్టనున్నారు. రాష్ట్రంలోని 1,000 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జాతీయ రహదారులపై రాడార్ ఆధారిత లేజర్ స్పీడ్ గన్‌లను ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్‌ను ఖరారు చేశారు. స్పీడ్ లేజర్ గన్‌లతోపాటు 57 బ్రీత్ అనలైజర్లను కొనుగోలు చేయడానికి రవాణా శాఖ రోడ్డు భద్రతా నిధుల నుంచి రూ. 21 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందుకోసం బిడ్లు ఆహ్వానించారు. సాంకేతిక కమిటీ ప్రతిపాదనలను పరిశీలించింది. స్పీడ్ గన్‌ల సరఫరా కోసం మెడికల్ సెన్సార్ ఇండియా లిమిటెడ్‌ఎంపిక అయింది, బ్రీత్ అనలైజర్ల కోసం అదేసంస్థకు చెందిన నిసార్ హార్డ్‌వేం ఎంపికైంది. ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ పోర్టల్‌లో నిర్ణయించిన ధరల ప్రకారం సరఫరాదారులకు చెల్లింపులు జరుగుతాయి. ఈ బ్రీత్ అనలైజర్లను మోటారు వాహన తనిఖీ అధికారులకు అందజేస్తారు. పోలీసు శాఖకు కూడా రూ. 20.60 కోట్ల రోడ్డు భద్రతా నిధులు కేటాయించారు. ఈ నిధులను ఉపయోగించి, ఆ శాఖ 1,300 బ్రీత్ అనలైజర్లు, 78 స్పీడ్ గన్‌లు, 7,000 బ్లింకర్లు, 5,000 బ్రీతింగ్ ఫిల్టర్లు, 5,000 ట్రాఫిక్ కోన్‌లు, 2,500 ఎల్ఈడీ స్టడ్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు, 6,000 సైన్‌బోర్డులు, 5,500 స్ప్రింగ్ పోస్ట్‌లు, ఇతర పరికరాలను కొనుగోలు చేస్తోంది. అదనంగా కృష్ణా జిల్లా పోలీసులకు రూ.2 కోట్ల రోడ్డు భద్రతా నిధులు, పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులకు రూ.56 లక్షల నిధులు కేటాయించారు. ఈ నిఘా పరికరాలను రహదారి పక్కన ఉండే స్తంభాలకు అమర్చుతారు. ఈ కార్యక్రమం కోసం కోల్‌కతాచెన్నై, విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారులను ఎంపిక చేశారు. ఇచ్ఛాపురం (ఏపీఒడిశా సరిహద్దు) నుంచి టాడా (తమిళనాడు సరిహద్దు) వరకు, విజయవాడ నుంచి గరికపాడు (తెలంగాణ సరిహద్దు) వరకు ఉన్న మార్గాల్లో ప్రతి పది కిలోమీటర్లకు ఒకచోట వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ 1,000 కిలోమీటర్ల నెట్‌వర్క్ కోసం మొత్తం 100 స్పీడ్ గన్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఏదైనా వాహనం నిర్ణీత వేగ పరిమితిని దాటితే, ఆ ఉల్లంఘనను స్పీడ్ గన్ నమోదు చేస్తుంది. వాహన యజమానికి వెంటనే ఆన్‌లైన్ ద్వారా జరిమానా నోటీసు జారీ చేస్తారు.


**బంగారం వేలం నోటీసు**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL");**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు,**
**అకుర్డి, పూణె 411035**

BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడం లో విఫలమయ్యారు, ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసే గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది: 1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు), 2. All about our Terms and Conditions - Bajaj Finance Limited పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్ధం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹ 25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చేయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి. వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏదైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(10-09-26) **అనకాపల్లి - భార్గవి ప్లాజా**: PBV8SGL32257448, 33307336, 33869371, 35107488. **అనంతపుర్ - కళ్యాణదుర్గ్ రోడ్**: PIV9SGL20927211, 32056963, 34052564, 34153968, 34138071. **అనంతపుర్ - సుభాష్ రోడ్**: PGA7SGL23170130, 32702646, 33646323, 34018794. **బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్**: PJU6SGL19615301, 33341653. **భీమవరం - ప్రకాశ్ చౌక్**: PEG7SGL31429482, 31594605, 32058587, 32701470, 33064816. **బొబ్బిలి - పెద్ద బజార్ మెయిన్ రోడ్**: PKI4SGL30076606, 31562285, 34028271. **చిలకలూరిపేట్ - ఎన్ఆర్‌టి సెంటర్**: PJU5SGL31070628, 31399915, 32474566, 32675255, 32702989, 33842325. **చీరాల - సంత బజార్**: PEJ9SGL29622389, 30210514, 30368250, 30408040, 30870176, 30867076, 31030557, 31041572, 33651719, 35114367, 35083132. **కడప - భాగ్యనగర్ కాలనీ**: PGA9SGL31195692, 31808231, 32161474, 33412215. (11-09-26) **గుంటకల్ - వెజిటబుల్ మార్కెట్**: PBV9SGL32254851, 33363364. **గుంటూరు - అరుండేల్‌పేట్**: PEK1SGL34285863. **గుంటూరు - కొత్తపేట**: P73FSGL32334630. **గుంటూర్ - మంగళగిరి**: POL8SGL34891436. **గుంటూరు - వినుకొండ**: PMM3SGL22795895. **హిందూపుర్ - ధన లక్ష్మి రోడ్**: PEG4SGL30831603, 31027726, 32359537, 33038769, 33097614, 33603041, 33792105. **జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్**: PGH1SGL31071992. **కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్**: PIW8SGL29507380, 30826032, 31026642, 32482781, 33072004, 34309640. **కాకినాడ - సర్పవరం జంక్షన్**: PIW2SGL29490896. (12-09-26) **కాశీబుగ్గ - కేటీ రోడ్**: PEG5SGL19594479, 29843963, 30874592, 33682529, 33898544, 34479644. **కావలి - జీఎన్‌టి రోడ్**: POL9SGL31058011. **మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్**: PEG6SGL30017405, 30416706, 31285874, 31388370, 32039053, 32102888, 34339017, 34860043, 34865806. **నందిగామ - మెయిన్ రోడ్**: PLN1SGL23540947, 34329300. **నంద్యాల్ - శ్రీనివాస్ నగర్**: PE01SGL29900615, 31283198, 33431095. **నర్సీపట్నం - మెయిన్ రోడ్**: PIW7SGL32717471, 34837762. **నెల్లూర్ - బీజీఎల్**: PNZ6SGL31066721. **నెల్లూర్ - కనకమహల్ సెంటర్**: P19ISGL35158927. **నెల్లూర్ - నవాబ్‌పేట్**: PXB4SGL30253317, 30856652, 31248490, 32298674, 32318409, 32465753, 33044875, 34047497, 34014370. **నెల్లూర్ - వేదయపాలెం**: PXB5SGL32277044, 32472552, 33846895. (15-09-26) **ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్**: PEJ8SGL16804344, 30789025. **పార్వతీపురం - ఆర్‌టీసీ బస్ స్టాండ్**: PML2SGL34497876, 35104864, 35165244. **పెందుర్తి - మెయిన్ రోడ్**: POJ5SGL33801983, 33887060, 34822389. **పీలేరు - కడప రోడ్**: PEG3SGL29622292, 29872904, 34038640. **పొన్నూర్ - బస్ స్టాండ్**: PLN2SGL31013035. **పులివెందుల - అంకలమ్మపేట్**: PMM4SGL19770798, 35152140. **రైల్వే - కోడూరు నేతాజీ రోడ్**: PGC5SGL29663620, 31206056, 31407245. **రాజమండ్రి - ఏవీ అప్పారావు రోడ్**: PKD8SGL29682530, 32522155. **రాయచోటి - బంగ్లా రోడ్**: PBW4SGL21117324, 29440395, 29480389, 30113923, 30190732, 30486218, 34072456, 34831815. (16-09-26): **శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్**: PBW5SGL22243482. **శృంగవరపు - కోట**: PBW6SGL30016564, 33355635. **సుల్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్**: PBW7SGL32253849. **తాడిపత్రి - యల్లనూర్ రోడ్**: PBW8SGL20674996, 34455892. **తగరపువలస - భీమిలి రోడ్**: PIW6SGL33058985, 34930298, 34955264. **తిరుపతి - బైరాగి పట్టెడ**: PMB8SGL29908104, 31432490, 31423516. **తిరుపతి - బీజీఎల్**: PNQ7SGL33070207, 34054971. **తిరుపతి - కొర్లగుంట**: PNB1SGL31445632. **తిరుపతి - తిలక్ రోడ్**: PMB9SGL34862181. (17-09-26): **తుని - సినిమా రోడ్**: PBW9SGL33606613. **విజయవాడ - అజిత్ సింహ నగర్**: PLB9SGL17105765, 17287828, 18397708, 20464731, 31769216, 33580501, 34252753. **విజయవాడ - భవానిపురం**: PMB1SGL34352140. **విజయవాడ - గవర్నర్‌పేట్**: PMB7SGL35079399. **విజయవాడ - ఇబ్రాహింపట్నం**: PMB6SGL29518761, 29754629, 34255587. **విజయవాడ - రామవరపాడు**: PMB5SGL18391164. **విజయవాడ - సత్యనారాయణపురం**: PMB4SGL22240283, 22234945, 31262388. **వైజాగ్ - అక్కయ్యపాలెం**: PI90SGL29484300, 31067491, 34355992. **వైజాగ్ - బీజీఎల్**: PNQ5SGL29465434, 29492797, 30210414, 30427268, 30881022, 31041186, 31223618, 31444829, 32503385, 34307703, 34492260. (18-09-26) **వైజాగ్ - దాబాగార్డెన్స్**: PI55SGL33916571, 33911322, 33905893. **వైజాగ్ - ద్వారకానగర్**: PI52SGL29525354, 30022754, 32883041, 32879992, 32886607, 33036202, 34488889. **వైజాగ్ - గోపాలపట్నం**: PB91SGL30494063, 31744030, 31741139, 32459707. **వైజాగ్ - కంచర పాలెం**: PI54SGL31440321, 32534630, 33447052, 33894458, 34246669, 34512663, 34825450. **వైజాగ్ - కూర్మన్నపాలెం**: PI57SGL30891667. **వైజాగ్ - మధురవాడ**: PI93SGL32033598, 32646931, 32644719, 32895874, 33383749, 33311059, 33345720, 34295135. **వైజాగ్ - మురళీనగర్**: PML1SGL31284569. **వైజాగ్ - నాడ్ జంక్షన్**: PI94SGL33605903, 34107788, 34127838, 34116858, 34140261. (21-09-26) **వైజాగ్ - పాత గాజువాక**: PB47SGL30086201, 32642452, 34314958. **వైజాగ్ - పెదగంట్యాడ**: PMK9SGL31807310, 35193286. **వైజాగ్ - పెద్దవాల్తేర్**: PI56SGL30043551, 32343407. **వైజాగ్ - పెందుర్తి**: PI92SGL17367250, 31040684, 34881639. **వైజాగ్ - పీఎం పాలెం**: POJ8SGL34281939. **వైజాగ్ - రవీంద్ర నగర్**: PI95SGL29710410, 31091231, 33016055, 34588867, 34558570, 34829524. **విజయనగరం - ఫోర్ట్ ఏ జె రోడ్**: PBX1SGL33824851, 34264231, 34324041. **విజయనగరం - ఎంజీ రోడ్**: PCZ4SGL33023462.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**


## మాజీ సిఐ నాగరాజుపై సిట్ ప్రశ్నల వర్షం... తెలీదు, గుర్తులేదంటూ సమాధానాలు

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** సాయికృష్ణ కేసులో నిందితుడు సస్పెండైన సీఐ నాగరాజును కస్టడీలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. మూడు రోజులుగా విచారణ జరుగుతున్నప్పటికి సిట్ అధికారులుకు నాగరాజు తగిన రీతిలో సమాచారం అందివ్వడం లేదు. మూడు రోజుల పాటు జరిగిన విచారణలో సీఐ నాగరాజు చాలా ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. కృష్ణలంక పోలీసుస్టేషన్‌లోని ఇంటరాగేషన్ గదిలో రక్తపు మరకలు ఎందుకున్నాయి, అవి ఎవరివి, ఆ గదికి ఎందుకు పెయింటింగ్ వేయించారని సిట్ ప్రశ్నించగా తనకు తెలియదని సమాధానమిచ్చినట్లు తెలిసింది. ఆధారాలతో ప్రశ్నలు వేస్తే సిఐ మౌనం వహించినట్లు సమాచారం. మీ ఆదేశాల మేరకే పెయింటింగ్ వేయించినట్టు ఓ కానిస్టేబుల్ చెప్పాడని సిట్ అధికారులు తిరిగి అడగ్గా, ఎందుకు అలా చెప్పాడో ఆ కానిస్టేబుల్నే అడగాలని, తనకు సంబంధం లేని విషయమంటూ దాటవేత ధోరణిని నాగరాజు ప్రదర్శించినట్టు తెలిసింది. టాస్క్‌ఫోర్స్ బృందం మార్కాపురం నుంచి సాయికృష్ణను స్టేషన్‌కు తీసుకొచ్చి కృష్ణలంక స్టేషన్‌కు అప్పగించిన విషయమే తన దృష్టికి రాలేదని, సెంట్రీలకు అప్పగించారంటూ తప్పించుకునే ధోరణిలో నాగరాజు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఆర్ఎంపిని పిలిచి ఇంజెక్షన్ ఎందుకు చేయించారు?: ఆర్ఎంపిని పిలిపించి సాయికృష్ణకు ఎందుకు ఇంజెక్షన్ ఇవ్వాల్సి వచ్చిందని సిట్ అధికారులు ప్రశ్నించగా, అదేమీ తనకు తెలియదని, ఆర్ఎంపిని పిలిచిన కానిస్టేబుల్‌నే అడగాలంటూ నాగరాజు సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది. విచారణకు నాగరాజు సరిగా సహకరించకపోవడంతో ఈ కేసులో ఇప్పటివరకూ సేకరించిన ఆధారాలను చూపిస్తూ ప్రశ్నించగా ఆయన మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముదురుతున్న ఉద్రిక్తల నేపథ్యంలో భారతదేశంలో ఇంధన సరఫరాలు, పౌరుల భద్రత, ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా ఇంధన ధరల పెరుగుదల,సముద్ర మార్గాల్లో రవాణా నిలిచిపోవడం, విదేశీ మారకద్రవ్యంపై భారం పడటం వంటి సవాళ్ళ ఎదుర్కవల్సిన్నాయి. హార్మూజ్ జలసంధి దగ్గరవాణా నిలిచిపోవడంతో భారత్‌కు వచ్చే చమురు సరఫరాకు ఆటంకం ఏర్పడింది.ముడిచమురు ధరలు పెరగడంవల్ల దేశంలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులపై భారంపడుతోంది. ఎలక్ట్రానిక్స్,వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనిక ఎరువుల దిగుమతులపై ప్రభావం పడుతోంది. ఎర్రసముద్రం, సూయజ్ కాలువ మార్గాల్లో దాడులవల్ల నౌకలు ఆఫ్రికా మీదుగా చుట్టూ తిరగాల్సి వస్తోంది.దీనివల్ల భారత్ లో రవాణా ఖర్చులు,సమయం భారీగా పెరుగుతున్నాయి.రవాణా సమస్య వల్ల ముడి సరుకుల కొరతతో ఎంఎస్ఎంఇ రంగాలఉత్పత్తిని ఎదుర్కొంటున్నాయి. నౌకాయాన మార్గాలకు ఆవాంతరాలు కలగడం వల్ల ఇంధన ధరలు,దిగుమతి ఖర్చులు పెరిగి,భారత్‌వంటి చమురును దిగుమతి చేసుకునే దేశాలపై ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరుగుతోంది. భారత్ తన మొత్తం ముడి చమురు అవసరాలలో ఏకంగా 85శాతం కంటే ఎక్కువ భాగాన్ని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. ఇంధన ధరల భారం పెరగడం వల్ల దేశ ద్రవ్యలోటు, కరెంట్ ఖాతాలోటుపై మళ్లీ తీవ్ర ఒత్తిడి పడుతోంది. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ నిరంతరం క్షీణిస్తోంది. రూపాయి విలువ పడిపోవడం వల్ల దేశంలోకి దిగుమతయ్యే ప్రతి వస్తువుధర భారీగా పెరుగుతోంది. దీనివల్ల దేశీయంగా ద్రవ్యోల్బణం అంటే ధరలపెరుగు దల వేగవంతం అవుతుంది.

# సామాన్యులపై పశ్చిమాసియా దెబ్బ

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రధానంగా భారత్ పరిస్థితులను కుదిపేస్తున్నాయి. ఫలితంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం నలువైపుల నుంచి విరుచుకుపడుతోంది.దీంతో భారత కరెన్సీపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల పెరుగుదలవల్ల రూపాయిపై ఒత్తిడి పెరుగుతుండటంతో సామాన్య ప్రజలపై ఇంధన ధరలు, విదేశీ విద్య, ప్రయాణ ఖర్చులు దాదాపు 20శాతం వరకు పెరిగాయి. వాస్తవానికి రూపాయి విలువ పడిపోవడం వల్ల దేశంలోని ప్రతి సామాన్య కుటుంబంపై, వారి ఇంటి బడ్జెట్ పై, విదేశీ ప్రయాణాలు, పిల్లల చదువుల ఖర్చులపై దీని ప్రత్యక్ష ప్రభావం చాలా తీవ్రంగా పడుతోంది. రవాణా ఛార్జీలు సైతం పెరుగుదల చోటు చేసుకోవడంతో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్‌సహా అన్ని వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయి. ఫోన్లు, ఏసీలు, టీవీల ధరల్లో 15 శాతం నుంచి 20శాతం వరకు పెరిగాయి.పారాసిటమాల్ సహా 760 రకాల మందుల ధరలు చోటు చేసుకుంది. గ్యాస్ కొరతతో హోటళ్లలో ఇడ్లీ, దోశ వంటి టిఫిన్ల ధరలు ప్రియమయ్యాయి. ఉదయం తినే టిఫిన్ నుంచి నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మందుల వరకు అన్నింటి ధరలూ అమాంతం పెరిగిపోయాయి. ఎలక్ట్రానిక్, గృహోపకరణాలు, రాగి,అల్యూమినియం వంటి ముడిసరుకుల ధరలు పెరగడం, సెమీకండక్టర్ చిప్‌ల కొరతతో ఫోన్ల ధరలు 10 నుండి 20 శాతం వరకు పెరిగాయి. గతంలో రూ.15 వేలకు దొరికిన ఫోన్ ఇప్పుడు రూ.18వేలు దాటింది. ఏసీల ధరలు15శాతం, టీవీల ధరలు 10 శాతం, వాషింగ్ మెషిన్లు, రిఫ్రిజిరేటర్ల ధరలు 8 నుండి 15 శాతం వరకు భారంగా మారాయి. టెలికం సంస్థలు కూడా టారిఫ్‌లను 20శాతం వరకు పెంచాయి. మరోవైపు, అత్యవసర మందుల ధరలు చుక్కలనంటాయి. ఏప్రిల్ 1 నుంచి జ్వరం, మధుమేహం, బీపీకి వాడే 760 రకాల మందుల ధరలు పెరిగాయి. పారాసిటమాల్‌పై ఏకంగా 92 శాతం ధర పెరిగింది. నిర్మాణ రంగంలోనూ ఉక్కు ధర 35 శాతం, సిమెంట్ ధర 10 శాతం పెరగడంతో సొంతింటి కల మరింత ప్రియంగా మారింది. కాగా యుద్ధం తర్వాత ముడి పదార్థాల రేట్లు పెరగడంతో పలు ఉత్పత్తుల ధరలూ భారీగా పెంచుతూ తాజాగా కంపెనీలునిర్ణయించాయి. మరోసారి శనివారం (ఆగస్టు 1) నుండి ఈ ధరలు అమల్లోకి వచ్చాయి. వీటిలో టీవీలు, ఫ్రిడ్జ్‌లు, దుస్తులు, ప్యాసింజర్ వెహికల్స్, కార్ల ధరలూ పెరిగాయి. కొన్ని రకాల ఎలక్ట్రానిక్స్,



ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులు, గృహోపకరణాల ధరలు 4 నుండి 8 శాతం వరకు పెరుగుదల చోటు చేసుకుంది. అలాగే ప్యాక్ చేసిన టీపొడి, తల నూనె (హెయిర్‌ఆయిల్), రెడీమేడ్ దుస్తులు ధరల్లోకూడా పెరుగుదల చోటు చేసుకుంది. ఇప్పటికే గత కొన్ని నెలలుగా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్ కారణంగా హోటళ్లలో ఆహార పదార్థాల ధరలు పెరిగాయి. ఇడ్లీ,దోశవంటి టిఫిన్ల ధరలు ప్లేటుకు రూ.10 నుంచి రూ.25వరకు పెంచేశారు. ఆన్‌లైన్ ఫుడ్,గ్రాసరీ యాప్‌ల లోనూ ధరలు 6నుంచి 9శాతం వరకు పెరగడంతో వినియోగదారులపై తీవ్రప్రభావం పడుతోంది. ఒకదాని ధర పెరగడం గొలుసుకట్టుగా మరోదానిపై ప్రభావం చూపుతూ అన్ని రంగాల్లోనూ ధరలమంట కొనసాగుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు,పెట్రోల్, డీజిల్ ధరలపెంపు ప్రభావం ద్రవ్యోల్బణాన్ని పెంచడంలో కీలకంగా ఉన్నాయి. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 4.38 శాతానికి పెరిగింది. ఇది 18నెలల గరిష్టస్థాయి కావడం గమనార్హం. ఆహార ద్రవ్యోల్బణం 5.32శాతానికి పెరుగుదల నమోదైంది. తెలంగాణలోనే అత్యధికంగా 6.36 శాతం ద్రవ్యోల్బణం నమోదైంది. తెలంగాణలో రిటైల్ ద్రవ్యోల్బణం జూన్ నెలలో 6.36 శాతంగా ఉండగా ధరలు ఇక్కడ చాలాఎక్కువగా ఉన్నాయని చెప్పొచ్చు. తెలంగాణలో అధిక ద్రవ్యోల్బణం ఉందంటే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే నిత్యావసర వస్తువులు, సేవల ధరలు చాలావేగంగా పెరిగాయన్నమాట. గతేడాది జూలైలో తెలంగాణలో ఒక సామాన్యుడు తన నెలకు సరిపడా సరకుల కోసం రూ.10 వేలు ఖర్చు చేస్తే ఈ ఏడాది అనే నెలలో అదనంగా 6.36 శాతం అంటే రూ. 636అధికంగా ఖర్చుచేశాడనిచెప్పొచ్చు. ధరలు పెరిగిన వస్తువుల్లో చూస్తేవెండి ఆభరణాల్లో అత్యధికంగా 133.2శాతం వృద్ధి నమోదైంది. అల్లంవార్షిక ప్రాతిపదికన 50.41శాతం పెరిగింది. బంగారం, ప్లాటినం, వజ్రాభరణాల ధరలు 36.82 శాతం పెరిగాయి. టమాటా ధరలు 31.92 శాతం పెరిగాయి.కిస్మిస్ ధరలు 20.52శాతం వరకు పుంజుకున్నాయి. ధరలు తగ్గిన వాటిల్లో బంగాళాదుంపలు (20.3 శాతం), బఠానీలు (9.67 శాతం), జీలకర్ర (జీరా) ధరలు గతేడాదితో పోల్చితే తగ్గాయి. మోటార్ కార్లు, స్కూటర్లు, మోటార్ సైకిల్స్ ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. మరోపక్క భారత వ్యవసాయ రంగంపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఆటంకం కలిగిస్తుండగా, దీనికి తోడు ఎల్‌నినో పరిస్థితులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్థం చేస్తున్నాయి. ఎరువుల దిగుమతుల్లో 45 శాతం పశ్చిమాసియా నుంచే వస్తోంది. దేశంలో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ ఉద్రిక్తతలు కొనసాగడంతో రైతులకు ఎరువుల కొరతతో పాటు, పెరుగుదల కూడా చోటు చేసుకుంది.ప్రధానంగా కాంప్లెక్స్, డిఎపి, సూపర్ ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి.యూరియా యథాతథంగా ఉన్నాకాంప్లెక్స్ ఎరువులపై రూ.300 నుండి రూ.550 వరకు పెంచారు. పరిశ్రమల పైనా కూడా తీవ్ర ఒత్తిడి పెరిగింది. ముడిసరుకుల ధరలు పెరగడం, సరఫరా గొలుసులో అంతరాయాల వల్ల చిన్న,సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. దేశంలో 90శాతం మంది ఉపాధి అసంఘటిత రంగంలోనే ఉంది. ఈపరిస్థితుల వల్ల నిర్మాణ రంగం,రత్నాలు,ఆతిథ్య రంగాల్లోని కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. మరోవైపు, సముద్ర మార్గాల్లో ఆటంకాల వల్ల మరోసారి వైద్యపరికరాల ముడిసరుకు ఖర్చులు 50శాతం పెరిగే అవకాశం ఉంది. మందుల ధరలు ఇప్పటికే 10 నుంచి 15 శాతం పెరగ్గా, మళ్లీ పెరుగుతుండటం సామాన్యుడి ఆరోగ్య భద్రతకు పెద్ద ముప్పుగా మారుతోంది. ఇంధన ధరల పెంపు ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాదు. డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. దేశంలో కూరగాయలు, పండ్లు,పాలు,ధాన్యాలు వంటి నిత్యావసర వస్తువులన్నీ లారీలు, వ్యాన్ల ద్వారానే రవాణా అవుతాయి. రవాణా భారం పెరగడంతో సహజంగానే ఆ ప్రభావం వస్తువుల ధరలపై పడుతుంది. ఇప్పటికే అమూల్, మదర్ డెయిరీ సంస్థలు పాల ధరలను లీటరుకు రూ. 2 పెంచగా, దానికి ప్రధాన కారణం రవాణా ఖర్చులేనని పేర్కొన్నాయి. ఇది అంతిమంగా సామాన్యుడి వంటగది బడ్జెట్‌ను అస్తవ్యస్తం చేస్తోంది. పెట్రోల్ ధరల పెంపుతో సొంత వాహనాలు వాడేవారికి నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు డీజిల్ ధరల వల్ల బస్సు ఛార్జీలు, క్యాబ్, ఆటో ధరలు కూడా పెరిగాయి. కేవలం ప్రయాణమే కాదు, స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఈకామర్స్ సంస్థల డెలివరీ చార్జీలు సైతం పెరిగాయి. రైతులు సాగు కోసం వాడే ట్రాక్టర్లు, నీటి పంపులు పూర్తిగా డీజిల్పైనే ఆధారపడి ఉంటాయి. డీజిల్ ధర పెరిగితే వ్యవసాయ పెట్టుబడి వ్యయం పెరిగి, రైతులకు లాభాలు తగ్గడమే కాకుండా ఆహార ద్రవ్యోల్బణానికి దారితీస్తోంది. ●

# కావేరి ఆవిరి!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

కావేరీ జలాలు మళ్లీ మరుగుతున్నాయి. కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు కత్తులకు పదును పెడుతున్నాయి. ఈరెండు రాష్ట్రాల మధ్య కావేరి నీటిసమస్య ఈనాటిది కాకపోయినా, రెండు మూడేళ్లకోసారి కొత్త రంగు పులుముకొని రంగప్రవేశం చేస్తూంటుంది. రెండు రాష్ట్రాల్లో, ముఖ్యంగా కర్ణాటకలో తాజాగా మొదలైన ఆందోళనలు చూస్తుంటే సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రులు గాని, ఇతర ప్రజాప్రతినిధులు గాని ఎప్పటికీ ప్రయత్నించరేమో! అనే అభిప్రాయమే కలుగుతుంది. తమిళనాడుకు అన్యాయంగా కావేరీ జలాలను విడుదల చేస్తున్నారంటూ కన్నడిగులు రోడ్డెక్కుతూంటే, తమకు రావాల్సి న నీటివాటా దక్కడంలేదంటూ తమిళులు గర్జిస్తున్నారు. ఈవాదనలు ఏ రాష్ట్రం వైపు నుంచి చూస్తే అదే నిజమనిపిస్తుంది. కానీ సమస్య పరిష్కారానికి అసలు బటన్ ఎక్కడున్నదో ఎవరూ పట్టుకోలేకపోతున్నారు. 'మీరు మా రాష్ట్రానికి రాకండి. ఇక్కడి పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నా' యంటూ కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ తమిళనాడు సిఎం విజయ్‌కి సూచించారంటే పరిస్థితులు ఎంతగా క్షీణించాయో అర్థమవుతుంది. గత శుక్రవారం డికె బహి రంగంగానే విజయ్‌ని అలా కోరిన తర్వాత వివా దం మరింత వేడెక్కింది. కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో అప్పటికే ప్రజలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారు. విజయ్ తాజా చిత్రం 'జన నాయగన్'ను థియేటర్లలో ప్రదర్శిం చకుండా నిలిపివేశారు. కొన్నేళ్ల క్రితం రాజ్ కుమార్ సినిమాలను తమిళనాడులో ప్రదర్శించ కుండా ఇదే విధంగా అడ్డుకున్నారు. దానికికూడా కావేరీ వివాదమే కారణం. కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళనకారులు థియేటర్లను ముట్టడించి విజయ్ కటౌట్లను ధ్వంసం చేయడంతో దాదాపు అన్ని థియేటర్లలో ఆ సినిమా ప్రదర్శన నిలిపివేయడం మరిన్ని ఉద్రిక్తతలకు కారణమైంది. కర్ణాటకలోని తమిళులు కూడా ఇదే విధమైన నిరసన ప్రదర్శించడంతో అది శాంతి భద్రతల సమస్యగా మారి పోలీసులకు కొత్త తలనొప్పిని సృష్టిస్తోంది. దీనంతటికి కావేరీ జలాల రెగ్యులేషన్ కమిటీ (సిడబ్ల్యుఆర్ సి) తాజాగా ఇచ్చిన ఆదేశాలు ఒక కారణమైతే, కొద్ది రోజులుగా కర్ణాటకలో రైతులకు తగినంత సాగునీరు లభించకపోవడం మరో కారణం. వచ్చే రెండు వారాలపాటు రోజూ 3,500 క్యూసెక్కుల కావేరీ జలాలు తమిళనాడుకు విడుదల చేయవలసిందిగా సిడబ్ల్యుఆర్సీ గత గురువారం ఆదేశించింది. అయితే ఈ సంవత్సరం నదిలో నీటి నిల్వలు తగినంతగా లేనందున ఆ ఆదేశాలు అమలు చేయలేమని కర్ణాటక అధికారులు చెప్పడంతో వివాదం ముదిరింది. దానికి కొద్ది రోజుల ముందే రెండు రాష్ట్రాల సరిహద్దులవద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కావేరీ జలాలు విడుదల చేయాలంటూ తమిళనాడులోని కొన్ని ప్రజాసంఘాలు ఆందోళనలు మొదలుపెట్టి అంతర్రాష్ట్ర బస్సులను సరిహద్దులు దాటనివ్వక పోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. వివాదం ముదురుతోందని గమనించిన రెండు రాష్ట్రాల సిఎంలు బెంగళూరులో సమావేశమవ్వాలని తొలుత నిర్ణయించినా, సిడబ్ల్యుఆర్సీ ఆదేశాల తర్వాత వివాదానికి పీటముడి పడడంతో భేటీని వాయిదా వేసుకొన్నారు. అందుకే ప్రస్తుత ఉద్రిక్తతల మధ్య బెంగళూరు రావొద్దంటూ విజయ్‌కి శివకుమార్‌సూచన చేశారు. కానీ వారి భేటీఆగినంత మాత్రాన ఉద్రిక్తతలు చల్లారుతాయా? కన్నడ సంఘాలు 13న రాష్ట్ర బంద్‌కు కూడా పిలుపునివ్వడంతో పరిస్థితి పూర్తిగా అదుపుతప్పినట్లే కనిపిస్తోంది. నదీ వివాదాల చట్టం కిందఏర్పాటైన ట్రిబ్యునల్స్ దశాబ్దాలు గడుస్తున్నా సమస్యను పరిష్కరించలేకపోతున్నాయంటే లోపం ఎక్కడఉన్నదో కనుగొనవలసి ఉంది. ఎగువ భాగంలో ఉన్నకారణంగా కర్ణాటక తమ నీటి అవసరాల కోసం కొత్త ప్రాజెక్టులు



సిఎం డికె శివకుమార్

నిర్మాణం చేపట్టడం కూడా వివాదాస్పదమవుతోంది. తాజాగా మేకెదాటు ప్రాజెక్టుపై చెలరేగుతున్న వివాదం అటువంటిదే.కర్ణాటక నిర్మించదలచిన ఈ ప్రాజెక్టువల్ల తమ రాష్ట్రానికి వచ్చే కావేరీ జలప్రవాహం తగ్గిపోతుందని తమిళనాడు ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే ఈ ప్రాజెక్టు నీటిని మళ్లించేందుకు కాదనీ, కేవలం నిల్వచేయడానికేననీ కర్ణాటక చెబుతోంది. ఈ వివాదంపై చర్చించాలని కూడా ఇద్దరు సిఎంలుభావించారు. ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు కర్ణాటకకు పొరుగు రాష్ట్రాల ముందస్తు అనుమతి తప్పనిసరి కాదని కేంద్ర జలశక్తి శాఖ ఇటీవల రాజ్యసభలో చేసిన ఓ ప్రకటన వివాదం తీవ్రతను మరింత పెంచింది. కర్ణాటకకు అనుకూలంగా కేంద్రం మాట్లాడుతోందనే విమర్శలు తమిళనాడు నుంచి వినిపించాయి. ఇలా అనేక కారణాలు ఒకేసారి ముసరడంతో రెండు రాష్ట్రాల్లోని ప్రజాసంఘాలు ఆందోళనలు ముమ్మరం చేశాయి. చివరికి ఈవివాదం పార్లమెంటును కూడా కుదుపుతోంది. 2013లో మేకెదాటు ప్రణాళిను బహుళార్థ సాధక జలాశయం, తాగునీటి ప్రాజెక్టుగా పునరుద్ధరించినప్పటి నుంచి మొదలైన వివాదం గతపుష్కర కాలం నుంచి రగులుతూనే ఉంది. కన్నడ ఉద్యమాలకు ఎక్కువగా నాయకత్వం వహించే మాజీ ఎమ్మెల్యే వాట్టాళ్ నాగరాజ్ గతనెల 15నుంచి తీవ్రస్థాయిలో ఆందోళనలుజరుపు తూండడంతో ప్రస్తుతం బంద్‌లు, సినిమాప్రదర్శనల బంద్ దాకా వచ్చింది. అటు,ఇటు నాయకులు సవాళ్లు విసురుకోవడంతో రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయి సాధారణ ప్రజలు స్వేచ్ఛగా సంచరించే అవకాశాన్ని సైతం కోల్పోతున్నట్లుగాకనిపిస్తోంది. సమస్యకు తాత్కాలిక పరిష్కారం మాత్రమే ఎప్పటికప్పుడు లభిస్తున్నది గాని శాశ్వతంగా సరైనదారి కనుగొనే ప్రయత్నం ఏ సిఎం చేయడంలేదనిపిస్తోంది. కేంద్రం,కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు ఒక స్పష్టమైన అవగాహనతో కావేరీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనకపోతే రెండు రాష్ట్రాల ప్రజలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పటికైనా కేంద్రం పూర్తి బాధ్యతతో

# సంకీర్ణం తలనొప్పులు..

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గాజా శాంతి ప్రణాళికపై మధ్యప్రాచ్యదేశం ఇజ్రాయెల్లో రాజకీయ విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చాయి. హమాస్ పూర్తి స్థాయిలో నిరాయుధీకరణకు అంగీకరించిన తరువాతే ఇజ్రాయెల్ దళాలుగాజా నుంచి దశలవారీగా ఉపసంహరించుకుంటాయని ట్రంప్ ప్రకటించినప్పటికీ, ఈ ప్రతిపాదన ఇజ్రాయెల్ ప్రభుత్వంలోని కరుడుగట్టిన నేతలకు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. ఇజ్రాయెల్‌ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులే ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రణాళిక ఇజ్రాయెల్ ప్రధాన లక్ష్యాన్ని పూర్తిగా నెరవేర్చలేదని విమర్శిస్తున్నారు. హమాస్ వద్దఉన్న ఆయుధాలను మాత్రమే కాకుండా, గాజా మొత్తం ప్రాంతాన్ని పూర్తిగా నిరాయుధీకరించి, అక్కడి సాయుధ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించిన తరువాతే తదుపరి శాంతి కార్యాచరణ చర్యలు చేపట్టాలన్నదే ఇజ్రాయెల్ ప్రధాన డిమాండ్ అని వారంతా ముక్తకంఠంతో చెపుతుంటే ఇప్పుడు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఈసవాళ్లను అధిగమించడంతలనొప్పిగానే మారుతోంది. అమెరికా పర్యటనలో ఉన్న నెతన్యాహు గాజాతోపాటు ఇరాన్‌పై మెగా భూతల దాడులకు ట్రంప్‌తో కలిసి సమగ్ర చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. నిజానికి ఇరాన్‌పై కాల్పుల విరమణ అనేది సుతరాము నెతన్యాహుకు ఇష్టంలేదు. ఒకదశలో ట్రంప్‌మందలింపులకు కూడా గురైన నెతన్యాహు చివరకు ఇజ్రాయెల్ ప్రజలకే ఓటువేసారు. ఇప్పుడు గాజా ఒప్పందం నెతన్యాహు పీఠం కదిలించే స్థాయివరకూ వచ్చిందంటే ఇజ్రాయెల్‌లోని సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికలకు ముందే రద్దవుతుందా అన్న సందేహాలు చుట్టుముడుతున్నాయి. హమాస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే వరకు ఇజ్రాయెల్ సైన్యం 'యెల్లో లైన్'గా పిలిచే భద్రతా సరిహద్దు నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని రక్షణవర్గాలు నెతన్యాహుకు అల్టిమేటమ్ ఇచ్చినట్లు బహుముఖ ప్రచారం జరిగింది,ఈ యెల్లోలైన్ అనేది హమాస్ ఆధీనంలోని గాజా ప్రాంతం,ఇజ్రాయెల్ సైన్యం నియంత్రణలో ఉన్నప్రాంతాలను వేరుచేసే కీలక సరిహద్దుగా భావిస్తారు.ఈప్రణాళికను వ్యతిరేకిస్తున్న వారిలో జాతీయ భద్రతా మంత్రి ఇటామార్ బెన్‌గ్వీర్ మాత్రమేకాదు, మాజీ రక్షణమంత్రి, ఇస్రాయెల్ బీటేనూ పార్టీ నాయకుడు అవిగ్డోర్ లీబర్మన్‌లు కూడా ఉన్నారు. హమాస్‌తో ఎలాంటి ఒప్పందమైనా గతంలో జరిగిన తప్పిదాలనుమళ్లీ పునరావృతం చేయడమేనని ఆయన విమర్శించారు. అక్టోబర్ 7దాడులకు దారితీసిన విధానాలకుమళ్లీ అవకాశం కల్పించేలా ఈ ఒప్పందం ఉందని, హమాస్‌తో చర్చలు జరపడం కంటే ఆ సంస్థను పూర్తిగా నిర్మూలించడమే వీరంతా బెంజమిన్‌కు నూరిపోస్తున్నారు. మరోవైపు, హమాస్ కూడా ట్రంప్ ప్రతిపాదించిన క్రమాన్ని అంగీకరించేందుకుసిద్ధంగాలేదు. హమాస్ సీనియర్ నాయకుడు ఘాజీ హమద్ అల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇజ్రాయెల్ దళాలు ముందుగా గాజా నుంచి పూర్తిగా వైదొలగితేనే నిరాయుధీకరణ ప్రక్రియపై ఆలోచిస్తామన్నారు.అంటే,ట్రంప్ ప్రతిపాదించినవిధంగా ముందుగా హమాస్ ఆయుధాలు అప్పగించడం కాకుండా, మొదట ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ జరగాలని హమాస్ కోరుతోంది. దీంతో ఇరు పక్షాల మధ్య షరతుల విషయంలో తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాలు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూను రాజకీయంగా క్లిష్టపరిస్థితిలోకి నెట్టాయి.ఈఏడాది చివర్లో జరగనున్నపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ట్రంప్ మద్దతు నెతన్యాహూకు అత్యంతకీలకంగా మారింది.అలాంటి సమయంలో అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన ప్రణాళికను బహిరంగంగా వ్యతిరేకించడం రాజకీయంగా ప్రమాదకరంగా మారే అవకాశంఉందని నెత న్యాహు ముందే పసిగట్టారు.అయితే మరోవైపు, ఆయన ప్రభుత్వ కూటమిలోని కరుడు గట్టిన ఇజ్రాయెలీ నేతలు ట్రంప్ ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో అమెరికాతో సంబంధాలను కొనసాగించడంతో పాటు, దేశీయ రాజకీయ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి న పరిస్థితి నెతన్యాహూ ముందున్న ప్రధానసవాలుగామారింది. గాజాపైట్రంప్ ప్రతిపాదనలు నెతన్యాహూసంకీర్ణ ప్రభుత్వంలోని మితవాద నేతలకు ఎంతమాత్రం ఇష్టంలేదు. ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటామార్ బెన్‌గ్వీర్ ఈ ఒప్పందాన్ని పూర్తిగా విరమించుకోవాలని నెతన్యాహూకుబహిరంగంగా సూచించారు. సామాజిక మాధ్యమంలో స్పందించిన మంత్రి బెన్‌గ్వీర్‌హమాస్ వంటి సంస్థలతో చర్చలు జరపడం సరైనమార్గం కాదని, వారితో వ్యవహరించాల్సి ంది కేవలం సైనిక చర్యలతోనేనని చెప్పారు. 2023అక్టోబర్ 7న జరిగిన ఘోర దాడుల అనంతరం గాజాపై ఇజ్రాయెల్ వైఖరి మరింత కఠినంగా ఉండాలన్నారు.గాజాలో హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడం,అక్కడి పరిస్థితులను పూర్తిగా మార్చడం మాత్రమేఇజ్రాయెల్ అంగీకరించే పరిష్కారమని తెగేసి చెప్పారు. ఈ అంశాన్ని తమ అత్యంత సన్నిహిత మిత్రదేశాలకూ నెత న్యాహూ స్పష్టంగా తెలియజేయాలని బెన్‌గ్వీర్ డిమాండ్ చేశారు. అయితే ట్రంప్‌చేసిన తాజా ప్రకటనపై ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ ఇప్పటివరకు బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. హమాస్‌తో సంబంధం ఉన్న ఏ ఒప్పందమైనా దేశీయ రాజకీయంగా అత్యంత సున్నితమైన అంశంగా మారిన నేపథ్యంలో ఆయన మౌనం ప్రాధాన్యత సంతరించుకుంది. గాజాయుద్ధం కొనసాగుతున్నవేళట్రంప్ ప్రకటించిన ఈశాంతి ప్రతిపాదనపై ఇజ్రాయెల్లో రాజకీయ విభేదాలు మరింత తీవ్రరూపందాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు హమాస్ నిరాయుధీకరణను ముందుకు తీసుకె ళ్లాలన్న అంతర్జాతీయ ప్రయత్నాలు కొనసాగుతుండగా, మరోవైపు ఇజ్రాయెల్ ప్రభుత్వంలోనికరుడుగట్టిన ఇజ్రాయెల్ జాతీయవాదులు సైనికచర్యలే శాశ్వత పరిష్కారమని పట్టుబడుతుండటంతో ప్రధాని బెంజమిన్‌కు ఎటు వెళ్లాలనేది ఆయన మౌనం వీడితేకానీ ఆదేశ ప్రజలకు తెలిసేటట్లు లేదు. ●



నెతన్యాహు

# సామాజిక, ఆర్థిక అసమానతలు పెంచుతున్న 'ఏఐ'

**మేకిరి దామోదర్**

అగ్ని మనిషికి నాగరికతను ఇచ్చింది..అదే అగ్ని విధ్వంసానికీ కారణమైంది. అణుశక్తి విద్యుత్‌ను ఇచ్చింది. అణుబాంబునూ సృష్టించింది. ఇప్పుడు కృత్రిమ మేధ కూడా అదే కూడలిలో నిలిచింది. అది మానవాళిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందా? లేక నియంత్రణ లేకుంటే కొత్త అసమానతలు, కొత్త ప్రమాదాలకు కారణం అవుతుందా? అనే ప్రశ్నకు సమాధానం మన చేతుల్లోనే ఉంది. 'ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ విప్లవం వేగంగా విస్తరిస్తోంది. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు, విద్య నుంచి న్యాయవ్యవస్థ వరకు, పరిశ్రమల నుంచి ప్రభుత్వ పాలన వరకు ప్రతి రంగంలోనూ ఏఐ ప్రభావం పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యధిక యువ సాంకేతిక నిపుణులున్న దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచ ఏఐ నైపుణ్య మానవ వనరుల్లో భారతీయుల వాటా గణనీయంగా ఉందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం దేశంలోని అధిక శాతం ఐటీ,తయారీ, బ్యాంకింగ్, ఆరోగ్య, ఈకామర్స్ సంస్థలు ఏదో ఒక రూపంలో ఏఐ సేవలను వినియోగిస్తున్నాయి. భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏఐ పాత్ర ప్రతి ఏడాది మరింత విస్తరిస్తోంది. అయితే ఏఐ అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందో, దానికి సంబంధించిన చట్టాలు, నియంత్రణ వ్యవస్థలు అంత వేగంగా అభివృద్ధి చెందడం లేదు. ఈ అంతరమే భవిష్యత్తులో పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. ఏఐవల్ల పరిశ్రమల్లో ఉత్పాదకత పెరుగుతోంది. యంత్రాల లోపాలను ముందుగానే గుర్తించడం, నాణ్యత నియంత్రణ, సరఫరా గొలుసు నిర్వహణ, ఆరోగ్య నిర్ధారణ, పంటల అంచనా, ఆర్థిక మోసాల గుర్తింపు, భాషా అనువాదం వంటి అనేక రంగాల్లో అద్భుత ఫలితాలు కనిపిస్తున్నాయి. విద్యార్థులకు వ్యక్తిగత అభ్యాసం, రైతులకు వాతావరణ సూచనలు, వైద్యులకు వేగవంతమైన రోగ నిర్ధారణ, ప్రభుత్వానికి మెరుగైన సేవలందించడంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2030నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ సుమారు 15 ట్రిలియన్ డాలర్లకు పైగా అదనపు విలువను సృష్టించే అవకాశముంది. భారతదేశంలో కూడా వచ్చే దశాబ్దంలో లక్షలాది కొత్త సాంకేతిక ఉద్యోగాలకు ఏఐ దోహదం చేస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు.అయితే అదే సమయంలో కొన్ని కీలక ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. ఏఐతీసుకునే నిర్ణయాలకుబాధ్యత వహించేది ఎవరు? తప్పు వైద్యసలహా ఇచ్చినా, నిర్దోషిని నేరస్థుడిగా గుర్తించినా, ఉద్యోగ నియామకంలో వివక్ష చూపినా బాధ్యత ఎవరిది? ఆల్గారిథమ్ ఎలా పనిచేసిందో ప్రజలకు తెలియకపోతే పారదర్శకత ఎలా సాధ్యం? ఇవన్నీ సమాధానం కోరుతున్న ప్రశ్నలే. ప్రస్తుతం అమల్లో ఉన్న సమాచార సాంకే తిక చట్టాలు, వ్యక్తిగత డేటా రక్షణ చట్టాలుమాత్రమే ఈ సవాళ్లన్నింటికీ సరిపోవు. అందుకే సమకాలీన అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ఏఐ విధానం, సమగ్రచట్టాలు, స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థ అవసరమని ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.ఏఐ వినియోగం పెరు గుతున్నకొద్దీ సంస్థలు కొత్త ప్రమాదాలను ఎదు ర్కొంటున్నాయి. ఉద్యోగులు తెలియకుండానే కంపెనీకి సం బంధించిన రహస్య సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉన్న ఏఐ వ్యవస్థల్లో నమోదు చేయడం ద్వారా విలువైన మేధో సంపత్తి బయటకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులు ఇచ్చే సమాచారాన్ని ఆధారంగా చేసుకుని అనేక ఏఐనమూనాలు మరింత మెరుగవుతుంటాయి. అంటేసంస్థల అనుభవం,వ్యాపార వ్యూహాలు, సాంకేతిక పరిజ్ఞానం పరోక్షంగా ఇతరులకు చేరే అవకాశం ఉంటుంది.అందుకే ప్రతిసంస్థ తమకు ప్రత్యేకమైన సురక్షిత ఏఐ వాతావరణాన్ని రూపొందించుకోవాలి.ఉద్యోగులకు డేటా భద్రతపై శిక్షణ ఇవ్వాలి. ఏ సమాచారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఏఐలో నమోదు చేయవచ్చో, ఏది చేయకూడదో స్పష్టమైన విధానాలు ఉండాలి. మరోవైపు డీప్‌ఫేక్ సాంకేతికత పెద్ద సామాజిక సమస్యగా మారు తోంది. నకిలీ వీడియోలు, తప్పుడు ఆడియోలు, అసత్య ప్రచారం, ఆర్థిక మోసాలు,



***భారతదేశం సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే బాధ్యతాయుతమైన ఏఐ చట్టాలు, స్వతంత్ర నియంత్రణ వ్యవస్థ, డేటా భద్రత, డీప్‌ఫేక్ నిరోధక విధానాలు, ఆల్గారిథమ్ పార దర్శకత, పౌర హక్కుల పరిరక్షణను సమన్వయం చేసే సమగ్ర విధానాన్ని రూపొందించాలి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, వ్యక్తిగౌరవం అనే భారత రాజ్యాంగ మూల్యా లను మరింత బలోపేతం చేసే సాధనంగా ఏఐ నిలవాలి తప్ప, సామాజిక- ఆర్థిక అసమానతలను మరింత పెంచే ఆయుధంగా ఎప్పటికీ మారకూడదు. సాంకేతికతకు మనిషి యజమానిగా ఉండాలి. బానిసగా కాదు. అదే నిజమైన డిజిటల్ భారత నిర్మాణానికి మార్గం.***

ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి.ముఖ్యం గా మహిళలను లక్ష్యంగా చేసుకున్న డీప్‌ఫేక్ కంటెంట్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇది వ్యక్తిగత గౌరవానికే కాక ప్రజాస్వామ్యానికి కూడా ప్రమాదకరం. అందుకే ఏఐ సంస్థలు, ప్రభుత్వాలు, సామాజిక మాధ్యమ సంస్థలు కలిసి బాధ్యతాయుతమైన నియం త్రణ వ్యవస్థను రూపొందించాల్సి న అవసరం ఉంది. కృత్రిమ మేధ తటస్థమని చాలా మంది భావిస్తారు. కానీ అది శిక్షణ పొందే డేటాలోనే వివక్ష ఉంటే, అదే వివక్షను మరింత బలపరు స్తుందని ఐక్యరాజ్య సమితి, యునెస్కో తది తర సంస్థల నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఉద్యోగ నియామకాలలో ఉపయోగించే కొన్ని ఏఐ వ్యవస్థలు పురుషులను నాయకత్వ పాత్రలకు, మహిళలను సంరక్షణ, గృహ బాధ్యతలకు ఎక్కువగా అనుసం ధానించే ధోరణి కనబరుస్తున్నాయని పరిశోధనలు వెల్లడించాయి. గతంలో సమాజంలో ఉన్న పక్ష పాతాలు డేటా రూపంలో ఏఐలోకి ప్రవేశిస్తే, అవే భవిష్యత్ నిర్ణ యాల్లోనూ ప్రతిబింబించే ప్రమాదం ఉంది. అలాగే మహి ళలపై డీప్‌ఫేక్‌ల దుర్వినియోగం తీవ్రమవు తోంది. దీనివల్ల వారి వ్యక్తిగత గౌరవం, ఉపాధి అవకాశా లు, మానసిక ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే ఏఐ వ్యవస్థలు రూపొందించే సంస్థలు పారదర్శకత, నిష్పాక్షికత, మానవ హక్కుల పరిరక్షణను తప్పనిసరి ప్రమాణా లుగా పాటించాలి. ఆల్గారిథమ్‌లను స్వతంత్రంగా పరీక్షించే విధానాలు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు, బాధితులకు న్యాయం చేసే చట్టబద్ధ వ్యవస్థలు ఏర్పడాలి. భారతదేశం ఇప్పటికే ఇండియా ఎఐ మిషన్ ద్వారా దేశీయ ఏఐ సామ ర్థ్యాల అభివృద్ధికి చర్యలు ప్రారంభించింది. ఇప్పుడు తదు పరి దశగా బాధ్యతాయుతమైన ఏఐ పాలనకు చట్టబద్ధ మైన రూపురేఖలు రూపొందించడం అత్యంత అవసరం. కృత్రిమ మేధ మనిషిని భర్తీ చేయడానికి కాదు, అతని సామర్థ్యాన్ని విస్తరించడానికి వచ్చిన సాంకేతిక విప్లవం. కానీ దానికి నైతికత, పారదర్శకత, జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణ అనే నాలుగు స్తంభాలు లేకపోతే అదే సాంకేతికత అసమానతలకు, అన్యాయాలకు, సామాజిక విభేదాలకు కారణమవుతుంది. ఆవిష్కరణలను అడ్డుకోవడం పరిష్కారం కాదు. నియంత్రణలేని ఆవిష్కరణలు కూడా శ్రేయస్కరం కావు. అందువల్ల భారతదేశం సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే బాధ్యతాయుతమైన ఏఐ చట్టాలు, స్వతంత్ర నియంత్రణ వ్యవస్థ, డేటా భద్రత, డీప్‌ఫేక్ నిరోధక విధానాలు, ఆల్గారిథమ్ పార దర్శకత, పౌర హక్కుల పరిరక్షణను సమన్వయం చేసే సమగ్ర విధానాన్ని రూపొందించాలి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, వ్యక్తిగౌరవం అనే భారత రాజ్యాంగ మూల్యా లను మరింత బలోపేతం చేసే సాధనంగా ఏఐ నిలవాలి తప్ప, సామాజిక- ఆర్థిక అసమానతలను మరింత పెంచే ఆయుధంగా ఎప్పటికీ మారకూడదు. సాంకేతికతకు మనిషి

2MN 5 PG-GNT_2MN 5 PG-GNT.qxd 02-08-2026 AM 01:06 Page 1



## అభివృద్ధి ప్రదాతకు ఇంటింటా ఆదరణ: ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలను గౌరవంగా పలుకరిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే యరపతినేనికి పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటా ప్రజలు ఆయన్ను ఆప్యాయంగా పలుకరిస్తూ తమ ఆదరణాభిమానాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, వున్నం నాగమల్లిఖార్జునరావు, పిడుగురాళ్ల సొసైటీ బ్యాంకు చైర్మన్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, వీరాపురం సొసైటీ బ్యాంకు మేనేజర్ యడ్లపల్లి శివన్నారాయణ, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం

గురజాల, ఆగస్టు 1 ప్రభాతవార్త : పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై శనివారం పదో అదనపు జిల్లా జడ్జి ఎస్ జయలక్ష్మి పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి సహకరించాలని కోరారు. ఇరువర్గాలను రాజీ మార్గంలో కేసును పరిష్కరించుకోవడం ద్వారా వారి సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు. దీనిపై కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0ను అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కెవివి సత్యనారాయణ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నకేశవరావు, ప్రభుత్వ న్యాయవాదులు సూర్యరాజు, షేక్ జానీబాషా, గురజాల డీఎస్పీ మహేశ్వరరావు, సీఐ మురళి, దాచేపల్లి సీఐ ఖాజావలి, కారంపూడి సీఐ ఆవుల భాస్కర్, గురజాల ఎస్ఐ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## అక్షయ ఫౌండేషన్‌కు నిత్యావసరాలు అందజేత

గురజాల, ఆగస్టు 1 ప్రభాతవార్త : సీఎం చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి అంకితంగా, మండలంలోని చర్లగుడిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కావూరి రామారావు తన జన్మదినం సందర్భంగా మండలం లోని గంగవరంలో గల అక్షయ ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం అన్నదానం చేశారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి 26 నెలలుగా రామారావు తన సొంత ఖర్చులతో వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు గుండాల మల్లేశ్వరి, వృద్ధులు పాల్గొన్నారు.



## నియోజవర్గ స్థాయి చాంపియన్ షిప్ సెలక్షన్స్ లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: నరసరావుపేట నియోజకవర్గ స్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ సెలక్షన్లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ వివరాలు తెలిపారు. కోడెల శివప్రసాదరావు స్టేడియంలో, శంకర భారతిపురం పాఠశాలలో నిర్వహించిన కోకో, కబడ్డీ, వాలీబాల్ వంటి విభాగాలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావుతో పాటు డైరెక్టర్లు కే రామకోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, అచ్యుతరావు, పిడి రాయల్ ఆంజనేయులు అభినందించారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2026 సందర్భంగా ఆగస్టు 1 7వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ ముక్కా రత్న మన్మోహన్, కమిటీ సభ్యులు డాక్టర్ భారతి, డాక్టర్ మల్లికార్జున, పల్నాడు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నాగమల్లేశ్వరి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది గర్భిణులు, బాలింతలతో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని చెప్పారు. పల్నాడు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నాగమల్లేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం, ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. ఈ సందేశాన్ని గ్రామీణ స్థాయిలో ప్రతి కుటుంబానికి చేర్చేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, సీడీపీఓలు విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## ఊపిరితిత్తుల క్యాన్సర్ పై అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 1 ప్రభాతవార్త : ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏఎం. రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్. యూనిట్, అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ సంయుక్త ఆధ్వర్యంలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, గ్రామీణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంగ్స్ అండ్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటని, పొగాకు వినియోగం, ధూమపానం, వాయు కాలుష్యం, పరోక్ష ధూమపానం వంటి అంశాలు ఈ వ్యాధికి ప్రధాన కారణాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు తెలిపారు. కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, యువత ఆరోగ్యంపై అవగాహన కలిగి సమాజానికి ఆరోగ్య సందేశాలను చేరవేయడంలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవ భూషణరావు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చి. అజయ్ కుమార్, డాక్టర్ జబ్బార్ బాష్, ఫిజికల్ డైరెక్టర్ పి.ఎన్. తిరుపతయ్య, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణపై మార్గదర్శకం

గుంటూరు క్రైమ్, ఆగస్టు1ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణ, రాజకీయ ఒత్తిళ్లను అధిగమించే విధానం, ప్రజా సమస్యల పరిష్కారంపై క్షేత్రస్థాయి అనుభవాలను ట్రైనీ గ్రూప్ 1 అధికారులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పంచుకున్నారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో 2023 గ్రూప్1 నోటిఫికేషన్ ద్వారా ఎంపికై, 2026లో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ లో శిక్షణ పొందుతున్న డీఎస్పీలు, ఆర్టీఓలు, ఎంపీడీఓలకు ఒకరోజు ప్రాక్టికల్ ట్రైనింగ్, పోలీస్ వ్యవస్థ పనితీరుపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ట్రైనీ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ విధానాల అమలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజా పాలనలో అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు, ప్రజలకు సమర్థవంతమైన సేవలందించే విధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అదనపు ఎస్పీ రమణమూర్తి, ఎస్‌బీ డీఎస్పీ ఆలహరి శ్రీనివాస్, ఐటీ కోర్ సీఐ నిశ్శర్ బాషా, ఆర్‌ఐలు సురేష్ బాబు, శ్రీహరి రెడ్డి, కృష్ణయ్య, ట్రైనింగ్ సూపర్వైజర్ చిన్నబాబు అలాగే 31 మంది ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.



# గుంటూరు వార్త

## పెన్షన్ లబ్ధిదారుల్లో చిరునవ్వులు: ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ లో పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు, సంక్షేమ పాలనకు నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 9వ లైన్‌లోని సాయితేజ అపార్ట్‌మెంట్ నుంచి నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పెన్షన్ పథకం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు.



## ఏఐతో తప్పుడు ప్రచారం చేయటం కాదు, హుందాగా రాజకీయాలు చేయడం నేర్చుకో అంబటి: గళ్లా మాధవి

గుంటూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యంగా "ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావు పేటలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి పనులపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వం అందించిన ఫలితాలను నేరుగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు

గుంటూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త :ఆంధ్ర రాష్ట్రానికే తలమానికంగా ఉన్న భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తే కడుపులో అంత మంట ఎందుకు జగన్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ప్రశ్నించారు. ఇంటింటికీ ప్రచారంలో భాగంగా స్థానిక ఆర్టీసీ కాలనీ మన ఇంటికిమన నసీర్ కార్యక్రమం టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమైందన్నారు. ఉత్తరాంధ్ర ఖేగేమ్ ఛేంజర్‌ఖి అని చెప్పారు. ఇంత గొప్ప ప్రాజెక్టు పూర్తి చేస్తే తమ హయాంలోనే నిర్మించామని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. వైసీపీ హయాంలో కేవలం 26 శాతం మాత్రమే బోగాపురం ఎయిర్ పోర్టు పనులు పూర్తి చేశారని తెలిపారు. ఆ తర్వాత గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పూర్తి చేసిన భోగాపురం విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదని, ఇది ఉత్తరాంధ్ర యువత కలలు, ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామిక వికాసానికి వేదిక అని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఒక ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు. అర్హులకు త్వరలోనే పింఛన్లు అందిస్తామని తెలిపారు. కూటమి నేతలు దాసరి రాజా మాస్టర్, అన్వర్, జబీ, పిచ్చిరెడ్డి, బాజీ, రూబెన్, వెంకటేశ్వర్లు, మహేష్, దాసు, కోటి, రాజా, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహార శైలిని తీవ్రంగా ఖండించిన ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్ .

గుంటూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త :రాజకీయాల్లో సిద్ధాంతాలపై, ప్రజా సమస్యలపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజం. కానీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు, అభ్యంతరకర ప్రచారాలు చేయడం వైసీపీ రాజకీయ సంస్కృతికి అద్దం పడుతోందని మండిపడ్డారు. వైసీపీ సీనియర్ నాయకులే రాజకీయాల్లో హుందాతనం పాటించాలని సూచిస్తున్నా, అంబటి రాంబాబు మాత్రం ప్రతి రోజూ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా, అభివృద్ధి పనులపై చర్చించకుండా వ్యక్తిగత దాడులతో కాలం గడపడం వైసీపీ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలకు దిగడం వైసీపీ నాయకుల అసహనానికి నిదర్శనమని అన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే, వైసీపీ మాత్రం విద్వేషాన్ని, విష ప్రచారాన్ని ఎంచుకుందని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన బాధ్యతను వైసీపీ పూర్తిగా విస్మరించిందన్నారు.



## కేంద్ర మంత్రి పెమ్మసానిపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్ట్ 1 ( ప్రభాత వార్త ) : కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై మాజీ మంత్రి అంబటి రాంబాబు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర ఖండించారు. ఒక కేంద్ర మంత్రిపై వ్యక్తిగత దూషణలకు వెళ్ళడం సరికాదని వ్యాఖ్యానించారు. గుంటూరులోని తన కార్యాలయంలో కోవెలమూడి రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ అంబటి రాంబాబు మాటలను సొంత పార్టీ నేతలే సమర్థించడం లేదని విమర్శించారు. రాజకీయాల్లో పెమ్మసాని చంద్రశేఖర్ కి ఒక చరిత్ర ఉందన్నారు. అత్యధిక మెజారిటీతో గెలవడం తోపాటు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. 16 నెలలు జైలులో ఉన్నా జగన్ కు ఇంకా జ్ఞానోదయం కలగలేదన్నారు. ఇప్పటికైనా అంబటి రాంబాబు తన పంథా మార్చుకొని రాజకీయంగా మాత్రమే విమర్శలు చేయాలని లేని పక్షంలో తగిన విధంగా నష్టం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.



## లీకుల మరమ్మతుల కోసం రెండు రోజులు తాగునీటి సరఫరా నిలిపివేత

నరసరావుపేట టౌన్ , ఆగస్టు 1 ప్రభాతవార్త : పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీటి ప్రధాన పైప్‌లైన్‌కు లీకులు ఏర్పడిన నేపథ్యంలో వాటి మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు పురపాలక సంఘం కమిషనర్ రమ్య కీర్తన శనివారం తెలిపారు. పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకులను శాశ్వతంగా అరికట్టేందుకు ప్రత్యేక మరమ్మతు పనులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 3 నుంచి ఆగస్టు 4 ఉదయం వరకు పట్టణంలో నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. పైప్‌లైన్ మరమ్మతు పనులు కై తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతుందని తెలిపారు. ప్రజలు తాగునీటిని నిల్వ చేసుకుని సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే యథావిధిగా నీటి సరఫరా పునరుద్ధరిస్తామని పురపాలక సంఘం అధికారులు వెల్లడించారు.

## నార్నెపాడులో '2ఏళ్ల నమ్మకం.. సంక్షేమం అభివృద్ధి' కార్యక్రమం

సత్తెనపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: ముప్పాళ్ల మండలం నార్నెపాడు గ్రామం నందు జరిగిన 2ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ . కూటమి నాయకులు కార్యకర్తలు,నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. విద్యార్థి విద్యార్థినీలను తల్లికి వందనం పథకం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారుఅధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించాం .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా , నియోజకవర్గ, మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి

సత్తెనపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గంలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్‌ను శాసన సభ్యులు కన్నా కోరారు. నకరికల్లు మండలంలోని కుంకలగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కనుమూరి బాజీ చౌదరి ఇంట్లో గ్రామాల అభివృద్ధిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సి ఎస్ ఆర్ తోపాటు స్వచ్ఛంద సంస్థలు గ్రామాల అభివృద్ధికి ముందుకు వస్తే వారికి పూర్తి తోడ్పాటు అందించాలన్నారు. గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరైన నిధులు సద్వినియోగం కావాలన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కన్నా ఆదేశించారు



## నూతన వ్యాపార ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

సత్తెనపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: ముప్పాళ్ల మండలం గోళ్ళపాడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు. కన్నా , మరియు నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు ,జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు



## ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గం లో ఉదయాన్నే ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఉదయాన్నేత అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపరి పాలన అందిస్తున్నామని పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా , నియోజకవర్గ, మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భోగాపురం విమానాశ్రయం ప్రారంభంపై టీఎన్ఎస్ఎఫ్ హర్షం

సత్తెనపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం పట్ల సత్తెనపల్లి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లపల్లి వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఈ విమానాశ్రయం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు గారి పేరును అంతర్జాతీయ విమానాశ్రయానికి నామకరణం చేయడం ప్రతి తెలుగువాడికి గర్వకారణమని అన్నారు. ప్రాజెక్టును దేశానికి అంకితం చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, రాష్ట్ర అభివృద్ధికి దూరదృష్టితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కి సత్తెనపల్లి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ తరఫున హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లపల్లి వీరాంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి షారోన్ కుమార్, రెహమాన్, అంకమ్మరావు, ఇశ్రాయేలు, వేణు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లు పంపిణీ చేసిన కూటమి నేతలు

సత్తెనపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని 20 వ వార్డులో శనివారం ఎన్. టి. ఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమం పలువురు కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



## ఫించన్లు సక్రమంగా పంపిణీ చేయండి...ప్రజల మన్ననలు పొందండి

కొల్లిపర, అగష్టు 1 ప్రభాతవార్త: అధికారులు గ్రామాల్లో ఫించన్‌దారులకు సక్రమంగా ఫించన్‌లు పంపిణీ చేసి...ప్రజల మన్ననలు పొందాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెం, కొల్లిపర, దావులూరు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఫించన్లదారుల ఇంటింటికీ వెళ్ళి సక్రమంగా పించన్ అందుతుందా..పించన్‌లు పంపిణీ చేసేవారు సక్రమంగా ఇస్తున్నారా..ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అంటూ ఆరాతీసారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 95 శాతం పించన్ల పంపిణీ చేయటం జరిగిందని చెబుతూ శనివారనం ఫించన్ల తీసుకోనివారు ఆందోళన చెందవద్దని ఆదివారం సెలవు కాబట్టి సోమవారం గ్రామాల్లో సచివాలయ సిబ్బంది వచ్చి పంపిణీ చేస్తారన్నారు. ఫించన్ల పంపిణీ ప్రక్రియను తగిన సమయంలో పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశించటం జరిగిందని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు..



## మెరుగైన విద్యనందిస్తూ..విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి

కొల్లిపర, అగష్టు 1 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ..విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఎంఈవో ఝాన్సీలత పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చివలూరు ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ నిర్వహించి రికార్డులు..హాజరు పట్టీలు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు.



## గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి**

కొల్లిపర, అగష్టు 1 ప్రభాతవార్త: గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లభాపురంలో టీడీపీ నాయకులతో కలసి ఆయన ఇంటింటికీ తిరిగి పెన్షన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పేదల సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల సంతోషం కోసం సూపర్‌సిక్స్‌లో ఉన్న పథకాలన్నీ అమలు చేసి పేదల కళ్ళల్లో వెలుగులు నింపారన్నారు. వృద్ధాప్యంలో పేదప్రజలను ఆదుకోవటం కోసం రూ.2 నుండి రూ.4 వరకు పెన్షన్‌ను పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు బొట్టా శ్రీరాములురెడ్డి, నాయకులు దున్నా అరుణారావు, వల్లభాపురం జయరావు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ

నరసరావుపేట టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త : స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్ లో శనివారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణములోని వివిధ వార్డులలో ఉన్న 45 అపార్ట్మెంట్లలో నివసిస్తున్న కుటుంబాల వారికి అవసరాల నిమిత్తం 45 వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కే. బాలకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్య, వైద్య, రంగాలతో పాటు సమాజసేవలో రోటరీ క్లబ్ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న, పేద ప్రజలకు ఉపాధికి కావాల్సిన మౌలిక వస్తువులు అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పోటు అచ్యుత్, సెక్రెటరీ ఓగురి సైదయ్య, పి.డి.జి.తాళ్ళ రాజాశేఖర్ రెడ్డి, రాయల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్ష కార్యదర్శులు షేక్ కరీం మొహిద్దీన్, భవనం మునీందర్ రెడ్డి, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ ఎస్.కె.జిలానీ మాలిక్, పాశం కృష్ణ రావు, మామిడి సుబ్బారావు, జమ్ముల రాధా కృష్ణ, ప్రభాకర్ రావు, వేమా వెంకటేశ్వరావు, గడ్డం పురుషోత్తం రాజా, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, మురారి శెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



2MN 8 PG-GNT_2MN 8 PG-GNT.qxd 01-08-2026 PM 11:31 Page 1



## ఎంఈఓ 2 గా బాధ్యతలు చేపట్టిన కె.వి రమణ

పెదకూరపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త: మండల విద్యాశాఖ అధికారి2 గా పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకట రమణ విధులలో చేరారు. మండల విద్యాశాఖ అధికారి1 ప్రసాదరావు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.వి.రమణని అభినందిస్తూ



శుభాకాంక్షలు తెలిపారు.జి.ప.ఉ పాఠశాల 75 తాళ్లూరు ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి జి.ప.ఉ పాఠశాల గారపాడు ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరావు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి2 గా నియమితులైన కె.వి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో ఈ పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి ॥ బాధ్యతలను నియమించడం మరింత బాధ్యత పెంచిందని, విద్యా శాఖలో తన వంతు కృషి చేసే అవకాశం భగవంతుడు కల్పించాడని రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో తన సహోద్యోగులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు,ఎంఆర్సి సిబ్బంది ఎంఈఓ కి శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లిపాలు శిశువుకు ఆరోగ్యకరం

పెదకూరపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త: క్రోసూరు ప్రాజెక్టు పెదకూరపాడు సెక్టార్ పెదకూరపాడు 4వ సెంటర్ నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఎస్ వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు మొదటి టీకా అని తెలిపినారు తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం,ముర్రుపాలు ఇవ్వడం వల్ల తల్లికి బిడ్డకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అని తెలిపినారు ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ షేక్ ఇమాంబి, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



## నూతన డిఎంహెచ్ఓకు శుభాకాంక్షలు తెలిపిన ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం

క్రోసూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: పల్నాడు జిల్లాకు డిఎంహెచ్వో గా పనిచేసి రిటైర్డ్ అయిన బి రవి స్థానంలో నూతన డిఎంహెచ్వో గా బాపట్ల జిల్లా వ్యాధి నిరోధక టీకా ల అధికారి గా పనిచేసిన డాక్టర్ రత్న మన్మోహన్ పల్నాడు జిల్లా డిఎంహెచ్వో గా ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నూతన డిఎంహెచ్వో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్ ను ఏపీ పల్నాడు జిల్లా శాఖ ఆరోగ్య విస్తరణ



అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు శిఖా శాంసన్, ప్రకాశం జిల్లా ఎం పి హెచ్ ఈ ఓ సంఘం నాయకుడు భూపాల్ రెడ్డి తదితరులు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డిఎంహెచ్ఓ డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్ ను నరసరావుపేట లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ శిఖా శాంసన్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ అనే పవిత్రమైన బాధ్యతను జీవిత లక్ష్యంగా స్వీకరించి వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో అనుభవం ఉన్న చుక్కా రత్న మన్మోహన్ పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు గుర్తింపు తీసుకుని వస్తారని ఆశించారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా

ముప్పాళ్ళ ఆగస్టు 1 ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం గొళ్లపాడులో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఇంటింటికీ తిరిగి పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు అందించాలి..,

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 1, ప్రభాతవార్త : శిశువు జన్మించిన వెంటనే తల్లి ముర్రు పాలు అందించాలని ఐసిడిఎస్ వట్టిచెరుకూరు సెక్టార్ సూపర్వైజర్ చిన్నమ్మాయి పేర్కొన్నారు. మండలంలోని మేజర్ పంచాయితీ గ్రామం ముట్లూరు, బాబు జగజ్జీవన్ రామ్ కాలనీలోని (డిడబ్ల్యూ1) ఇందిర అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ చిన్నమ్మాయి పాల్గొని మాట్లాడుతూ..అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి నుండి వచ్చే ముర్రుపాలు అందిస్తే ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని చెప్పారు. అంతేకాకుండా పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు,



బరువు తగ్గ ఎత్తు ఎదుగుతారని వివరించారు. తల్లి ముర్రుపాలు శిశువు తొలి రక్షణ కవచమని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలే శిశువుకు సరిపోతాయని, తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, విరోచనాలు, న్యూమోనియా వంటి ఇన్ఫెక్షన్ల నుంచి తగ్గుతాయని, ఎదుగుదల మరియు శారీరక వికాసానికి తల్లిపాలు బిడ్డకు సులభంగా జీర్ణమవుతాయని శిశువు కలిగే ప్రయోజనాల గురించి తల్లులు, గర్భవతులకు వివరించారు. తల్లి శిశువుకు పాలు ఇవ్వడం వల్ల ప్రసవానంతరం త్వరగా కోలుకుంటుందని, రక్తస్రావం తగ్గుతుందని, తల్లి, శిశువుల మధ్య అనుబంధం, ప్రేమానురాగాలు బలపడతాయని, కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో తల్లిపాలు సహాయపడతాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ఈనెల 7వ తేదీ వరకు అన్ని అంగనవాడి కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వి.ఇందిర, ఆయా ఏ.సంపూర్ణ, ఏఎన్ఎం నర్సులు, ఆశా వర్కర్లు, తల్లులు, గర్భవతులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

అచ్చంపేట ఆగస్టు 1 (ప్రభాతవార్త): అచ్చంపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రపంచ తల్లిపాల



వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ స్వర్ణ బాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఎన్ఎం వీరమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి దుర్గా ప్రసన్న, సూపర్వైజర్ ఎన్. మాణిక్యమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల వల్ల శిశువుకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం 0–5 సంవత్సరాల చిన్నారులకు వెల్ బేబీ షో నిర్వహించి, వారి బరువు, ఎత్తు, ఎదుగుదలను పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు నూతన యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.

## ఇంటర్ కాలేజియేట్ స్టార్టప్ ఈవెంట్‌లో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థినులకు అభినందన

మంగళగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఇంటర్ కాలేజియేట్ స్టార్టప్ ఈవెంట్ కార్యక్రమంలో చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ నిర్వహించిన స్టార్టప్ పోటీల్లో"ఆరోగ్య రంగంలో సైబర్ ముప్పు సమాచార (సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్) భాగస్వామ్యం కోసం బ్లాక్‌చెయిన్ ఆధారిత వ్యవస్థ" అనే వినూత్న ప్రాజెక్టును ప్రదర్శించి తృతీయ బహుమతి సాధించిన రెండవ సంవత్సరం బి.ఫార్మసీ విద్యార్థినులు ఎ. భువనేశ్వరి, ఎ. గాయత్రిలకు బయోఫోర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాయోజకత్వంలో



రూ.10,000 నగదు బహుమతిని చలపతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. నాదెండ్ల రామారావు అందజేశారు. ఈ సందర్భంగా సిస్టర్ నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా. బి. సాముల రెడ్డి విజేతలను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయానికి విద్యార్థినులకు డా. షేక్ ఫైజాన్ అలీ, ఎస్. స్వాతి అందించిన మార్గదర్శకత్వం విశేషంగా దోహదపడింది. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, స్టార్టప్ స్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేసిన డా. యు. స్పందన, ఎం. శాంతిలను అభినందించారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నిజాంపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్తః ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య, వికలాంగ, వితంతు తదితర పెన్షన్లు పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో, గ్రామాలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల



పంపిణీని పరిశీలించి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారులు ఒకటవ తారీఖు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటారని తెలిపారు. పెన్షన్ అందిస్తేనే వారికి ఆ నెల భుక్తి లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నదన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో కూటమి నాయకులు, కార్యకర్తలు పింఛన్ల పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాంప్రసాద్, ఖాదర్‌బాబు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు మృతి పాత్రికేయరంగానికి తీరని లోటు

అమరావతి, ఆగస్టు 1, ప్రభాతవార్తః సీనియర్ పాత్రికేయులు ఎండ్లూరి శ్రీనివాసరావు ఆకస్మిక మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు అని అమరావతి మండల ఏపీయూ డబ్ల్యూ జె యూనియన్ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో అనేక



దినపత్రికల్లో విలేకరిగా, రీజనల్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తూ విలేకరులను ప్రోత్సహిస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పాత్రికేయ రంగంలో మంచి పేరు సాధించుకున్న శ్రీనివాసరావు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం తీవ్ర విషాదకరమని ఆయన మరణం ఎంతోమంది పాత్రికేయులు హృదయాలను కలచివేసిందని అన్నారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అమరావతి పాత్రికేయ రంగం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు. అమరావతి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, అందే నాగేశ్వరావు, వాకా ప్రవీణ్ కుమార్, పరగటి రాజు,కోట అనిల్, గూడూరి ప్రసాద్, బైరా పట్నం రామకృష్ణ క్రోసూరుకాశీ రావు, పెండ్యాల శ్రీనివాసరావు తదితరులు శ్రీనివాసరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## కాకుమాను మండల ఎంపీడీవోగా వీరస్వామి బాధ్యతల స్వీకరణ

కాకుమాను ఆగస్టు 1, ప్రభాతవార్త: కాకుమాను మండల ఎంపీడీవోగా జి. వీరస్వామి శనివారం బాధ్యతలుస్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మరియు ప్రభుత్వ లక్ష్యాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా ప్రతినిత్యం కృషి చేస్తాను. ప్రజలకు మరింత చేరువగా ఉండి, పారదర్శకంగా సేవలు అందిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు సేవ చేయడానికి ఫౌండేషన్ ఎల్లప్పుడు కృషి చేస్తుంది

చెరుకుపల్లి ,ఆగస్టు 1, ప్రభాతవార్త : పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బాదావత్ ఫౌండేషన్




ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుందని ఫౌండేషన్ నిర్వాహకులు భాదావత్ సాంబయ్య నాయక్ అన్నారు. బాదావత్ ప్రదీప్ సాగర్ ఎనిమిదో వర్ధంతి సందర్భంగా శనివారం గుల్లపల్లి ,చెరుకుపల్లి గ్రామాల్లోని హెచ్ ఈ పాఠశాలల్లో 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత తిని భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సమస్త సభ్యులు అమర్ సింగ్, బాదావత్ నా ర్యాలీ భాయి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి : డిప్యూటీ తాసిల్దార్ కోటా సురేష్ కుమార్

చెరుకుపల్లి ,ఆగస్టు 1 ,ప్రభాతవార్త : ఆగస్టు ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి తల్లిపాలస్వామి ఘనంగా నిర్వహించాలని తాసిల్దార్ సురేష్ కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలు పై శనివారం కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పుట్టిన శిశువుకు కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలను అందించడం ఎంతో శ్రేష్టమని, తల్లిపాల వల్ల శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది అన్నారు. అదేవిధంగా శిశువుల ఎదుగుదలకు తల్లిపాలు శ్రేష్టమన్నారు. ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రంలో సంబంధిత శాఖల అధికారులు , సిబ్బంది సమన్వయంతో విధిగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ నాయక్, సిడిపిఓ అనసూయ, హెల్త్ సూపర్వైజర్లు రాజకుమారి, శ్రీనివాసరావు ,అంగన్వాడి కార్యకర్తలు ,వైద్య సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 1, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గుంటూరు ఆరవకోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ బాషా, పిడిజే కోర్టు జడ్జి రాజశేఖర్, డిఎల్ఎస్ఏ కోర్టు జడ్జి సయ్యద్ జియావుద్దీన్ పేర్కొన్నారు. మండలంలోని కొర్నెపాడు గ్రామంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జడ్జీలు పాల్గొని మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న మోసాలు, దౌర్జన్యాలపై రాజ్యాంగం, కోర్టులు చట్టాలు చేశాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నేరాలకు దూరంగా ఉండాలని, సమస్య వచ్చినప్పుడు వెంటనే స్థానిక



పోలీస్ స్టేషన్లో గాని, న్యాయ స్థానంలో గాని ఫిర్యాదు చేసి న్యాయ సహాయాన్ని పొందవచ్చన్నారు. చట్టంపై అవగాహన కలిగి ఉండడం వల్ల మన హక్కులను అది కాపాడుతుందన్నారు. తప్పుల నుండి రక్షణ ఇస్తుందని మరియు సమాజంలో భద్రత పెంచుతుందని వివరించారు. అందువలన చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. పుట్టుక నుంచి మరణం వరకు చట్టాలు కలిగి ఉన్నాయన్నారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరు గౌరవం కలిగి ఉండాలని, విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి కేసుల బారిన పడవద్దని సూచించారు. మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటి గురించి తెలుసుకోవాలన్నారు. ఆకతాయిలు ఎవరైనా మహిళలను, బాలికలను వేధిస్తే పోలీసులకు తెలియజేయాలని పేర్కొన్నారు. అలాగే సమాచార హక్కు చట్టం, బాల నేరాలు, డ్రగ్స్, మహిళా చట్టాల గురించి గ్రామస్తులకు అవగాహన కలిగించారు. చట్టం గురించి తెలుసుకుంటే మనోధైర్యం కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో సీఐ బాలకృష్ణ, పీపీలు, న్యాయవాదులు, స్థానిక పోలీసులు, గ్రామస్తులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్ కే పరిమితం కాదు..

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 1, ప్రభాతవార్త: సైబర్ సెక్యూరిటీ అనేది కేవలం ఎథికల్ హ్యాకింగ్ కే పరిమితం కాదని ప్రముఖ సైబర్ సెక్యూరిటీ పరిశ్రమ నిపుణులు రూపేష్ మిట్టల్ పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సైబర్ సెక్యూరిటీ పై ఈసీఈ విభాగం నాలుగో సంవత్సరం విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైబర్ సెక్యూరిటీ పరిశ్రమ నిపుణుడు రూపేష్ మిట్టల్ హాజరై మాట్లాడుతూ..నేటి సమాజంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగం, కృత్రిమ మేధస్సు ప్రభావం, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలు మరియు పరిశ్రమ కోరుకునే నైపుణ్యాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటీ అనేది కేవలం ఎథికల్ హ్యాకింగ్‌కే పరిమితం కాదని, నేటి ప్రపంచంలో సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్, క్లౌడ్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెంజిక్స్, థ్రెట్ ఇంటలిజెన్స్, గవర్నన్స్, రిస్క్ కంప్లెయిన్స్ (జిఆర్సి), ఇన్సిడెంట్ రెస్పాన్స్ వంటి అనేక రంగాల్లో విస్తృతమైన కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ సెమినార్‌లో ప్రధానంగా సైబర్ సెక్యూరిటీ భవిష్యత్ దేశీయ మరియు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు పరిశ్రమలో అత్యధిక డిమాండ్ ఉన్న నైపుణ్యాలు ప్రాజెక్టులు మరియు హ్యాండ్స్ ఆన్ ల్యాబ్స్ ప్రాముఖ్యత పరిశ్రమకు సిద్ధమయ్యే సమర్థవంతమైన వ్యూహాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ పి. బాబు, ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ ఎన్. ఆదినారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు తీసివేయని పక్షంలో ఆందోళన

క్రోసూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్ట్ షాపులను ఆపాలని గ్రామ ప్రజలు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ క్రోసూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తులసి కి శనివారం రోజు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో సుమారు 10 అక్రమ మద్యం బెల్టు షాపుల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సమస్యపై వంద రోజులు 100 గ్రాములు



కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని బెల్ట్ షాపులు ఆపటానికి చర్యలు తీసుకుంటామని హామీ కూడా ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు. అయినప్పటికీ అక్రమ మద్యం బెల్ట్ షాపులు అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. మద్యం అందుబాటులో ఉండటం వలన మద్యం తాగే చేసే వారి సంఖ్య తీవ్రంగా పెరిగి వెసనపర్ల సంఖ్య బాగా పెరిగే ప్రమాదం ఉందని బెల్ట్ అందుబాటులో లేకపోవడం వలన కొంతమంది అయినా తరచూ మద్యపానం చేయటం తగ్గే అవకాశం ఉందని వారు తెలిపారు. అందుబాటులో ఉండటం వలన బెల్ట్ షాపుల నిర్వాహకులు వెసనపర్ల ద్వారా కుటుంబాల్లో ఉన్న సెల్ ఫోన్లు , గ్యాస్ సిలిండర్లు , బియ్యము , ఆయిల్ ప్యాకెట్లు తదితర కుటుంబంలో వాడుకునే వస్తువులు కూడా అక్రమంగా మద్యం బెల్ట్ షాపులు వాళ్ళు తాకట్టు పెట్టుకోవడంతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, కుటుంబాలు చిన్నాభిన్నం కూడా అవుతున్నాయని ఆవేదనను వెలిబుచ్చారు. కుటుంబాలను ఆర్థికంగా నష్టం చేస్తున్న అందుబాటులో మధ్యాహ్నం అందిస్తున్న బెల్ట్ షాపులను గ్రామంలో లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ క్రోసూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తులసి మాట్లాడుతూ ఊటుకూరు గ్రామంలో బెల్టు షాపులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ఈ అక్రమ మద్యం బెల్టు షాపుల వల్ల గ్రామంలో ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారని అధికారులు ఇచ్చిన హామీని అమలుపరుస్తారని ఆశిస్తున్నామని లేకపోతే ఆగస్టు 15 తేదీ రోజు ప్రజలందరితో కలిసి వచ్చి బెల్టు షాపులు ఆపే వరకు ఇక్కడే ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా వేదిక నాయకులు, ప్రజలు, బోడెపుడి ప్రతాప్, బి. రోశయ్య, పెరుమాళ్ళపల్లి , నాగరాజు జెర్రిపోతు లోకేష్ ,గంజి మాల మేరీ, గంజిమాల వెంకాయమ్మ,గంజిమాల చినమ్మయి తదితరులు పాల్గొన్నారు.

## శిశిరం..చలనచిత్రం పాట విడుదల

తెనాలి, ఆగస్టు 1 , ప్రభాతవార్త: తెనాలి పట్టణానికి చెందిన దర్శకుడు కనపర్తి రత్నాకర్ దర్శకత్వం వహిస్తున్న శిశిరం చిత్రం లోని రెండవ పాటను కాటూరి ఆర్ట్ గ్యాలరీ అధినేత ప్రముఖ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు రిలీజ్ చేశారు. స్థానిక సత్యాస్ హోటల్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం శిశిరం చిత్ర ఫుల్ వీడియో సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిధులుగా పాల్గొన్న శిల్పి



కాటూరి వెంకటేశ్వరరావు, ఆంధ్రా ప్యారిస్ సినిమాస్ అధినేత, రోటరీ క్లబ్ ప్రముఖులు ఈదర వెంకట పూర్ణచంద్ లు వీడియో సాంగ్, డిజిటల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా నిర్వహించిన సమావేశంలో చిత్ర దర్శకుడు రత్నాకర్ మాట్లాడుతూ, కళల కణాచి గా పిలువబడుతున్న తెనాలి పట్టణానికి కాటూరి ఆర్ట్ గ్యాలరీ ఒక వరం అని కొనియాడారు. ప్రస్తుతం ఆర్ట్ గ్యాలరీ గా ఉన్న ఈ ప్రదేశం తమ శిశిరం చిత్రం ద్వారా పెద్ద షూటింగ్ లొకేషన్ గా గుర్తించబడుతుందని అన్నారు. పూర్తి పాటను ఆర్ట్ గ్యాలరీ లో చిత్రీకరణకు సహకారం అందించిన కాటూరి శిల్పులకు, సహ నిర్మాతలు అమిరినేని వెంకట్, సాదు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ మూకిరి, చిత్ర నటీ నటులులకు, సాంకేతిక నిపుణులకు, ఆదిత్య మ్యూజిక్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ శిశిరం చిత్రం కు దర్శకత్వం వహిస్తున్న రత్నాకర్ ఊపిరే వెలుతురవ్వాలి, వేకువే నీవు కావాలి అనే పాటకు అద్భుతమైన సాహిత్యం అందించారన్నారు. సహజకవి అయినాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ బాలల చిత్రాల నిర్మాణాలు జరగడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో లాభాపేక్ష లేకుండా శిశిరం చిత్రం నిర్మిస్తున్న నిర్మాతలకు అభినందనలు తెలిపారు. వెంకట పూర్ణచంద్ చిత్రం విజయవంత కావాలని ఆకాంక్షించారు. చిత్ర యూనిట్ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు ను ఘనంగాసత్కరించారు. కార్యక్రమంలో కాటూరి రవిచంద్ర, బెల్లంకొండ వెంకట్, కనపర్తి మధుకర్, ఎస్.ఎస్.వి శేఖర్, కొరియాగ్రాఫర్ అమ్మ సుధీర్, అశోక్, వసంత యామిని, తులసి, అంబటి శ్యామ్ సాగర్, అచ్యుత సాంబశివరావు, మేకల సుబ్బారావు, అత్తోట సంజయ్, మోతుకూరు నాగ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డెల్టా రైతాంగాన్ని ఆదుకోండి: ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన అఖిలపక్ష నాయకులు.

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 1(ప్రభాతవార్త): కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని పంటలకు, తగినంత సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని,కృష్ణా పశ్చిమ డెల్టా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు శనివారం ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. కృష్ణ పశ్చిమ డెల్టా పరిధిలోని తెనాలి డివిజన్ లోని రైతులు వరి నాట్లు ముమ్మరంగా ప్రారంభించారని,ఇప్పటికే కొందరు రైతులు వేద పద్ధతి ద్వారా పంటలు వేశారని, కావున పశ్చిమ డెల్టా కాలువల్లో తగినంత సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ ఇరిగేషన్ ఈఈ ఎస్.సుధాకర్ కి వినతి పత్రం అందజేశారు. రైతులు ఖరీఫ్ సీజన్లో వరి పంట బదులు ఇతర పంటలపై దృష్టి పెట్టాలని గుంటూరు జిల్లా కలెక్టర్ వ్యాఖ్యానించటం పై అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నూటికి ఎనభైశాతం మంది రైతులు ఇప్పటికే వరి నాట్లు



వేశారని ఇప్పుడు పంటకి నీరు అవసరమైన సమయంలో జిల్లా కలెక్టర్ ఇలాంటి ప్రకటనలు చేయటం బాధ్యతారాహిత్యం అన్నారు. ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ, కృష్ణ గుంటూరు జిల్లాల పరిధిలోని తూర్పు పశ్చిమ డెల్టా ప్రాంత రైతాంగానికి ప్రకాశం బ్యారేజ్ కట్టకముందే శ్రీశైలం ఎగువ నీటిలో 180 టీఎంసీల నీరు వాడుకునే హక్కు ఉందని, పులిచింతల ప్రాజెక్టు కేవలం డెల్టా రైతాంగానికి సాగునీటి కోసమే నిర్మించామని ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారని అలాగే పట్టిసీమ ద్వారా గోదావరి నికర జలాలను కృష్ణ డెల్టా కి తరలిస్తామని ప్రకటనలు చేశారని దానికి అనుగుణంగానే నీటిని విడుదల చేయాలని అన్ని పార్టీల నుండి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నామన్నారు. అయితే కొందరు అధికారులు అవగాహన రాహిత్యంతో ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వకుండా డెల్టా ప్రాంతంలో పది శాతమే వరి నాట్లు జరిగాయని తెలియజేయటం బాధాకరమన్నారు. సిపిఎం నాయకులు బాబు ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ప్రకటనతో రైతులు రైతు కూలీలు కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతారని, డెల్టా ప్రాంతమంతా వరి ఆధారిత పంటలు పండే ప్రాంతమని ఎక్కడ మరొక పంట పండదని అధికారులు తెలుసుకోవాలన్నారు. ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వానికి సరైన నివేదికలు ఇవ్వకుండా, కేవలం తాగునీటికి నీరు విడుదల చేస్తామని సాగునీటికి విడుదల చేయలేమని చెప్పటం వారికి తగదన్నారు. తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు ఈదర పూర్ణచంద్ మాట్లాడుతూ, రైతులందరూ వరి నాట్లు వేసుకుని కలుపు తీసే పరిస్థితుల్లో ఉంటే జిల్లా కలెక్టర్ వరి పంట బదులు పంటలు వేసుకోండి అని రైతులకి సలహాలు ఇవ్వటం చాలా బాధాకరమని పులిచింతలకు శ్రీశైలానికి గోదావరికి వస్తున్న వరద నీరు ఎటు పోతుందని, రైతులకు వేరే పంటలు వేసుకోండని సలహాలు ఇస్తున్న అధికారులు,వాళ్లకు ఎరువులు విత్తనాలు ఎందుకు ఇచ్చారని,ఫోన్లలో యాప్ లను డౌన్లోడ్ చేసుకుని ఎరువులు తీసుకోండని రైతులను ఎందుకు ప్రోత్సహించారని, పూర్ణచంద్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెనాలి డివిజన్ ప్రాంతంలోని తెనాలి,వేమూరు మండలాల నుండి పెద్ద ఎత్తున రైతులు,అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్1(ప్రభాతవార్త): రెయిన్ బో ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్,క్రాఫ్ట్ వస్తువుల తయారీ,మోడలింగ్, కేశలంకరణ,లాంటి వివిధ అంశాలపై రెండు రోజుల ఉచిత శిక్షణ తరగతులను రెయిన్ బో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ డీ.జీవనలత ఆధ్వర్యంలో,




పట్టణంలోని ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ప్రారంభించారు. ఈ రెండు రోజుల శిక్షణ శిబిరంలో సుమారు 50 మంది మహిళలకు టైలరింగ్ మరియు పేపర్ తో వివిధ కళాకృతులు తయారీ,వ్యర్థ వస్తువులతో వివిధ కళాకృతులు తయారీ లాంటి అంశాలపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు డాక్టర్ జీవనలత మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి తమకు ఖాళీ సమయాన్ని కేటాయించి,ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వివిధ రకాలైన చేతివృత్తులను నేర్పించి వారికి భరోసా కల్పించటమే మా రెయిన్ బో ట్రస్ట్ యొక్క ఉద్దేశమని, భవిష్యత్తులో మహిళలు తమ కాళ్ళపై తమ నిలబడే విధంగా వారికి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. రెండు రోజుల ఈ శిక్షణ శిబిరంలో మొదటిరోజు మహిళలకు ఇళ్లల్లో ఉపయోగించని వస్తువులను ఏ విధంగా కళాకృతులుగా మార్చవచ్చునో తెలియజేశామని అలాగే పేపర్ తో వివిధ రకాల ఆకృతులు తయారు చేయడం గురించి మహిళలకు వివరించామన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని తెనాలి పట్టణం మరియు పరిసర ప్రాంత మహిళలు ఉపయోగించుకోవాలన్నారు

2MN 7PG-GNT_2MN 7PG-GNT.qxd 01-08-2026 PM 11:30 Page 1



## సత్యం-జ్ఞానం-న్యాయం కోసం నిరంతరం అన్వేషణ అవసరం

**-అటార్నీ జనరల్ డాక్టర్ ఆర్.వెంకటరమణి -వేడుకగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం**

**-2599మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం -63మంది విద్యార్థులకు బంగారు పతకాలు**

**-ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు**

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: సత్యం, జ్ఞానం, న్యాయం కోసం నిరంతర అన్వేషణ చేసే వేదికలుగా విశ్వవిద్యాలయాలు నిలవాలని భారత అటార్నీ జనరల్ డాక్టర్ ఆర్.వెంకటరమణి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 14వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అటార్నీ జనరల్ డాక్టర్ ఆర్.వెంకటరమణి మాట్లాడుతూ స్నాతకోత్సవం విద్యార్థుల జీవితంలో కొత్త దశకు నాంది పలికే ప్రత్యేక సందర్భమన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థులపై చేసిన పెట్టుబడిని కృతజ్ఞతతో గుర్తించి, సమాజానికి ఉపయోగపడే విధంగా జ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. జ్ఞానం కేవలం సమాచార సమాహారం కాదని, సత్యాన్ని అన్వేషించే ప్రక్రియ అని వివరించారు. శాస్త్రీయ దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, విచారణా స్ఫూర్తి, సంస్కరణ భావం ప్రతి విద్యార్థిలో పెంపొందాలని ఆకాంక్షించారు. సాంకేతిక పరిజ్ఞానం అపార అవకాశాలను అందిస్తున్నప్పటికీ, అదే సమయంలో




వాస్తవాలను వక్రీకరించే ప్రమాదాన్ని కూడా తెచ్చిందన్నారు. సమాచారాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించే సామర్థ్యం యువతకు అత్యవసరమన్నారు. జ్ఞానం, సత్యం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతల సమన్వయంతోనే వ్యక్తిగత విజయంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. జీవితానికి అర్థం కనుగొనే స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొంటూ, సరైనదానిపై నిలబడే ధైర్యం, పరిపూర్ణత కోసం నిరంతరం కృషి, సమాజం పట్ల బాధ్యతాయుత దృక్పథం ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని డాక్టర్ వెంకటరమణి పిలుపునిచ్చారు.

**ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు:**

14వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాదులోని నాట్కో ఫార్మా సిఈవో రాజీవ్ నన్నపనేని, గ్రీన్‌కో ఫౌండర్, ప్రెసిడెంట్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ కొల్లి, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మలకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేసింది.

**2599మందికి డిగ్రీలు: వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్**

14వ స్నాతకోత్సవం సందర్భంగా మొత్తం 2599మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. వీటితోపాటు 63(అకడమిక్ గోల్డ్ మెడల్స్-32, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డులు-20, ఛైర్మన్ గోల్డ్ మెండల్-1, లావు వెంకటేశ్వర్లు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, ఆలపాటి రవీంద్రనాథ్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్స్-3, బెస్ట్ లీడర్-1, బెస్ట్ ఎన్‌సీసీ క్యాడెట్-1, మేజర్ తీగవరపు శ్రీతేజ భరద్వాజ్ మెమోరియల్ అవార్డు-1, బెస్ట్ ఎన్ఎస్ఎస్-సోషల్ ఎంగేజ్‌మెంట్ వాలంటీర్-1, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ ఫ్రమ్ హాస్టల్స్-2, ఎగ్జంప్లరీ స్టూడెంట్ అవార్డు మెడల్-1 విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు.

**సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు చేయాలి:**

పరిశోధనలు, ఆవిష్కరణలు కేవలం వ్యాపార కోణంలోనే కాకుండా సమాజానికి మేలు చేసేలా ఉండాలని నాట్కో ఫార్మా సీఈవో రాజీవ్ నన్నపనేని అన్నారు. ఆరోగ్య రక్షణ రంగానికి సాంకేతికత తోడైతే మరిన్ని అద్భుతాలు సాధించవచ్చన్నారు. యువత నిరంతరం పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు.విద్యార్థులు సాధించిన మార్కులు, రాసిన పరీక్షలు కేవలం ప్రాథమిక జ్ఞానాన్ని అందించే మార్గాలు మాత్రమేనన్నారు. అవి మాత్రమే భవిష్యత్తును నిర్ణయించలేవని స్పష్టం చేశారు. డిగ్రీ పట్టా అందుకున్న నాటి నుంచే నిజమైన జీవిత పాఠాలు, సరికొత్త అభ్యాసం మొదలవుతాయన్నారు. నిరంతరం నేర్చుకునే తత్వమే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు.

**శక్తి పరివర్తనలో భారత్ ప్రపంచానికే నాయకత్వం వహిస్తుంది:**

గ్లోబల్ ఎనర్జీ ట్రాన్సిషన్(శక్తి పరివర్తన)ప్రక్రియలో భారతదేశం కేవలం భాగస్వామిగా మాత్రమే కాకుండా, ప్రపంచానికే నాయకత్వం వహించే స్థాయికి చేరుకుందని గ్రీన్‌కో వ్యవస్థాపకులు డైరెక్టర్ మహేష్ కొల్లి స్పష్టం చేశారు. పర్యావరణహిత స్వచ్ఛ ఇంధనం, నిరంతర శక్తి నిల్వ దిశగా సాగుతున్న ఈ ప్రయాణంలో స్పష్టమైన విజన్, సరికొత్త సాంకేతికతలతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భారతదేశానికి ఉన్న విస్తారమైన వనరులు, సాంకేతిక నైపుణ్యం దేశాన్ని గ్లోబల్ క్లీన్ ఎనర్జీ లీడర్‌గా నిలబెడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**సంగీతకారుడిగా జన్మించడం నా అదృష్టం:**

విజ్ఞాన్ విశ్వవిద్యాలయం కాన్వొకేషన్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ అన్నారు. ఆ వేదికపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, తాను ఈ భూమిపై ఒక సంగీతకారుడిగా(మ్యూజిషియన్)జన్మించడం ఎంతో అదృష్టం, దేవుడు తనకు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నానని తెలిపారు. సంగీతం ద్వారా శ్రోతలను అలరిస్తూ, కళాసేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిందని సంతోషించారు.

**ఏఐ మన భవిష్యత్తును మార్చగల శక్తి:**

రాబోయే ఆరు నుంచి పది సంవత్సరాలలో కృత్రిమ మేధస్సు ప్రతి రంగంలో విస్తృతంగా వినియోగంలోకి వచ్చి మన భవిష్యత్తును మార్చగల శక్తి ఉందని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వైద్యులు వ్యాధుల నిర్ధారణలో ఏఐని ఉపయోగిస్తారు. శాస్త్రవేత్తలు కొత్త ఔషధాల ఆవిష్కరణలో ఏఐ సహాయాన్ని పొందుతారు. రైతులకు వ్యవసాయంలో, వ్యాపారవేత్తలకు వ్యాపార నిర్ణయాల్లో ఏఐ తోడ్పడుతుందన్నారు. ఏఐ ఆధారిత డ్రైవర్లు, అనువాదకులు, ఉపాధ్యాయులు సేవలను, విద్యను మరింత వ్యక్తిగతీకరిస్తారు. విద్యార్థులు మీరు ఏఐను తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. ఏఐ క్లిష్టమైన భావనలను సులభంగా అర్థమయ్యేలా వివరిస్తుంది. ఏఐకు భయపడకండి, దానిని అర్థం చేసుకోండి. ప్రశ్నించండి. సమర్థవంతంగా ఉపయోగించండి. వివేకంతో నిర్ణయాలు తీసుకోగలగడం, విభిన్న రంగాల వారితో కలిసి పనిచేయగలగడం, నిరంతరం నేర్చుకుంటూ ఉండగలగడమేనని తెలిపారు.

**మీరే మార్పు తీసుకురండి:పార్లమెంట్ సభ్యుడు శ్రీకృష్ణదేవరాయలు**

మార్పును ఎదురుచూడకండి... మీరే మార్పు తీసుకురండని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ రోజు పొందుతున్న డిగ్రీ కేవలం విద్యార్హత మాత్రమే కాదని, నిరంతరం నేర్చుకుంటూ కాలానుగుణంగా తమను మలుచుకునే సామర్థ్యమే భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ప్రస్తుత తరం రెండు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. అవి అనిశ్చితి, ప్రాసంగికత అని పేర్కొన్నారు. డిగ్రీ పొందడం కంటే, ఆ డిగ్రీకి తగిన ప్రతిభను పొందడం ఈ రోజుల్లో పెద్ద సవాలుగా మారిందన్నారు. వేతన అసమానతలు మారుతున్న ఉద్యోగ పరిస్థితులు, కృత్రిమ మేధస్సు ప్రభావం యువతలో ఆందోళన పెంచుతున్నాయని తెలిపారు. ఏఐకి భయపడకుండా, దానిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, కానీ విమర్శనాత్మక ఆలోచన, నిజాయితీ, ధైర్యం, పట్టుదల వంటి మానవీయ విలువలను కోల్పోవద్దని సూచించారు. కార్యక్రమంలోచాన్స్‌లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల: రేపల్లె ఆర్డీవో

రేపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ముసాయిదా జాబితాను పోలింగ్ స్టేషన్లు, తహశీల్దార్ కార్యాలయాలలో, అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించుకునే విధంగా అందుబాటులో ఉంచామని చెప్పారు. ఈ నెల 30వ తేదీ లోపు ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం, సవరణల కోసం అభ్యర్థనలు స్వీకరిస్తామని ఆమె వివరించారు. రేపల్లె మండలంలో 48,900 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారములు పంపిణీ చేస్తే 44,669 ఫారములను డిజిటలైజ్ చేయడం జరిగిందని చెప్పారు. రేపల్లె పట్టణంలో 37,058 ఓటర్లకు ఫారములు పంపిణీ చేస్తే 29,541 మంది ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. నిజాంపట్నం మండలంలో 50,415 ఓటర్లలో 44,848 ఓటర్లు, నగరం మండలంలో 42,568 ఓటర్లలో 38,238 ఓటర్లు, చెరుకుపల్లి మండలంలో 49,220 ఓటర్లలో 44,238 ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆమె వెల్లడించారు. నియోజకవర్గంలో 2 లక్షల 1569 ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేయగా 26,632 ఓటర్లకు సంబంధించి అన్ ట్రేసబుల్(ఎఎస్‌డి)గా నమోదు చేశామని శ్రీదేవి పేర్కొన్నారు.

## లారీ ఢీకొట్టడంతో వృద్ధుడికి తీవ్రగాయాలు

భట్టి ప్రోలు (రేపల్లె), ఆగస్టు 1, ప్రభాతవార్త:భట్టి ప్రోలు మండలంలోని పల్లెకోన లో శనివారం జరిగిన లారీ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడిన ఘటనచోటు చేసుకుంది. రేపల్లె నుండి భట్టి ప్రోలు వైపు వెళ్తున్న ఏపి07ఎవై3429 నెంబరు గల లారీ అదుపుతప్పి ఢీకొట్టడంతో పులిశెట్టి పోలు(70) కాళ్లకు తీవ్రమైన గాయాలయ్యాయి. కాళ్ళపై చర్మం ఊడిపోయింది. లారీ ముందు టైరు ఎక్కడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రుడిని వైద్య చికిత్స కోసం 108 వాహనంలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రుని పరిస్థితి విషమించడంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భట్టి ప్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టైప్ రైటింగ్ పరీక్షలు ప్రారంభం

రేపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం టైప్ రైటింగ్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇంగ్లీషు జూనియర్ గ్రేడ్ పరీక్షకు 5గురు, లోయర్ గ్రేడ్ పరీక్షకు 17 మంది, హయ్యర్ గ్రేడ్ పరీక్షకు 11 మంది, హైస్పీడ్ పరీక్షకు ఒకరు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని టైప్ రైటింగ్ ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ కె.మల్లికార్జునరావు, అబ్జర్వర్ సిహెచ్.జె.ఎల్.వద్మజ తదితరులు పర్యవేక్షించారు.

# బాపట్ల జిల్లా వార్త



## బియ్యం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: ప్రస్తుతం బియ్యం ధరలు బహిరంగ మార్కెట్లో ఎక్కువగా ఉండడంతో పేదలకు, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరకే బియ్యాన్ని అందించేందుకు



టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న రైతు బజారులో తక్కువ ధరకు బియ్యం కేంద్రాన్ని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రం సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిపిటి స్టీమ్ బియ్యం బహిరంగ మార్కెట్లో రూ.62గా ఉందన్నారు. ప్రస్తుతం రైతు బజారులో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రూ.52కే విక్రయిస్తున్నట్లు చెప్పారు. బిపిటి ముడిబియ్యం రూ.58కాగా రైతు బజారులో రూ.50కే విక్రయాలు జరుగుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 115రైతు బజార్లలో బియ్యం కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇవి కాక 500రైస్ మిల్లర్ల ప్రత్యేక కేంద్రాలలో కూడా విక్రయిస్తున్నట్లు చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బివి చౌదరి, ఆకుల సాంబశివరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్; షేక్ బాజిసాహెబ్, బండ్లమూడి బాబూరావు,బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, అవ్వారు వెంకటేశ్వరరావు, జాగర్లమూడి సుధీర్, పిన్నమనేని కోటేశ్వరరావు, లింగమల్లు మోహన్‌కృష్ణ తదితరులున్నారు.

## కాపు జాతి పోరాట యోధుడు ముద్రగడ

**-వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ**

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: కాపు జాతి పోరాట యోధుడు ముద్రగడ పద్మనాభం అకాల మరణం కాపు సామాజిక వర్గానికే కాదు పేద, బడుగు, బలహీన వర్గాలకు కూడా తీరని లోటని వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. కిర్లంపూడిలో జరిగిన ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముద్రగడ పద్మనాభం 1978సంవత్సరంలోనే జనతాపార్టీ తరపున అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. ఆ తర్వాత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపిగా, రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మంత్రిగా



బాధ్యతలు నిర్వహించారన్నారు. రాజకీయ పదవుల కంటే కాపు సామాజిక వర్గ హక్కుల పోరాటానికే ఆయన తన జీవితంలో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారన్నారు.1977ఉమ్మడి ఏపీలో మొట్టమొదటి కాపునాడు బహిరంగ సభను నిర్వహించి అప్పటి ప్రభుత్వానికి తమ సామాజిక వర్గ డిమాండ్లపై అల్టిమేట్ ఇచ్చారన్నారు. 1988వ సంవత్సరంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా పిలుపు మేరకు కాపునాడుగా రూపాంతరం చెంది విజయవాడలో జరిగిన కాపునాడు సభ జన సునామీని తలపించిందన్నారు. ఈ సభకు రాష్ట్ర నలు మూలల నుంచి దాదాపు 10లక్షల మంది కాపు సామాజిక వర్గీయులు తరలి వచ్చారన్నారు. ఏపీ చరిత్రలోనే ఆ సభ గొప్పగా నిలిచిపోయిందన్నారు. తొలుత ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, మాజీ సర్పంచి చుండూరు వీరయ్య, అంబటి కృష్ణ తదితరులున్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నూతనంగా మంజూరైన స్పౌస్(విడో) పెన్షన్ల పంపిణీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



మాట్లాడుతూ పెన్షన్ తీసుకునే వ్యక్తి మరణిస్తే వెంటనే వారి భార్యకు ఆ పెన్షన్‌ను బదిలీ అయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా ఆలోచించలేదన్నారు. ఒకటో తేదీనే ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇచ్చే విధానాన్ని కూడా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3వేల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి ఇస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు. గత వైకాపా పాలనలో నియోజకవర్గంలో పెన్షన్‌కు అర్హత ఉన్నా కావాలనే 12వందల పెన్షన్లను తొలగించారన్నారు. వారికి కూడా మళ్ళీ పెన్షన్ మంజూరు చేసేందుకు ప్రతిపాదలను ప్రభుత్వానికి పంపామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతలు వచ్చాక వారికి పెన్షన్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పఠాన్ రిజ్వానాబేగం, నాయకులు బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, కత్తుల రవికిరణ్, బొప్పన బాపనయ్య, పఠాన్ పిరోజ్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, జాగర్లమూడి సుధీర్, యరసాని శ్రీరామమూర్తి, గణిపిశెట్టి రామకృష్ణ, బుడ్డా బీరయ్య, ఎద్దు సోంబాబు, షేక్ బాజిసాహెబ్, మగ్బుల్‌బేగ్‌తదితరులున్నారు.

## సెప్టెంబరు 12న జరిగే లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: సెప్టెంబరు 12వ తేదీన జరిగే లోక్ అదాలత్‌ను జయప్రదం చేసేందుకు అధికారులు, న్యాయవాదులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, అదాలత్ ఛైర్‌పర్సన్ జి.రుక్మిణి కోరారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై, చర్యల గురించి చర్చించారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. న్యాయవాదులు, అధికారులు కక్షిదారులను చైతన్య పరచి రాజీపడదగిన అన్ని కేసులకు పరిష్కారం చూపించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, సీనియర్ న్యాయవాదులు వట్టికూటి లీలాప్రసాద్, ఎఆర్‌కెఎస్టీ సాయి, యన్.కృష్ణ, ప్రకాష్,గండు శ్రీనివాసరావు,అర్బన్ సిఐ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్, రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి, ఎక్సైజ్‌శాఖాధికారులు పాల్గొన్నారు.

## మోటార్ల ఛోరీ కేసును ఛేదించిన పోలీసులు

**-85 వ్యవసాయ మోటార్ల రికవరీ, రైతులకు అందజేత -రైతుల పక్షాన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ కృతజ్ఞతలు**

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: పొన్నూరు అర్బన్, మండల పరిసర ప్రాంతాల్లో ఇటీవల అపహరణకు పెద్ద ఎత్తున వ్యవసాయ విద్యుత్ మోటార్లు ఛోరీకి గురయ్యాయి. పలు గ్రామాల రైతులు తమ మోటార్లు చోరీకి గురయ్యాయని పట్టణ, రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దృష్టికి తెచ్చారు. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ దృష్టికి తీసుకెళ్ళారు. రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లను రికవరీ చేసి వారి అప్పగించాలని కోరారు. దీంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తమ సిబ్బందిని అలెర్ట్ చేసి ఛోరీ చేసిన వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. దీంతో పోలీసులు



వివిధ బృందాలుగా విడిపోయి ఛోరీని ఛేధించారు. 85విద్యుత్ మోటార్లను రికవరీ చేశారు. శనివారం గోవాడ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా రైతులకు అప్పగించారు. కేసు ఛేదించిన పోలీసులను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రైతుల ఆస్తుల భద్రతకు జిల్లా పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వరుసగా జరుగుతున్న మోటార్ల దొంగతనాలను సవాలుగా తీసుకొని ప్రత్యేక దర్యాప్తు చేపట్టిమన్నారు.తమ వద్ద వున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవి విశ్లేషణ, ప్రత్యేక బృందాల సమన్వయంతో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 85మోటార్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రైతుల ఆస్తుల రక్షణకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రూరల్ సిఐ కృష్ణయ్య మాట్లాడుతూ పోలీసులు చేసిన మంచి పనిని గుర్తించి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించడం చాలా అరుదన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బృందాలతో నిరంతర పర్యవేక్షణ చేపట్టడం వల్లే 85వ్యవసాయ మోటార్లను రికవరీ చేయగలిగామన్నారు. దర్యాప్తులో వందలాది సీసీటీవి కెమెరాలను పరిశీలించి అనుమానితుల వాహనాన్ని గుర్తించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీవి-360సాంకేతిక వ్యవస్థను వినియోగించి నిందితుల కదలికలను ట్రాక్ చేసి అరెస్టు చేసినట్లు వివరించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే సమాచారం అందిస్తే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చున్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి డిఎస్పీ అలహరి శ్రీనివాస్, పట్టణ, రూరల్ సిఐలు రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్, కృష్ణయ్య, చేబ్రోలు, పొన్నూరురూరల్ ఎస్సైలు వీరనారాయణ, వాగాల శ్రీహరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ స్కార్ఫ్ దినోత్సవం

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ బెడన్ పవెల్ 1907, ఆగస్టు 1న బ్రౌన్సీ ఐలాండ్‌లో స్కౌట్‌ను స్థాపించారన్నారు. దీనికి గుర్తుగా ఇదే రోజున అంతర్జాతీయ స్కార్ఫ్



దినోత్సవాన్ని పురుపుకొంటారన్నారు. విద్యార్థులు, క్రమశిక్షణ, నైతిక విలువలతో తమ జీవితాలను సుఖమయం చేసుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడేవిధంగా విద్యార్థులు ఆలోచన చేయాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు తులసీరాణి,జిల్లా ట్రైనింగ్ కమిషనర్ నరేష్‌కుమార్, గైడ్ కెప్టెన్ ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలను గుర్తించడం ప్రజల బాధ్యత

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: సమాజంలో పోలీసుల సేవలను గుర్తించి అభినందించడం కూడా ప్రజల బాధ్యతేనని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక గోవాడ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన పోలీసుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల



రక్షణలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో ఛోరీకి గురైన సొత్తు రికవరీ చేయడంలో ముందంజలో ఉన్నారన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కింది స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్‌ను, డిఎస్పీ అలహరి శ్రీనివాస్‌ను, రూరల్, పట్టణ సీఐలు కృష్ణయ్య, రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్,ఎస్సైలు వాగాల శ్రీహరి, వీరనారాయణలను దుశ్శాలువాలతో మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

## సెప్టెంబరు 1న ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: దేశంలో ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. సెప్టెంబరు ఒకటో తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మిక్కిలి బాబూరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలన్నారు. ప్రతి యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. దళిత, ఆదివాసీలపై అకృత్యాలను, దాడులను నిలిపివేయాలన్నారు. బ్యాలెట్ పేపరు పద్దతిలో ఎన్నికలను నిర్వహించాలని



డిమాండ్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడాన్ని విరమించుకోవాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే నిమిత్తం ప్రభుత్వ భూములను ఎకరా కేవలం 99పైసలకే పెట్టుబడి దారులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో జంపని గోవిందరాజు, అశోక్, నాగరాజు, నాంచారయ్య, సుబ్బయ్య, రవి, రాంబాబు, సాయి, ప్రభుదాసు, వెంకటేష్, సీతారామయ్య, ప్రసాదు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింకు టిడిపి చేసిందేమీ లేదు

**-ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు గడిచినా ముస్లింలకు చేసిందేమీ లేదని ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలానా



అల్తాఫ్ రెహమాన్ మురాది అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముస్లింలను మోసం చేసిందన్నారు. దుల్హాన్ పథకం, బీసీఈ ముస్లింలకు 50ఏళ్ళకే పెన్షన్, మైనార్టీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అమలు చేసేది ఎప్పుడని ప్రశ్నించారు. గతంలో వైకాపా, ప్రస్తుతం టిడిపి ముస్లిం ఓట్లతో రాజ్యాధికారాన్ని చేపట్టి ముస్లింలకు ఇచ్చిన హామీలను మరిచిందన్నారు. వైకాపా, టిడిపిలో ఉన్న ముస్లిం నాయకులు ఒకసారి ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. పొన్నూరులో ఉన్న ముస్లింలే కాదు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ముస్లింలందరూ ఆలోచన చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల నాటికి ముస్లిందరూ ఒక సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకొని మోసం చేస్తున్న ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో ప్రయోజనం

భట్టి ప్రోలు (రేపల్లె), ఆగస్టు 1, ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం భరోసా పెన్షన్ల ద్వారా అర్హులకు ఆర్థిక ప్రయోజనం కలిగిస్తున్నదని భట్టి ప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్.వెంకట రమణ చెప్పారు. శనివారం మండలంలోని వెల్లటూరులో ఇంటింటికీ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భట్టి ప్రోలులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పంపిణీ చేశారు.

## తల్లిపాలే పిల్లలకు శ్రేష్టం

భట్టి ప్రోలు (రేపల్లె), ఆగస్టు 1, ప్రభాతవార్త:పోషక విలువలు కలిగిన తల్లి పాలే పిల్లలకు శ్రేష్టమని అంగన్వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ చెప్పారు. శనివారం భట్టి ప్రోలు మండలంలోని వెల్లటూరు గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ప్రతి శిశువుకు తల్లిపాలు సంపూర్ణ ఆహారమన్నారు. అవసరమైన రోగ నిరోధక శక్తి సమకూరుతుందని చెప్పారు. శిశువు జన్మించిన మొదటి గంట సమయంలోనే తల్లి పాలు పట్టాలని సూచించారు. జలుబు, విరేచనాలు, ఇన్ఫెక్షన్లు నుండి శిశువులకు రక్షణ లభిస్తుందని చెప్పారు. మేధస్సు, జ్ఞాపకశక్తి పెరుగుదలకు అవసరమైన మెదడు అభివృద్ధికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. జీర్ణ వ్యవస్థకు సులభంగా తల్లిపాలు ఉపయోగపడటంతో శిశువు సరైన బరువుకు కారణమవుతాయని వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సురేష్ కుమార్, ఎం.కృష్ణప్రియ, తల్లులు తదితరులు పాల్గొన్నారు. భట్టి ప్రోలులోని 1,2,8,9,10 వార్డుల అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంపూర్ణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలకు ఆరోగ్యం

రేపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:తల్లిపాలతో పాటు వయసుకు తగిన విధంగా పౌష్టికాహారం అందిస్తే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఎం.సుచిత్ర అన్నారు. శనివారం పట్టణంలోని బాపూజీ మున్సిపల్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుచిత్ర



మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడే విధంగా తల్లులు తగిన శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. శిశువుకు పాలివ్వడం వలన తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఇంట్లో తయారు చేసిన తాజా పరిశుభ్రమైన పోషకాహారాన్ని మాత్రమే ఇవ్వాలని చెప్పారు. చిప్స్, చాక్లెట్లు, శీతల పానీయాలు, ప్యాకెట్ ఆహారాన్ని పిల్లలకు ఇవ్వరాదని ఆమె సూచించారు. తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ హిమబిందు, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, డి.విజయ, ఎస్.శైలజ, బి.భవాని, వి.శివపార్వతి, వి.రమాదేవి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

రేపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రయోజనకరంగా మారాయని తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గ పరిశీలకురాలు అన్నాబత్తుని



జయలక్ష్మి అన్నారు. శనివారం పురపాలక సంఘంలోని 21వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో సతమతమవుతున్నప్పటికీ ప్రజలకిచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల ప్రయోజనం ప్రజలకు అందుతున్నదని చెప్పారు. కూటమి రెండేళ్ళ పాలనలో ఎనలేని అభివృద్ధి జరుగుతున్నదని జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్, గోగినేని పట్టాభిరామారావు, బిజెపి నాయకుడు పిన్ని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**నేడు మంత్రి అనగాని పర్యటన**

రేపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త:పట్టణంలోని రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అందుబాటులో ఉంటారని మంత్రి కార్యాలయం ప్రతినిధి వేమూరి అజయ్ శనివారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు రేపల్లె పురపాలక సంఘంలోని 14,15 వార్డులలో జరిగే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి అనగాని పాల్గొంటారని చెప్పారు.

## ఉత్తరాంధ్ర ఇకపై ఉత్తమ ఉపాధి అవకాశాల కల్పన కేంద్రం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రాంతం, ఉత్తమ అవకాశాల కల్పన కేంద్రంగా మారబోతోందని, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ రాకతో ఇక్కడి ప్రజల జీవనవిధానంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయని, భూముల ధరలకు



రెక్కలొచ్చాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లలో భాగంగా రెండోరోజైన శుక్రవారం ప్రత్తిపాటి విజయనగరంలో పర్యటించారు. ప్రధాని మోదీ సభ, కార్యక్రమాల నిర్వహణ, జనసమీకరణ, భోజనం, ఇతర వసతుల కల్పనకు సంబంధించి, స్థానిక శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి ఆయన కూటమి నాయకులకు దిశానిర్దేశం చేశారు. అంతకుముందు మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితోకలిసి పార్కింగ్ స్థలాల్ని పరిశీలించిన ప్రత్తిపాటి... అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు నివాసంలో జరిగిన కూటమి శ్రేణుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు. ఎగతాళి చేసిన నోళ్ల మూతపడేలా ఎయిర్ పోర్టుతో చంద్రబాబు సమాధానం చెప్పారు ఎర్రబస్ రాని ఊరికి ఎయిర్ బస్ ఎందుకని ఎగతాళి చేసిన వాళ్ల నోళ్ల మూతపడేలా కూటమిప్రభుత్వం తన పనితీరుతో సమాధానం చెప్పిందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. భవిష్యత్ లో ఉత్తరాంధ్ర ప్రాంతం మెరైన్, ఐటీ/డేటా, లాజిస్టిక్స్, పర్యాటక రంగాల్లో అద్భుత ప్రగతిని కళ్లారా చూడబోతోందన్నారు. అభివృద్ధి అనే పదం పలకడానికి కూడా అర్హత లేని వారే, విజనరీ నాయకుడు చంద్రబాబు దార్శనికతను అవహేళన చేస్తుంటారని, కూటమి ప్రభుత్వ సారథి.. మాటలకందని చేతల నాయకుడని మరోసారి రుజువైందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు ఏర్పాటు వెనకున్న అశోక్ గజపతిరాజు కృషిని కొనియాడిన ప్రత్తిపాటి విజయనగరం ఎమ్మెల్యే నివాసంలో కూటమి శ్రేణులతో సమావేశం అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, మాజీ ఎంపీ కంభంపాటి, స్థానిక శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన సమయంలో భోగాపురం ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో అశోక్ గజపతిరాజు చేసిన కృషిని ప్రత్తిపాటి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు.

## తల్లిపాలలో పోషక విలువలు

చిలకలూరిపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: తల్లిపాలలో పోషక విలువలు ఉన్నాయని, బిడ్డలలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ భవాని దేవి అన్నారు. తల్లిపాల



వారోత్సవాల సందర్భంగా స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో శనివారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తోటకూర రామ సీత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంట లోపు పాలు పట్టించినచో బిడ్డకు అది అత్యధిక నిరోధక శక్తిని అందిస్తుందని, జీర్ణశక్తిని పెంచుతుందని అన్నారు. ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షురాలు నార్నే జయలక్ష్మి , సభ్యురాలు కే వైశాలి రోటరీ సభ్యులు తోటకూర వెంకటనారాయణ, శ్రీహర్ష, ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం అసంబద్ధ నిర్ణయాలతో ప్రజాధనం దుర్వినియోగం

### పోలింగ్ స్టేషన్ల పెంపు విషయంలో అధికారులు పునరాలోచన చేయాలి: అఖిల పక్ష నేతలు

చిలకలూరిపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: 1200 ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్ లను రెండు పోలింగ్ స్టేషన్ లుగా పునర్ వ్యవస్థీకరించాలని గత సంవత్సరం ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా 2026, జనవరిలో ప్రచురించిన ఓటరు జాబితాను ప్రామాణికంగా అధికారులు తీసుకోవడం జరిగింది. సదరు ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో 36 పోలింగ్ స్టేషన్ లలో 1200 ఓటర్లు పైబడి ఉన్నట్లుగా గుర్తించిన అధికారులు నూతనంగా 36 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఎన్నికల సంఘం వారికి అందించడం జరిగింది.ఈ పరిస్థితిలో కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల శీ.।.శి ప్రక్రియను ప్రారంభించడం జరిగింది.ఈ ప్రక్రియలో భాగంగా



నియోజకవర్గంలో సుమారు 27,000 ఓట్లకు పైబడి వివిధ కారణాలతో (తి.శీ.దీజాబితా) తొలగింపుల జాబితాలో చేర్చడం జరిగింది.ఈ నేపథ్యంలో శీ.।.శి ప్రక్రియ అనంతరం ప్రతి పోలింగ్ బూత్ లో ఓట్లు తగ్గిన నేపథ్యంలో,1200 ఓట్లు దాటిన పోలింగ్ స్టేషన్ కేవలం ఒక్కటి మాత్రమే మిగిలి ఉండటం జరిగింది.అయితే గత 4 రోజుల క్రిందట గత సంవత్సరం విడుదల చేసిన ఓటరు లిస్టును అనుసరించి నియోజకవర్గంలో 38 కొత్త పోలింగ్ స్టేషన్ లను నూతనంగా ఏర్పాటు చేయడాన్ని నియోజకవర్గంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రక్రియ అనంతరం విడుదల చేసే తుది ఓటరు జాబితాను మాత్రమే పోలింగ్ స్టేషన్ల పెంపు కోసం జరిపే ప్రక్రియకు ప్రామాణికంగా తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఇఆర్ఓ.లీలారాణి ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ పక్షాల సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.అనవసరంగా 37 పోలింగ్ కేంద్రాలను పెంచి, ప్రజా ధనాన్ని వృధా చేయవద్దని అన్ని పార్టీలు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి.పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, పోలింగ్ మెటీరియల్, రవాణా ఖర్చుల రూపంలో లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కావడం అంగీకరించబోమని రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు తెలియజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి సదరు సమస్యను తీసుకువెళ్లి, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరగా ... జరుగుతుందని .లీలా రాణి పార్టీల ప్రతినిధులకు తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మురకొండ మల్లిబాబు, జజాపూడి వైఎస్సార్సీపీ ప్రతినిధి విడదల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నుండి మద్దుల రాధాకృష్ణ, బీజేపీ నుండి గట్టా హేమసుధాకర్, బండెల శ్రీనివాసరావు, నవతరం అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, జనసేన నుండి సాంబ తదితరులు పాల్గొన్నారు జరిగింది.


## కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం

చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని 12వ వార్డులో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో "రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఆదక స్వాములు గారు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి గారు, యూనిట్ ఇంచార్జి పిల్లి లెనిన్ గారు, వార్డు పార్టీ అధ్యక్షులు గెరా రాము , వార్డు పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డవ మొహమ్మద్, నియోజకవర్గ తెలుగు యువత నాయకులు గట్టుపల్లి మాణిక్యరావు , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుట్ల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



## చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయానికి ప్రింటర్ బహూకరణ

చిలకలూరిపేట, ఆగస్టు1, ప్రభాతవార్త: స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి పసుమర్రు గ్రామానికి చెందిన గొట్టిపాటి రాధాకృష్ణమూర్తి తండ్రి: వెంకటరామయ్య మరియు కుటుంబ సభ్యులు ఒక ప్రింటర్‌ను బహుమతిగా అందజేశారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు కార్యాలయంలో ఈ ప్రింటర్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది గొట్టిపాటి రాధాకృష్ణమూర్తి మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గణపవరంలో విషాదం.. రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చిలకలూరిపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చిలకలూరిపేట సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి జరిగిన ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, మరో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు.సమాచారం ప్రకారం, 63 ఏళ్ల నాగరాజు తన మనవడితో కలిసి కూరగాయలు కొనుగోలు చేసి ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.అయితే, తలకు తీవ్ర గాయాలైన నాగరాజు పరిస్థితి విషమించడంతో ఆస్పత్రికి తీసుకెళ్తున్న మార్గమధ్యంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఘటనపై సమాచారం అందుకున్న నాదెండ్ల పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా

చిలకలూరిపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త: పట్టణంలోని 34వ వార్డులో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా



హాజరై లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ, పట్టణ టీడీపీ నాయకులు షేక్ అజారుద్దీన్, స్థానిక నాయకులు మోతే బాబు, అంజి నాయక్, సాంబశివ నాయక్, అఖిల, అంజి, జంగా సురేష్, గోవింద్ నాయక్‌లతో పాటు సచివాలయ సిబ్బంది, ... పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త

## ఎస్.ఎస్.ఎన్. కళాశాల పీ.డీ డా.మధుసూదనరావుకు సన్మానం

నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త : శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ (ఎస్.ఎస్. ఎన్.) కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. యక్కల మధుసూదనరావు ఉద్యోగ విరమణ సభ శనివారం స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, డా. యక్కల మధుసూదనరావు ఎంతోమంది క్రీడాకారులకు



శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. తన తండ్రి కూడా పీఈటీగా పనిచేసినందున తనకు క్రీడలపై ప్రత్యేక అభిమానం ఉందని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎస్.ఎస్. ఎన్. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ, డా. మధుసూదనరావు గత 33 సంవత్సరాలుగా కళాశాలలో సేవలందిస్తూ అనేక మంది విద్యార్థులను ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఆయన శిక్షణలో కళాశాలకు జాతీయ స్థాయిలో 10 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 42 పతకాలు, విశ్వవిద్యాలయ స్థాయిలో అనేక పతకాలు లభించడం విశేషమని కొనియాడారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కళాశాల కార్యదర్శి నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆధ్వర్యంలో డా. యక్కల మధుసూదనరావు, ఆయన సతీమణి లక్ష్మీ కల్పన దంపతులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ ఉపాధ్యక్షులు బత్తుల మురళీ , ఊటుకూరి వెంకట అపారావు, ట్రెజరర్ భావన్నారాయన , బోలెసెట్టి రామ మోహనరావు, కూనిసెట్టి లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ డా. సుధీర్ , మాజీ ప్రిన్సిపాల్ మూర్తి,లైబ్రేరియన్ శి. రామాంజనేయ రెడ్డిలు పాల్గొన్నారు .

## భోగాపురం ఎయిర్పోర్ట్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు సరికావు

నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త : భోగాపురం ఎయిర్పోర్ట్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు సరికాదని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. 15వ వార్డు, 28వ వార్డు, 11వ వార్డు, నిమ్మతోట ప్రాంతాలతో పాటు 11వ వార్డు 039 యూనిట్ పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్



లబ్ధిదారులను పరామర్శించారు. 28వ వార్డులో స్థానిక సమస్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గత రెండేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీన ఎలాంటి ఆలస్యం లేకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. .వృద్ధాప్య, వికలాంగ, పూర్తిగా మంచానికే పరిమితమైన (బెడ్‌రిడెన్) రోగులు, పక్షవాతం బాధితులు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ రోగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం రాష్ట్రానికి చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం వంటి రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మకమైన సందర్భాల్లో రాజకీయ వివాదాలకు తావివ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు.అమరావతి రాజధాని అభివృద్ధి, సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, రాష్ట్రవ్యాప్తంగా రహదారి మౌలిక వసతుల విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వివరించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు ఇన్చార్జిలు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా ఎడ్ల బలప్రదర్శన

నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామంలో నిర్వహించిన 2 పళ్ల విభాగం ఎద్దుల పోటీల్లో విజేతలకు నిర్వాహకులు బహుమ తులు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య హాజరయ్యారు. నాయకులు కొట్టా కిరణ్, షేక్ ఖాసిం సైదులుపాల్గొన్నారు. నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ



రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పాల్గొన్న పోటీదారులు ఉత్సాహంగా తమ ఎద్దులను ప్రదర్శించారని అన్నారు., అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి నగదు బహుమతులు అందించడం సంతోషంగా ఉందన్నారు.ప్రథమ బహుమతి: ఆలా రాజేష్ యాదవ్ఆలా లక్ష్మీ యాదవ్ (తిళి్త్రత్బ్రు),( పెద్దకాకాని ) ద్వితీయ బహుమతి: గొర్ల గోపాల్ (గొర్ల బ్రదర్స్), రాజంపల్లి,తృతీయ బహుమతి: మందరపు క్రిష్ ప్రియ చౌదరి (మామిళ్లపల్లి), మాదాల శ్రీదేవి (కుందుర్తి),చతుర్థ బహుమతి: జైత్య హాస్పిటల్స్ డాక్టర్ కాకాని వెంకట సురేంద్ర, బయ్యవుల కొండలరావు (బయ్యవుల)పంచమ బహుమతి: దీశిళి త్బ్రు చంద్ర వెంకటేశ్వరరావు(నందలూరు )షష్ఠ బహుమతి: తిళీళి అట్లా సుబ్బారెడ్డి, (సైదాపురం ) సాధించారన్నారు. గ్రామీణ సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ పోటీలకు తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అన్నారు. తొలుత పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,,కొట్టా కిరణ్, షేక్ ఖాసిం సైదులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సత్కారం

నకరికల్లు,ఆగస్టు 1 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ చుక్క రత్న మన్మోహన్ ని గ్రామీణ వైద్యులు సత్కరించారు.శనివారం ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి



శాలువాలు పూలమాల అందించారు. ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆర్ఎంపి డివిజన్ అధ్యక్షులు షేక్. బాజీ, కార్యదర్శి షేక్ సైదా, కమ్యూనికేటర్ ఆరేటి నాగేశ్వరరావు, నాదెండ్ల మండల అధ్యక్షుడు బి. రామారావు, పట్టణ, రూరల్ మండల విభాగం వర్కింగ్ కమిటీ బాధ్యులు ఉప్పలపాటి వెంకట్రావు, ముత్యాల రావు, రవి, జానీబాషా, జి.మాణిక్య రావు, షేక్. మస్తాన్ వలి, షేక్. దాదా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ని గ్రామీణ వైద్యులు సత్కరించారు.డిఎం అండ్ హెచ్ ఓ చుక్కా రత్న మన్మోహన్ మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు దిశా నిర్దేశం చేస్తూ గుర్తింపు పొందిన సంఘంలో సభ్యత్వం పొంది ఉండాలన్నారు. సభ్యులు నిబంధనలుఅతిక్రమించకుండా సంఘ నాయకులు నిరంతరం పర్యవేక్షించుకోవా లన్నారు. ప్రతి మారుమూల ప్రాంతంలో సైతం గట్టి నిఘా ఉంటుందని వృత్తి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలన్న నిబంధన ప్రతి సభ్యుడు పాటించేలా సంఘ నాయకులు చూసుకోవాలని ఆదేశించారు.

## నేడు రెంటాలకు ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రాక

రెంటచింతల, ఆగస్టు 1 ప్రభాతవార్త : టీడీపీ ఆవిర్భావం (1982 మార్చి) తరువాత తొలిసారిగా మండలంలోని రెంటాల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నటరత్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు,ఎ మ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథులుగా హాజరు కానున్నారు. అలాగే టీడీపీ సీనియర్ నేత ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన గొంటు గోపాలరెడ్డి(1993 జూలై 24న హత్య) విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. అలాగే జెట్టిపాలెం గ్రామంలోని మోడల్ స్కూల్లో రూ.2.25 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తారు. గోలి గ్రామంలో రూ.1.93 కోట్ల వ్యయమయ్యే పీహెచ్సీ భవన నిర్మాణానికి ఎం పీ, ఎమ్మెల్యే భూమి పూజ చేయనున్నారు. టీడీపీ శ్రేణులంతా కలిసి కట్టుగా పనిచేస్తూ నేతల పర్యటన విజయవంతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. పార్టీ నేతలు కార్యకర్తలు భారీగా తరలి రావాలని కోరారు. రెంటాల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరింపచేయడమంటే సాహసంతో కూడుకున్న చర్యే. 2024 మే 13న నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మానందరెడ్డిపై కారంతో దాడి,వాహనం దగ్ధం, రాష్ట్ర శి ల్పారామం చైర్మన్ చేరెడి మంజులారెడ్డి, మరి కొంత మంది నేతలపై మారణాయుధాలతో దాడి చేయడంతో ఈ గ్రామం రాష్ట్ర,దేశ వ్యాప్తంగా వార్తల్లోకెక్కింది. ఈ గ్రామంలో పూర్తిగా వైసీపీదే ఆధిపత్యం.

## దుర్గి సెంటర్‌లో రోడ్డు ఆక్రమణల తొలగింపు

దుర్గి,ఆగస్టు 1, ప్రభాతవార్త: దుర్గి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న రోడ్డు ఆక్రమణలు, అక్రమ బండ్లను తొలగించేందుకు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.దుర్గి ఎస్.ఐ బి. గోపాల్ ఆధ్వర్యంలో పోలీసులు, పంచాయితీ సిబ్బంది కలిసి జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న అడ్డంకులను తొలగించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ బి. గోపాల్



మాట్లాడుతూ, రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వ్యాపారులు రోడ్డుపైకి వస్తువులు, బండ్లు పెట్టవద్దని సూచించారు.ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, ప్రజల భద్రత కోసం ఇలాంటి డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పంచాయితీ అధికారులు , పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## నరసింహ స్వామిని దర్శించుకున్న తాసిల్దార్

కారంపూడి,ఆగస్టు 1, ప్రభాతవార్త: మండలంలోని పేట సెనగండ్ల గ్రామం శివారులో ఉన్న శ్రీ సింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామిని తాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఆర్ ఐ వేముల శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో శివ నాగిరెడ్డి తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ కు ఘనంగా సన్మానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అభివృద్ధికి విషయాలని ఈవో శివనాగిరెడ్డి తాసిల్దార్ కు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఎరుకల కాలనీ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ

మాచర్ల టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎరుకల కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపాటి నాగ శేషు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు(శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ అధినేత)లయన్ డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ...ఎరుకల కాలనీ పేద ప్రాంతమైనప్పటికీ విద్యార్థులు పరిశుభ్రతను పాటించడం అభినందనీయమన్నారు.ఇదే స్ఫూర్తితో తమ ఇళ్లు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో దోమల వ్యాప్తి తగ్గి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను కూడా లయన్స్ క్లబ్ తీసుకుంటుందని వెల్లడించారు.ఎముకల వైద్య నిపుణులు లయన్ డా.వెంకటేష్ మాట్లాడుతూ...ఎరుకల కాలనీ ప్రజలకు అన్ని రకాల ఉచిత వైద్య శిబిరాలను త్వరలో నిర్వహిస్తామని ప్రకటించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, ఉపాధ్యాయులు డేవిడ్ రాజు మరియు ఇతర ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డా.విష్ణు,డా.హరీష్, కార్యదర్శి పుల్లారావు,ఎస్.కె.మొహిద్దీన్, సాంబశివరావు,సుబ్బారావు,కుర్రి పవన్ కుమార్ రెడ్డి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో ఆరో రోజు టీడీపీ ఇంటింటి ప్రచారం

మాచర్ల టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో మాచర్ల పట్టణంలోని 26వ వార్డులో శనివారం ఆరో



రోజు ఇంటింటి టీడీపీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు 58వ బూత్ ఇన్‌చార్జి, (పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ, మాజీ కౌన్సిలర్) షేక్ జానీ భాష ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఖితల్లికి వందనంఖి సహా వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా షేక్ జానీ భాష మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తున్నారని,ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్,వార్డు కోకన్వీనర్ కె. పార్వతి, జనసేన నాయకుడు ఫారుక్,కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓట్ల జాబితా సిద్ధం

### మండలంలో 4926 ఓటు తొలగింపు ఎన్నికలకు సిద్ధమైన 41970 ఓటర్ల జాబితా

కారంపూడి ఆగస్టు 1 ప్రభాతవార్త: మండలంలో బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక ముంబారం చేసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేసినట్లు తాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ శనివారం తెలిపారు.మండలంలో 46895 మంది ఓటర్లు గతంలో ఉండగా ఇటీవల ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 53 మంది బూత్ లెవల్ అధికారులు 41970.ముందు ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. 4926 మంది ఓటర్లను తొలగించడం జరిగిందని, ఓటర్ల మరణాలు, వలసలు, ద్వంద నమోదు పేర్లు తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. బి ఎల్ వో ల ద్వారా ఆ గ్రామాలలోని రాజకీయ పార్టీల నేతలు కలుపుకొని ముసాయిదా ఓటర్ల జాబితాను పబ్లికేషన్ చేసి, హోటల్ అందుబాటులో ఉండే విధంగా



తాసిల్దార్ బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. జులై 31 నుండి ఆగస్టు 30 వరకు ఓటర్ల జాబితాలోఅభ్యంతరాలు ఉంటే స్వీకరణ చేపట్టటం ఆగస్టు 30 వరకు క్లైములు అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 28 నాటికి పరిష్కారం జరుగుతుందని అక్టోబర్ మూడున ఓటర్ల తుది జాబితా సిద్ధమవుతుందని అని తెలిపారు.

## గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలి

వెల్దుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:ఫ్యాక్షన్ గొడవలు, వర్గ విభేదాలకు దూరంగా ఉంటూ గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని గురజాల డీఎస్పీ ఎం. మహేశ్వరరావు గ్రామస్థులకు సూచించారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్లపాడు గ్రామాన్ని ఆయన శనివారం సందర్శించి, స్థానిక పరిస్థితులపై గ్రామస్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ



మాట్లాడుతూ, గ్రామాల్లో చిన్నపాటి సమస్యలు తలెత్తినా గొడవలకు దారితీయకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. పిల్లల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు: ఫ్యాక్షన్ వివాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతినడమే కాకుండా పిల్లల భవిష్యత్తు కూడా నాశనమవుతుందని డీఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, ఉపాధి, ఉన్నతిపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలని, యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా పర్యవేక్షించాలని సూచించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: గ్రామంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని డీఎస్పీ హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గ్రామస్థులందరూ ఐకమత్యంతో మెలిగి, ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్.ఐ ఎం.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలబ్ధిదారులతో మమేకమైన కంభంపాటి అనిల్ కుమార్

మాచర్ల టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని 17వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామూహిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి(వాసవి సేవాదళ్ అధ్యక్షులు) కంభంపాటి అనిల్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కంభంపాటి అనిల్ కుమార్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి సకాలంలో చేరేలా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని




సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజా సేవే తన లక్ష్యమని పేర్కొన్నారు. పేదలు,వృద్ధులు,దివ్యాంగులు, వితంతువులు వంటి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వార్డు ప్రజలు,పెన్షన్ లబ్ధిదారులు,స్థానిక నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

2-8Pg5exHMNWJQE_2-8Pg5exHMNWJQE.qxd 02/Aug/26 12:02 AM Page 1



# ఇంట్లో మంటపెడుతున్న ఎల్‌నినో!



ఆగస్టులో సాధారణం కంటే తక్కువ వర్షపాతం

అసాధారణంగా వేడెక్కిన మహాసముద్రాలు

కొన్ని ప్రాంతాల్లో కరవు, మరికొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు

ఐరాస వాతావరణ సంస్థ, భారత్ వాతావరణ సంస్థల అంచనా

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** భారత్‌లో నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది తీవ్రమైన వర్షపాత లోటు నుంచి భారీ వర్షాల వరకు హెచ్చుతగ్గులను ఎదుర్కొంటున్న తరుణంలో, మరో కొత్త ముప్పు రాబోతోంది. రాబోయే కొద్ది నెలల్లో ఎల్ నినో మరింత బలపడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని ఐక్యరా జ్యసమితి (యుఎన్) వాతావరణ సంస్థ హెచ్చ రించింది. ప్రపంచ వాతావరణ సంస్థ చేసిన ఈ హెచ్చరికల నేపథ్యంలో, భారత వాతావరణ శాఖ ఇప్పటికే ఆగస్టు నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. ఇది రుతుపవనాల రెండో అర్ధభాగం సాధారణం కంటే బలహీనంగా ఉండే అవకాశం ఉందనే ఆం దోళనలను రేకెత్తిస్తోంది. డబ్ల్యుఎంఒ అంచనా ప్రకారం, ఈ 'సూపర్ ఎల్ నినో' ఆగస్టు-అక్టోబర్ 2026 కాలంలో మరింత బలపడనుంది. అసాధారణంగా వేడెక్కిన మహాసముద్రాలు, సానుకూల హిందూ మహాసముద్ర ద్విధ్రువ ప్రభా వంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. అలాగే, ఇది వర్షపాత సరళిని గణనీయంగా మార్చివేస్తుందని, కొన్ని ప్రాంతాలలో అధిక వర్షాలు కురిస్తే, మరికొన్ని ప్రాంతాలు కరువు ముప్పును ఎదుర్కొనే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

డబ్ల్యుఎంఒ తాజా నివేదిక ప్రకారం ఆగస్టు నుండి అక్టోబర్ 2026 మధ్యకాలంలో ఎల్ నినో అత్యంత తీవ్రరూపం దాల్చనుంది. పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2.9డిగ్రీల కంటే ఎక్కువగా పెరిగే అవకాశం ఉం డటమే దీనికి ప్రధాన కారణం. దక్షి ణ ఆసియా ముఖ్యంగా భారత ఉపఖండంలో ఈ కాలంలో వర్షపాతం బాగా తగ్గిపోనుంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే ఎక్కువగా నమోదు కావడం వల్ల తాగునీటి సరఫరా, వ్యవసాయ రంగాలు తీవ్ర ఒత్తిడికి గురవుతాయి.

ఈ ఏడాది భారతదేశ రుతుపవనాల గమనం అసమానంగా సాగింది. రుతుపవనాల పురోగతి దేశవ్యాప్తంగా వారాల తరబడి నిలిచిపోవడంతో, జూన్ నెల ముగిసేసరికి 39.8శాతం వర్షపాత లోటు ఏర్పడింది. ఇది గత శతాబ్ద కాలంలో అత్యంత పొడిగా మారిన జూన్ నెలల్లో ఒకటిగా నిలిచింది.

అయితే, జులై నెలలో అనేక అల్పపీడన వ్యవస్థలు సక్రియంగా మారడంతో వర్షాలు బాగా పుంజుకుని, మధ్య, పశ్చిమ, ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాలలో విస్తారంగా కురి శాయి. వర్షపాతం పుంజుకున్నప్పటికీ, కొన్ని ప్రాం తాలలో అధిక వర్షాలు కురిస్తే, మరికొన్ని ప్రాం తాలు ఇంకా లోటును ఎదుర్కొంటూనే ఉన్నాయి. జులైలో మెరుగుదల కనిపించినప్పటికీ, ఆగస్టులో వర్షపాతం సాధారణ స్థాయికి దిగువన, అంటే లాంగ్ పీరియడ్ వరేజ్ (ఎల్‌పిఎ)లో సుమారు 94శాతం మాత్రమే ఉండే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. రుతుపవనాల ద్వితీ యార్ధంలో ఎల్ నినో మితమైన నుంచి బలమైన స్థాయికి చేరుకోవచ్చని, ఇది వర్షపాత పంపిణీలో అనిశ్చితిని పెంచుతుందని వాతావరణ శాఖ పేర్కొంది.

ఆగస్టు- అక్టోబర్ మధ్య కీలక ప్రాంతాలలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత క్రమరాహిత్యాలు 2.9 డిగ్రీల సెల్సియస్‌ను దాటవచ్చని, ఇది బలమైన ఎల్ నినోను సూచిస్తున్నట్లు డబ్ల్యుఎంఒ తెలిపింది.

అతి తీవ్రమైన ఉష్ణోగ్రతలు, కార్చిచ్చు లు, రికార్డు స్థాయి సముద్రపు ఉష్ణోగ్రతలతో ఇప్ప టికే సతమతమవుతున్న భూమికి ఈ వాతావరణ దృగ్విషయం మరింత ఆందోళన కలిగిస్తోందని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ హెచ్చరించారు. 'ఎల్ నినో కేవలం తలుపు తట్టడం లేదు. నేరుగా ఇంట్లోకి వచ్చేసి మంటలు పెం చుతోంది. ఇది కేవలం ట్రైలర్ మాత్రమే, రాబోయే రోజుల్లో మానవాళి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత భయానకంగా మారనుంది' అని ఐక్య రాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హెచ్చరించారు.

సాధారణంగా ఎల్ నినో ప్రతి 2 నుండి 7 సంవ త్సరాలకు ఒకసారి సంభవిస్తుంది. ఇది దాదాపు ఒక సంవత్సరం పాటు కొనసాగుతుంది. వాతా వరణ సమాచారాన్ని కేవలం వినడమే కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యం అని డబ్ల్యుఎంఒ సెక్రటరీ జనరల్ సెలెస్టే సాలో తెలి పారు. 'వాతావరణ మార్పుల నుంచి ఉపద్ర వాలను నివారించాల్సింది మనుషులే. ప్రభు త్వాలు, ప్రజలు ఇప్పుడే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి' అని ఆమె సూచించారు.

# కేంద్రం వద్ద 2,530 కి.మీ. రేంజ్ క్షిపణి

## 6, 7 తేదీల్లో పరీక్షించే అవకాశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** హిందూ మహాసముద్రంలో భారత్ మరో లాంగ్ రేంజ్ క్షిపణి ప్రయోగానికి రంగం సిద్ధంచేస్తోంది. ఈ నెల 6, 7 తేదీల్లో ఈ టెస్ట్ జరిగే అవకాశం ఉంది. దాదాపు 2,530 కిలోమీటర్ల పరిధిని లక్ష్యంగా చేసుకుని ఈ పరీక్ష జరగనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి భారత అధికారులు ఇప్పటికే గగనతలం, సముద్ర మార్గాలకు వర్తించేలా నోటమ్ (నోటీస్ టు ఎయిర్‌మెన్) హెచ్చరికలను సైతం జారీ చేశారు. ఈ తాజా పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భద్రతా నియమాల ప్రకారం ఏదైనా క్షిపణిని పరీక్షించే సమయంలో ఆ ప్రాంతంలో ప్రయాణించే పౌర విమానాలు, రవాణా నౌకల భద్రత కోసం ఇలాంటి నోటీసులను జారీ చేస్తుం టారు. ఈ నిర్దేశిత కారిడార్ సాధారణంగా ఒడిశా తీరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ద్వీపంతో ముడిపడి ఉంటుంది. డిఆర్డీఒ, స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఈ పరీక్షలను సమన్వయం చేయ ను న్నాయి. రక్షణమంత్రిత్వ శాఖ దీన్ని పర్యవేక్షి స్తుంది. ఇది లాంగ్ రేంజ్ మిస్సైల్. అగ్నిసిరీస్‌కు చెందినది గానీ, జలాంతర్గామి నుంచి ప్రయో గించే కె-4 బాలిస్టిక్ క్షిపణి అధునాతన వెర్షన్ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. భారత్ వద్ద ఇప్పటికే 5,000 కిలోమీటర్ల వ్యూహాత్మక పరిధి గల అగ్ని 5 వంటి అత్యాధునిక క్షిపణులు అందుబాటులో ఉన్నాయి. సముద్ర ఆధారిత అణు నిరోధక సామర్థ్యాన్ని బలోపేతం చేయ డంలో ఈ తాజా పరిధి చాలా కీలకం కానుంది. హిందూ మహాసముద్ర ప్రాంతం భౌగోళికంగా భారత్ రక్షణకు అత్యంత వ్యూహాత్మకమైనది పొరుగునే ఉన్న చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సవాళ్లను తిప్పికొట్టడానికి ఈ లాంగ్ రేంజ్ క్షిపణులు రక్షణ కవచంలా పనిచేస్తాయి. భూమి, ఆకాశం, జల మార్గాల నుండి పరస్పర దాడులను అడ్డుకోగల న్యూక్లియర్ ట్రయాడ్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి భారత్ ప్రయ త్నిస్తోంది. ఇందులో భాగంగానే తాజా మిస్సైల్ టెస్ట్ నిర్వహించనుంది.

# 20వేల డాలర్లు చెల్లిస్తేనే వీసాలు

## 50 దేశాలపై అమెరికా 'బాండ్' బాంబ్



**వాషింగ్టన్, ఆగస్టు 1 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ విషయంలో పిడుగులాంటి వార్త చెప్తారో తెలియని పరిస్థితి నెలకొంది. తాజా గా ఆయన యంత్రాంగం 50 దేశాలపై వీసా బాండ్ బాంబ్ వేసింది. బి-1 (వ్యాపారం), బీ-2 (పర్యాటకం) వీసాల జారీకి శాశ్వత వీసా బాండ్ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చింది. దీనికింద ఆ దేశాల పర్యాటకులు 20 వేల డాలర్ల బాండ్ సమర్పిం చాల్సి ఉంటుంది. యుఎస్ వీసా బాండ్ ప్రోగ్రామ్ తొలుత పైలట్ కార్యక్రమంగా ప్రారంభమైంది. ఇప్పుడు యుఎస్ ప్రభుత్వం దీనికి కొన్ని మా ర్పులు చేసి, విస్తృత స్థాయిలో అమల్లోకి తీసుకు వస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. 50 నిర్దేశిత దేశాల నుంచి వ్యాపారం, పర్యాటకం వంటి తాత్కాలిక పనుల కోసం వచ్చే సందర్శకులు కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఈ నెల 3 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ ప్రోగ్రామ్ వల్ల వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉండిపోయేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపో యిందని అధికారులు గుర్తించారు. దీంతో దీనిని శాశ్వతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఫెడరల్ రిజిస్టర్ నోటీసు ప్రకారం పైలట్ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన దరఖాస్తుదారులు బాండ్ రూపంలో డిపాజిట్ చేసే మొత్తం 5,000డాలర్లు, 10 వేల డాలర్లు, గరిష్ఠ మొత్తం 15 వేల డాలర్లుగా ఉంది. తుది నిబంధనల్లో 5,000 డాలర్ల ఆప్షన్‌ను తొలగించారు. గరిష్ఠ మొత్తాన్ని 20 వేల డాలర్లకు పెంచారు.

**ఈ నిబంధనలు ఎవరికంటే?:** వీసా ఓవర్ స్టే రేటు ఎక్కువగా ఉన్న 50 దేశాల పౌరులకు ఈ నిబం ధనలు వర్తిస్తాయి. ఈ జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా దేశాలు ఉన్నాయి. భారత్ పేరు లేకపోవడం ఊరటనిచ్చే విషయం. ఈ బాండ్ పరిధిలోకి వచ్చే ప్రయాణికులు కేవలం కమర్షియల్ విమానాల్లోనే అమెరికాకు రాకపోకలు సాగించాలి. ఇక, వీసా తిరస్కరణకు గురైన సం దర్భంలో, నిర్దేశిత గడువులోగా అమెరికాలో పను లు ముగించుకొని వెళ్లిన సమయంలో ఈ బాండ్ మొత్తం రీఫండ్ అవుతుంది. వీసా గడువు దాటి నా అక్కడే ఉంటే ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుంది.

# పేపర్ లీకేజిల కట్టడి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026 పేరుతో రూ పొందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనం తరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్య సభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెం టనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ప్రభుత్వం. ఇటీవల నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన గురించి తెలిసిందే. ఈ ఉద్యమం నేపథ్యంలో కేంద్రం పేపర్ లీకేజీలను అరికట్టేలా కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఇదే అంశంలో 2024లో తెచ్చిన బిల్లుకు సవరణలు తెస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు వ్యతిరేకిం చాయి. ఈ బిల్లు ద్వారా పూర్తిస్థాయిలో పేపర్ లీకేజీలను అరికట్టలేమని ప్రతిపక్షాలు వ్యాఖ్యా నించాయి. పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లే కొత్త బిల్లును రూపొందించామని కేంద్రం సమర్థిం చుకుంది. కొత్త బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధిస్తారు. పేపర్ లీకేజీ కేసులను విచారించేందుకు ప్రతి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తా రు. 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ఈ కోర్టులు నిరంతరం పని చేస్తాయి. పాతబిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే వ్యక్తి గతంగా రూ.10లక్షల వరకు జరిమానా విధిం చేవారు. కొత్త బిల్లు ప్రకారం రూ.50 లక్షల వరకు జరిమానావిధిస్తారు. ఒకవేళ సంస్థలు, వ్యవస్థీకృ తంగా నేరానికి పాల్పడితే రూ.10 కోట్ల వరకు జరిమానా విధిస్తారు. గతంలో గరిష్టంగా మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు శిక్ష విధించేవారు. ఇప్పుడు ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష విధి స్తారు. ఇంతకుముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు పేపర్ లీకేజీ కేసులపై విచారణ జరిపేది. కానీ, ఇకపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలు ఈ కేసుల్ని విచా రిస్తాయి. గతంలో పేపర్ లీకేజీ కేసుల విచా రణకు కాల పరిమితి అంటూలేదు. కొత్తబిల్లు ప్రకారం ఈకేసుల విచారణనురెండునెలల్లో పూర్తి చేయాలి.

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## సెక్యూరిటైజేషన్ 2002 చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.

రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేదీ మరియు మొత్తం | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 24630000083860, గుడె కృష్ణ (రుణగ్రహీత), గుడె సుబ్బలక్ష్మి (సహ-రుణగ్రహీత), | 05-జూన్-26 రూ. 4,97,565/- నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే 04-జూన్-26 నాటికి | సర్వే నం. 46లో, హుక్కుంపేట గ్రామ పంచాయతీ, హుక్కుంపేట గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ మండలం, శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉన్న స్థలం మరియు డాబా ఇల్లు D.No. 104-11-430. దీని విస్తీర్ణం 40.33 చదరపు గజాలు లేదా 33.72 చదరపు మీటర్లు, ఈ ఆస్తి ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 40.33 చదరపు గజాల లేదా 33.72 చ.మీ. స్థలం మరియు అందులో ఉన్న RCC డాబా ఇల్లు; దీనితో పాటు తలుపులు, ద్వారబంధాలు, సీలింగ్, విద్యుత్ కనెక్షన్, నీటి వసరులు, సాధారణ దారులు మరియు అన్ని సాధారణ అనుబంధ హక్కులు కలిగి ఉంటుంది. |
| (లోన్ ఎ/సి నెం.) 24660000116440, హెచ్. మస్తాన్ (రుణగ్రహీత), ఎస్. తారిబీ (సహ-రుణగ్రహీత), | 09-జూన్-26 రూ. 3,42,859/- మూడు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 09-జూన్-26 నాటికి | చిత్తూరు జిల్లా - చిత్తూరు రూరల్ సబ్-డిస్ట్రిక్ట్ - చిత్తూరు జిల్లా పరిషత్ గంగాధర నెల్లూరు మండలం - వింజం గ్రామ పంచాయతీ - వింజం గ్రామం - అవలకంద్రిగ గ్రామ కంఠం, సర్వే నం. 852 - RCC ఇల్లు మరియు స్థలం. ఈ స్థలం యొక్క కొలతలు: తూర్పు నుండి పడమరకు 15 అడుగులు లేదా 4.575 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 45.4 అడుగులు లేదా 12.75 మీటర్లు. 680 చదరపు అడుగులు లేదా 75.55 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిలో నిర్మించిన 339.90 చదరపు అడుగుల విస్తీర్ణం గల R.C.C. ఇల్లు, అలాగే ఇతర నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. అసెస్‌మెంట్ నం. 521 మొదలైనవి. |
| (లోన్ ఎ/సి నెం.) 22630000054879, పసుపులేటి శ్రీనివాస రావు (రుణగ్రహీత), పసుపులేటి శివ నాగేశ్వర రావు (సహ-రుణగ్రహీత), పసుపులేటి స్వాతి (సహ-రుణగ్రహీత), పసుపులేటి అంజమ్మ (సహ-రుణగ్రహీత) | 12-జూన్-26 రూ. 12,72,811/- పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, తెనాలి పశ్చిమ ఉప-జిల్లా, తెనాలి మండలం, సంగంజాగర్లమూడి గ్రామ పంచాయతీ, సంగంజాగర్లమూడి గ్రామం, సర్వే నం. 108/7, ఇంటి నం. 4-84 సమీపంలో, 101 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. |
| (లోన్ ఎ/సి నెం.) 22630000058152, సిద్ధ యేసు ప్రసాద్ (రుణగ్రహీత), సిద్ధ పద్మ (సహ-రుణగ్రహీత), సిద్ధ చక్రరావు (సహ-రుణగ్రహీత) | 12-జూన్-26 రూ. 7,29,044/- ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | కాకినాడ జిల్లా, పిఠాపురం SRO పరిధిలోని గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో, సర్వే నంబర్ 395లో, ఇంటి నంబర్ 7-101 సమీపంలో ఉన్న 119.16 చదరపు గజాల ఖాళీ స్థలం. దీని సరిహద్దుల మధ్య 119.16 చదరపు గజాల ఖాళీ స్థలం, సాధారణ దారులు, నీటి పారుదల మార్గాలు మరియు అన్ని రకాల అనుబంధ హక్కులు కలిగి ఉంటుంది. |
| (లోన్ ఎ/సి నెం.) 22660001284088, N కేశవయ్య (రుణగ్రహీత), N స్వర్ణలత (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 8,05,659/- ఎనిమిది లక్షల ఐదు వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ సబ్-డిస్ట్రిక్ట్, రామచంద్రాపురం మండలం, నెన్నూరు గ్రామం. సర్వే నంబర్ 11/2, అసెస్‌మెంట్ నంబర్ 320 (పాత ఇంటి నంబర్ 1-320, ప్రస్తుత ఇంటి నంబర్ 1-259, అసెస్‌మెంట్ నంబర్ 288 లోని RCC ఇల్లు. ఈ RCC ఇంటి కొలతలు: తూర్పు-పడమర దిశలలో ఇరువైపులా 23 అడుగులు లేదా 7.015 మీటర్లు, ఉత్తర-దక్షిణ దిశలలో ఇరువైపులా 24 అడుగులు లేదా 7.32 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 550 చదరపు అడుగులు లేదా 61.33 చదరపు గజాలు; ఇంటి ప్లింత్ ఏరియా 552 చదరపు అడుగులు. |
| (లోన్ ఎ/సి నెం.) 23630000020392, రెడ్డిపోగు అయ్యస్వాములు (రుణగ్రహీత), రెడ్డిపోగు జయమ్మ (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 12,54,385/- పన్నెండు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లా పరిధిలోని ఆస్తి వివరాలు: కర్నూలు నగరం, ధర్మపేట ప్రాంతం, వార్డు నం. 40, సర్వే నం. 77/2 లోని ఇంటి నం. 40/787/6/B (అసెస్‌మెంట్ నం. 1016006371) వద్ద గల 49.00 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్ - 400 చదరపు అడుగులు. |
| (లోన్ ఎ/సి నెం.) 23660002166452, గారిక శ్రీనివాసరావు (రుణగ్రహీత), గారిక వరలక్ష్మి (సహ-రుణగ్రహీత), గారిక పద్మావతి (సహ-రుణగ్రహీత) | 12-జూన్-26 రూ. 10,14,067/- పది లక్షల పద్నాలుగు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | సర్వే నం. 343/2A లోని 96.8 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఆస్తి అసెస్‌మెంట్ నం.858 అనిగండ్లపాడు గ్రామం, అనిగండ్లపాడు గ్రామ పంచాయతీ పరిధి, పెనుగంచిప్రోలు మండలం, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రీ, ఎన్.టి.ఆర్ కృష్ణా జిల్లాలో ఉన్న డోర్ నం. 5-58 గల ఆస్తి హద్దులతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001395945, గొడపేరు మాలకొండయ్య (రుణగ్రహీత), గొడపేరు లక్ష్మి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 6,84,617/- రూ. ఆరు లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పదిహేడు మాత్రమే 11-జూన్-26 నాటికి | ఆస్తి నం. 9646/2024, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు ఆర్.డి., కందుకూరు ఎస్.డి. వలేటివారిపాలెం మండలం, లింగపాలెం గ్రామ పంచాయతీ, లింగపాలెం గ్రామం, నవాబుపాలెం రెవెన్యూ గ్రామకంఠం, సర్వే నం. 227/4; తూర్పు-దక్షిణం 40 అడుగులు మరియు పడమర-ఉత్తరం 40 అడుగుల కొలతలతో మొత్తం 177.77 చదరపు గజాల విస్తీర్ణం, అలాగే అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001343204, పోట్లూరి లక్ష్మయ్య (రుణగ్రహీత), పోట్లూరి శివపార్వతి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 6,35,229/- రూ. ఆరు లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల ఇరవై తొమ్మిది మాత్రమే 11-జూన్-26 నాటికి | ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్‌డి., అమ్మనబ్రోలు ఎస్.డి., నాగులుప్పలపాడు మండలం, కనపర్తి గ్రామం, సర్వే నం. 737లో ఉన్న స్థలం; మొత్తం 242 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 504 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఇల్లు. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001802442, బొల్ల సుధాకర్ (రుణగ్రహీత), బొల్ల సత్యవేణి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 7,95,217/- ఏడు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల పదిహేడు రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | పశ్చిమ గోదావరి జిల్లా, నిడ్దాపురం సబ్-డివిజన్, ఇరగవరం మండలం, కాకుల ఇల్లిందలపర్రు గ్రామం, R.S. నం. 29-10లో, డోర్ నం. 3-179 కలిగిన 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. సరిహద్దులు (అసలు అమ్మకపు పత్రం, డాక్యుమెంట్ నం. 9170/2024 ప్రకారం): పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన మొత్తం 121 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం. |
| (లోన్ ఎ/సి నెం.) 24660001947468, బంటుమిల్లి సతీష్ బాబు (రుణగ్రహీత), బంటుమిల్లి సుశీల (సహ-రుణగ్రహీత), | 11-జూన్-26 రూ. 10,55,169/- పది లక్షల యాభై ఐదు వేల నూట అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | ఏలూరు జిల్లా, పెట్లూరు సబ్-డివిజన్, పెదపాడు మండలం, వట్లూరు పంచాయతీ, వట్లూరు గ్రామం, డోర్ నం. 12-2 వద్ద, R.S. నం. 458/1లో ఉన్న 228.33 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులోని RCC డాబా భవనం మరియు సరిహద్దులు తూర్పు నుండి పడమర మరియు ఉత్తరం నుండి దక్షిణం మొత్తం 228.33 చ.గ. ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 24660002356073, పట్నాన మణికంఠ (రుణగ్రహీత), పట్నాన జానకి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 5,39,734/- రూపాయలు ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై నాలుగు మాత్రమే 11-జూన్-26 నాటికి | రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నం. 5936/2024 ద్వారా కలిగి ఉన్న ఖాళీ స్థలం ఆస్తి. ఇది విజయనగరం జిల్లా, వంగర మండలం, ఎం.సీతారాంపురం పంచాయతీ, ఎం.సీతారాంపురం (M.S.R. Puram) రెవెన్యూ గ్రామం, పాలకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంది; ప్రస్తుతం శ్రీ పట్నాన మణికంఠ తండ్రి: మురళి గారికి చెందింది. షెడ్యూల్ ఆస్తి వివరాలు: రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నం. 5936/2024 కలిగిన ఖాళీ స్థలం; ఈ ఖాళీ స్థలం గ్రామకంఠం సర్వే నం. 79-3 పరిధిలో ఉంది; ఇది విజయనగరం జిల్లా, వంగర మండలం, ఎం.సీతారాంపురం పంచాయతీ, ఎం.సీతారాంపురం (M.S.R. Puram) రెవెన్యూ గ్రామం, పాలకొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంది; కొలతలు: తూర్పు-పడమర 30.11 అడుగులు లేదా 3.35 మీటర్లు, ఉత్తర-దక్షిణం 46 అడుగులు లేదా 14.02 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 56.22 చదరపు గజాలు లేదా 47.22 చదరపు మీటర్లు; దీనికి ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి. |
| (లోన్ ఎ/సి నెం.) 24660002413736, కోడమంచిలి మల్లికార్జునరావు (రుణగ్రహీత), కోడమంచిలి శాంతకుమారి (సహ-రుణగ్రహీత), | 12-జూన్-26 రూ. 7,81,380/- ఏడు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 11-జూన్-26 నాటికి | ఆస్తి వివరాలు: డోర్ నం. 6-232, ఆర్‌ఎస్ నం. 251-5, విస్తీర్ణం 144.71 చదరపు గజాలు, చోపెల్ల గ్రామం, ఆలమూరు మండలం ఆలమూరు సబ్-రిజిస్ట్రీ పరిధి; ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా మొత్తం 144.71 చదరపు గజాల విస్తీర్ణం గల ఆస్తి. |
| (లోన్ ఎ/సి నెం.) 23660002279579, షేక్ ముర్తుజా (రుణగ్రహీత), షేక్ దౌలత్ బీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 7,79,907/- ఏడు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల ఏడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | స్థిరాస్తి వివరాలు: సర్వే నం. 368/B, ఇంటి నం. 19-175/2/2, 19వ వార్డు, అసెస్‌మెంట్ నం. 6175, వెల్గోడు గ్రామ పంచాయతీ & గ్రామం, వెల్గోడు మండలం, నంద్యాల జిల్లా బండిఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి; విస్తీర్ణం: 66.10 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం: 445.31 చదరపు అడుగులు. సరిహద్దులు/కొలతలు: తూర్పు-పడమర: 13 అడుగుల 11 అంగుళాలు; ఉత్తర-దక్షిణం: 42.9 అడుగులు మరియు అంగుళాలు; మొత్తం విస్తీర్ణం: 66.10 చదరపు గజాలు. |
| (లోన్ ఎ/సి నెం.) 23660001584292, శ్రీమతి బందారు సుజాత - దివంగత శ్రీ బందారు లక్ష్మణరావు గారి భార్య మరియు చట్టపరమైన వారసురాలు (సహ-రుణగ్రహీత & దివంగత శ్రీ బందారు లక్ష్మణరావు - రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసురాలు), | 16-జూన్-26 రూ. 1,33,244/- ఒక లక్షా ముప్పై మూడు వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | కొండపల్లి గ్రామం, కొండపల్లి గ్రామ పంచాయతీ పరిధి, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఎన్.టి.ఆర్ జిల్లాలోని R.S.No. 293/1లో గల 48.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనంతో కూడిన ఆస్తి దీని సరిహద్దులు... |
| (లోన్ ఎ/సి నెం.) 24660000883374, ఒడుగు రమేష్ (రుణగ్రహీత), ఒడుగు సునీత (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 6,55,721/- ఆరు లక్షల యాభై ఐదు వేల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | కృష్ణా జిల్లా - మచిలీపట్నం SRO - మచిలీపట్నం మండలం - బందరుకోట, D.No.31/40-A వద్ద గల 81.66 చదరపు గజాల విస్తీర్ణంలోని ఆస్తి మరియు అందులోని RCC భవనం, అలాగే అన్ని రకాల అనుబంధ హక్కులతో కూడిన ఆస్తి దీని సరిహద్దులు... |
| (లోన్ ఎ/సి నెం.) 24630000021458, తిరుమల చిట్టాబతుల (రుణగ్రహీత), చిట్టాబతుల స్నేహ దివ్య శ్రీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 23,40,407/- ఇరవై మూడు లక్షల నలభై వేల నాలుగు వందల ఏడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | S.P.S.R నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్ సబ్-రిజిస్ట్రార్ పరిధి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, వావిలేటిపాడు సర్వే నం. 127-1, 134-2, 126 లలో D.T.C.P నెల్లూరు వారిచే L.P.No. 109/2007/Ro/Nlr ద్వారా ఆమోదించబడిన లేఅవుట్ "సత్యం జి నగర్" I-బ్లాక్ ప్లాట్లు; ఇందులో ప్లాట్ నం. 08; 33.33 అంకణాలు, ప్లాట్ నం. 09; 33.33 అంకణాలు, ప్లాట్ నం. 10; 33.33 అంకణాలు, ప్లాట్ నం. 11; 33.33 అంకణాలు - మొత్తం 133.32 అంకణాలు లేదా 1066.56 చదరపు గజాల స్థలం ఉంది. ఇందులో 'A-షెడ్యూల్'గా 4.44 అంకణాలు లేదా 35.52 చదరపు గజాల అవిభాజ్య వాటా కలిగి ఉండి, "గణపతి నివాస్" నివాస సముదాయంలోని 2వ అంతస్తులో, డోర్ నం. 16/4C-2-223, అసెస్‌మెంట్ నం. 1031132060, ఫ్లాట్ నం. 205 విస్తీర్ణం 1188 చదరపు అడుగుల - కామన్ ఏరియాతో సహా కలిగిన అసంపూర్తి RCC ఫ్లాట్ 'B-షెడ్యూల్'గా ఉంది. ఇది నెల్లూరు రూరల్ మండలం, S.P.S.R నెల్లూరు జిల్లా, వావిలేటిపాడు గ్రామంలో ఉంది. సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 133.32 అంకణాలు లేదా 1066.56 చదరపు గజాల విస్తీర్ణం... సంబంధిత ఆస్తిలో 4.44 అంకణాలు లేదా 35.52 చదరపు గజాల అవిభాజ్య స్థల వాటా మరియు దానికి అనుబంధంగా ఉన్న అన్ని వినియోగ హక్కులు 'A' షెడ్యూల్‌లోని "గణపతి నివాస్" నివాస సముదాయంలో, 2వ అంతస్తులో, డోర్ నం. 16/4C-2-223, అసెస్‌మెంట్ నం. 1031132060, ఫ్లాట్ నం. 205 విస్తీర్ణం 1188 చదరపు అడుగుల - కామన్ ఏరియాతో సహా) కలిగిన R.C.C ఫ్లాట్; దీనికి సంబంధించిన తలుపులు, చట్రాలు, కిటికీలు, రాక్‌లు, విద్యుత్ సామాగ్రి, విద్యుత్ మీటర్, సీలింగ్ సామాగ్రి మొదలైనవి; అలాగే ఉమ్మడి మెట్లు, కారిడార్, లిఫ్ట్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి సదుపాయాలు; 'A' షెడ్యూల్ స్థలంలో 4.44 అంకణాలు లేదా 35.52 చదరపు గజాల అవిభాజ్య స్థల వాటా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 96 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం, మరియు వీటన్నింటికీ సంబంధించిన వినియోగ హక్కులు. |
| (లోన్ ఎ/సి నెం.) 23630000059218, తుమ్మ దయాకర్ (రుణగ్రహీత), తుమ్మ నిరోష (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 5,55,449/- ఐదు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | 19-06-2023 నాటి డాక్యుమెంట్ నం. 2489/2023 గల నమోదిత సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం, తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, సూళ్లూరుపేట మండలం, కోటపోలూరు గ్రామ పంచాయతీ, కోటపోలూరు గ్రామంలోని ఇంటి స్థలం విస్తీర్ణం: 1255.5 చదరపు అడుగులు లేదా 139.5 చదరపు గజాలు లేదా 116.622 చదరపు మీటర్లు లేదా 17 అంకణాలు మరియు 31.5 చదరపు అడుగులు మరియు సర్వే నం. 225లో ఉన్న 208 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC టెర్రస్ భవనం అసెస్‌మెంట్ నం. 1360 ఈ ఆస్తికి సంబంధించినవి. ఇది నారాయ్య కుమారుడు తుమ్మ దయాకర్ గారికి చెందినది. విద్యుత్ సర్వీస్ నం. 3631246000305. |
| (లోన్ ఎ/సి నెం.) 21630000011572, జి. బాబు (రుణగ్రహీత), పుంగవనం చిత్ర (సహ-రుణగ్రహీత), బి. దళపతి (సహ-రుణగ్రహీత) | 16-జూన్-26 రూ. 8,90,125/- ఎనిమిది లక్షల తొంభై వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చిత్తూరు గ్రామం, సర్వే నంబర్ 275-10 మొత్తం విస్తీర్ణం 1.06 ఎకరాలలో భాగం. చిత్తూరు పట్టణం, టెలిఫోన్ కాలనీ (Seg1); పాత మున్సిపల్ డోర్ నంబర్ 27-1062; ప్రస్తుతం ఖాళీ స్థలం. దీని సరిహద్దులు: తూర్పు-పడమర 48 అడుగులు లేదా 14.630 మీటర్లు, ఉత్తర-దక్షిణం 20 అడుగులు లేదా 6.096 మీటర్లు; మొత్తం 960 చదరపు అడుగులు లేదా 106.67 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం. |
| (లోన్ ఎ/సి నెం.) 23660000565745, తాతిరేటి శ్రీనివాసులు (రుణగ్రహీత), మణికాల వాణి (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 3,99,241/- మూడు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి - కొత్తపట్నం మండలం - కొత్తపట్నం గ్రామ పంచాయతీ ప్రాంతం - అల్లూరు కొత్తపట్నం గ్రామకంఠం, సర్వే నం. 1446. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 1307 చదరపు అడుగులు లేదా 18.11 గజాలు (గడీలు) లేదా 145.22 చదరపు గజాలు లేదా 121.405 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం (అన్ని రాకపోకల మరియు సులభతర వినియోగ హక్కులతో సహా). |
| (లోన్ ఎ/సి నెం.) 21660000601332 & 22660001441323, చొప్పల విజయ బాబు (రుణగ్రహీత), చొప్పల అరుణ కుమారి (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 10,13,294/- పది లక్షల పదమూడు వేల రెండు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | సంబంధిత R.S.No.131-2 పరిధిలోని మొత్తం 1 ఎకరం 09 సెంట్ల విస్తీర్ణంలో, 0 ఎకరాల 07 1/4 సెంట్లు అంటే 350.0 చదరపు గజాలు విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న డోర్ నం. 3-67/1 కలిగిన R.C.C. భవనం. తూర్పు గోదావరి జిల్లా, మల్కిపురం సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామం, గొంది గ్రామ పంచాయతీ ప్రాంతం, R.S.No. 131-2లో ఉన్న ఆస్తి వివరాలు హద్దులు మరియు కొలతలు: మొత్తం 1 ఎకరం 09 సెంట్ల విస్తీర్ణంలో, సర్వే నంబర్ 131-2 కింద ఉన్న 0 ఎకరాల 07 1/4 సెంట్లు (అంటే 350.9 చదరపు గజాలు విస్తీర్ణంలోని జిరాయితీ మెట్ట భూమి మరియు అందులో ఉన్న D.No. 3-67/1 కలిగిన R.C.C. భవనం. |
| (లోన్ ఎ/సి నెం.) 24630000073439, దాసి నాగ రాజు (రుణగ్రహీత), దాసి స్వర్ణ లత (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 6,50,828/- రూపాయలు ఆరు లక్షల యాభై వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే 15-జూన్-26 నాటికి | కృష్ణా జిల్లా, మొవ్వ SRO పరిధిలోని మొవ్వ మండలం, కోసూరు గ్రామం ప్రాంతంలో, R.S.No. 734-1, D.No. 2-6 వద్ద 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దాని హద్దులు... |
| (లోన్ ఎ/సి నెం.) 24660002510964, కనకమేడల సాయి కుమార్ (రుణగ్రహీత), తలడి భువన శ్రీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 9,38,243/- తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | పెదవేగి రెవెన్యూ గ్రామం, గర్లమడుగు గ్రామ పంచాయతీ, పెదవేగి మండలం, ఏలూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా పరిధిలోని డోర్ నం. 4-517 వద్ద, RS నం. 919లో ఉన్న 145.0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే కట్టడాలు. |
| (లోన్ ఎ/సి నెం.) 24660002698078, డేవిడ్ షరీఫ్ షేక్ (రుణగ్రహీత), షేక్ ముంతాజ్ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 5,27,803/- ఐదు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల మూడు రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | విజయవాడ జిల్లా NTR జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాయకాపురం గ్రామం, బ్లాక్ నం. 29లో ఉన్న ప్లాట్ నం. 791; 36.0 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులోని కట్టడాలు డోర్ నం. 77-29/1-20, పాత అసెస్‌మెంట్ నం. 44551, కొత్త అసెస్‌మెంట్ నం. 158304. ఇది పాత RS నం. 8P, 46, 47, 48, 57, 58, 59, 60P, 63P, 80P, 85 మరియు కొత్త RS నం. 59/1A పరిధిలో ఉంది. |
| (లోన్ ఎ/సి నెం.) 25630000014950, జి. మనోజ్ (రుణగ్రహీత), ఎం. తేజశ్రీ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 5,62,876/- ఐదు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే 15-జూన్-2026 నాటికి | చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గిరింపేట గ్రామం గ్రామకంఠం, సర్వే నంబర్ 158/1; చిత్తూరు పట్టణం, గిరింపేట, దుర్గా నగర్ కాలనీ (సెగ్మెంట్-1), ఇంటి నంబర్ 4-1848 పక్కన ఉన్న 88.88 చదరపు గజాల స్థలం. దీని సరిహద్దుల మధ్య కొలతలు: తూర్పు-పడమర దిశలో 25 అడుగులు లేదా 7.625 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణ దిశలో 32 అడుగులు లేదా 9.76 మీటర్లు కలిగి, మొత్తం 88.88 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం. |
| (లోన్ ఎ/సి నెం.) 25630000022595, దుపాటి మరియాబాబు (రుణగ్రహీత), దుపాటి మరియమ్మ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 3,91,968/- మూడు లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూన్-2026 నాటికి | పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, వినుకొండ సబ్-జిల్లా, బొల్లాపల్లి మండలం, పేరురుపాడు గ్రామ పంచాయతీ & గ్రామం, సర్వే నం. 31-2, ఇంటి నం. 3-96/B, అసెస్‌మెంట్ నం. 931, విస్తీర్ణం: 93.33 చదరపు గజాలు. విద్యుత్ ఫిక్చర్లు, విద్యుత్ మీటర్లు, చెక్క సామాగ్రి మరియు ఇంటికి సంబంధించిన ఇతర అనుబంధ వస్తువులతో కూడిన RCC డాబా ఇల్లు. దీని సరిహద్దులు: RCC స్లాబ్, 300 చ.అ. తూర్పు-పడమర మరియు ఉత్తర-దక్షిణ దిశలలో మొత్తం 839.97 చదరపు అడుగుల విస్తీర్ణం అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (లోన్ ఎ/సి నెం.) 23660001018789 & 22660000295824, చలం వర్ల కనకదుర్గ (రుణగ్రహీత), చలం వర్ల శ్యామ్ వెంకట శశిభూషణ్ (సహ-రుణగ్రహీత), | 16-జూన్-26 రూ. 11,29,870/- పదకొండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే 15-జూన్-26 నాటికి | పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం SRO పరిధిలోని ఉంగుటూరు మండలం, బదంపూడి గ్రామ పంచాయతీ, బదంపూడి గ్రామం, R.S. నం. 127/1 లోని D. నం. 4-118 గల స్థలం మరియు అందులోని RCC భవనం విస్తీర్ణం: 144 చదరపు గజాలు / 121 చదరపు మీటర్లు. |
| (లోన్ ఎ/సి నెం.) 21630000019768, పాలిపిల్లి అరుణ్ కుమారి (రుణగ్రహీత), పాలిపిల్లి ముత్యాలు (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 5,67,263/- ఐదు లక్షల అరవై ఏడు వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | రిజిస్ట్రేషన్ నం. 535/2021 గల 08-01-2021 నాటి రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ మరియు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం. 4359/2021 గల 29-07-2021 నాటి రిజిస్టర్డ్ సవరణ పత్రం ప్రకారం; విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, నెల్లిమర్ల గ్రామం, S నం. 100/4 పరిధిలోని 84 చదరపు గజాల స్థలం SRO నెల్లిమర్ల పరిధి. |
| (లోన్ ఎ/సి నెం.) 22660000957290 & 23660002183169, విభూది అప్పుల రామూర్తి (రుణగ్రహీత), వి. పార్వతి (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 4,53,213/- నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల పదమూడు రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | చిత్తూరు జిల్లా - పలమనేరు సబ్-డిస్ట్రిక్ట్ - చిత్తూరు జడ్.పి. - పలమనేరు మండలం మరియు మండల పరిషత్ - కరిడిమడుగు గ్రామ పంచాయతీ - కరిడిమడుగు గ్రామ ఖాతాలు - నలగంపల్లి గ్రామం - గ్రామకంఠం సర్వే నం. 187. సరిహద్దులు: తూర్పు నుండి పడమరకు 30 అడుగులు లేదా 9.144 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి 29 అడుగులు లేదా 8.839 మీటర్లు కొలతలు కలిగిన స్థలం. మొత్తం విస్తీర్ణం 870 చదరపు అడుగులు లేదా 96.66 చదరపు గజాలు. |
| (లోన్ ఎ/సి నెం.) 22660000484689, గంజిమాల గిరీష్ (రుణగ్రహీత), గంజిమాల మాధవి (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 2,14,769/- రెండు లక్షల పద్నాలుగు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | గుంటూరు జిల్లా, తుళ్ళూరు సబ్-రిజిస్ట్రీ, తుళ్ళూరు రెవెన్యూ మండలం, తుళ్ళూరు గ్రామ పంచాయతీ పరిధిలోని తుళ్ళూరు గ్రామంలో ఉన్న ఆస్తి వివరాలు: డోర్ నం. 137/1 అసెస్మెంట్ నం. 2793, బ్లాక్ నం. 1, డి. నం. 40/1B లో 108.9 విస్తీర్ణం కలిగిన స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణం. |
| (లోన్ ఎ/సి నెం.) 22660001436453, కుంచం వెంకటేశ్వర్లు (రుణగ్రహీత), కొండిపోగు జోష్నా కుమారి (సహ-రుణగ్రహీత), | 18-జూన్-26 రూ. 5,70,583/- ఐదు లక్షల డెబ్బై వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే 18-జూన్-26 నాటికి | తిరుపతి జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-జిల్లా, గూడూరు మండలం, కందలి గ్రామ పంచాయతీ పరిధి. రెవెన్యూ సర్వే నంబర్ 88, అసెస్‌మెంట్ నంబర్ 362. ఇందులో 20.30 అంకణాలు లేదా 162.4 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానిలో నిర్మించబడిన 504 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఇల్లు అందులోని నిర్మాణాలు మరియు అమరికలతో సహా. |

తేదీ : 01.08.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

2-8Pg6exHMNWJQETCL_2-8Pg6exHMNWJQETCL.qxd 02/Aug/26 12:23 AM Page 1



# కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వకపోతే ఉద్యమిస్తాం

## రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘాల నేతలు




**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా డెల్టాలో వరి పంటకు తక్షణమే సాగునీరు విడుదల చేసి పంటలను రక్షిలని రైతునేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సకాలంలో సాగునీరివ్వక పోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కృష్ణా డెల్టా పరిధిలో 13 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని వరి సాగు చేస్తున్న రైతాంగాన్ని ముఖ్యంగా 90 పైగా ఉన్న కౌలు రైతులను ప్రభుత్వం తీవ్ర గందరగోళంలోకి నెట్టి వేసిందని, మే 1 నాటికి ఖరీఫ్ సీజన్ ప్రారంభించి నీళ్లు ఇస్తామని, నారుమళ్లు సిద్ధం చేసుకోవాలని, ఏరువాక పండగ చేసుకోవాలని ప్రసార మాధ్యమాల ద్వారా కూటమి ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసి ఇప్పుడేమో నీళ్ళు లేవు వరి సాగు చేయవద్దని చెప్పటం చాలా దుర్మార్గమని ధ్వజమెత్తారు. గత సంవత్సరమే ఆగస్టు నుంచి రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్ నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. ముందస్తుగా ప్రణాళికలు చేసుకోకపోవడం ఈరోజు కృష్ణా డెల్టా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనికి రాష్ట్రప్రభుత్వ విధానాల వైఫల్యమే కారణమేన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య అధ్యక్షతన విజయవాడలోని దాసరి నాగభూషణరావు భవన్‌లో కృష్ణా డెల్టాలోని వరి పంటకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ హామీని నమ్మి పెట్టుబడులు పెట్టిన రైతులకు సాగు నీరు రేపు మాపు అంటూ తేదీలను పొడిగిస్తూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని వరి సాగుకు నీరు ఇవ్వలేమని చెప్పటం రైతాంగాన్ని మోస గించడమేన్నారు. డెల్టా స్థిరీకరణకు సాగునీరివ్వటం కోసం ఏర్పాటు చేసిన పులిచింతల, పట్టిసీమ నీళ్ల వృధా చేసి ఇప్పుడు నీళ్ల లేవు అని చేతులెత్తేయటం సరైంది కాదని ధ్వజమెత్తారు. వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పట్టిసీమ నీళ్లు, పైన నుంచి కృష్ణా నదిలోకి వస్తున్న నీటితో వరి పంట సాగు చేయవచ్చని కానీ ప్రభుత్వం అనాలోచితంగా వరి సాగు చెయ్యొద్దని చెప్పటం అవగాహన రహిత్యమన్నారు. తక్కువ నీరు ఉన్న సమయంలో కూడా వరి పండించిన అనుభవాలు ఉన్నాయని వీటిని విస్మరించడం బాధాకరమన్నారు. ఆలోచన పరుల వేదిక కన్వీనర్ రిటైర్డ్ డిజి ఎబి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కృష్ణా డెల్టాలో వరి సాగు చేసే రైతులకు సాగునీరు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం, పంట కాలవల తవ్వకం, ఇప్పటికే ఉన్న పంట కాలవల్లో పూడికలు తీయటం, మరమత్తులు నిర్వహించడం తదితర పనులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎగువ ప్రాంతాల్లో కృష్ణా నదిపై ఎటువంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టులను నిర్మిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం గుడ్లప్పగించి చూడటం అన్యాయన్నారు. కృష్ణా నది నీటిపై ఆంధ్రప్రదేశ్ గల హక్కులను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందనన్నారు. భవిష్యత్తులో కృష్ణా నది నీరు మన రాష్ట్రానికి అందకుండా పోయే ప్రమాదాలు ఏర్పడబోతున్నాయని కృష్ణానదిలో ఉన్న నీటి హక్కుల కోసం వాటి పరిరక్షణ కోసం రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ ప్రత్యామ్నయం చూపించకుండా వరి పంట వేయొద్దని రైతులను నట్టింట ముంచటం సరికాదని ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర నాయకులు అన్నాబత్తుల శివకుమార్ మాట్లాడుతూ పశ్చిమ కృష్ణా డెల్టాలో సుమారు 5 నుంచి 6 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వరి పంట వేయ్యకపోతే ఏ పంటను పండించి బతకాలో తెలియని దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ మాట్లాడుతూ కృష్ణా నదికి చివర ఆయకట్టు ప్రాంతమైన దివిసీమలో నీరు అందక రైతాంగం నష్ట పోతున్నారని ఈ సమస్య పరిష్కారం కావాలంటే ప్రకాశం బ్యారేజీ దిగువన చోడవరం దగ్గర, బొబ్బర్లంక దగ్గర రెండు బ్యారేజీలు నిర్మిస్తే డెల్టా ప్రాంతానికి సాగునీటి సమస్య ఉండదని ఆ రెండు బ్యారేజీలు నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లమల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ డెల్టా స్థిరీకరణ కోసం ఏర్పాటుచేసిన పులిచింతల, పట్టిసీమలో నీళ్ల ఉన్నప్పటికీ సాగుకు నీరు ఇవ్వలేమని చెప్పటం రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు డెల్టా రైతాంగానికి నీరు ఇవ్వటం కోసమే పులిచింతల ప్రాజెక్టు నిర్మించారని, ఆ తర్వాత పట్టిసీమ ఏర్పాటు చేశారని ఈ రెండిట్లో నీరు ఉన్నా డెల్టా రైతులను ఆదుకోవడంలో విఫలం అవుతుందన్నారు

ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య తీర్మానం ప్రవేశ పెడుతూ తక్షణమే ప్రభుత్వం స్పందించి కృష్ణా డెల్టా రైతులకు సాగు నీరు అందించక పోతే ఉద్యమిస్తామన్నారు. బోర్లు సౌకర్యం ఉండి నాట్లు వేసుకున్న రైతులకు విద్యుత్ కనెక్షన్లతో నిమిత్తం లేకుండా నిరంతరాయంగా ఉచిత కరెంటు అందించాలని, విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో పంటలను కాపాడుకోవడానికి వీలుగా రైతులకు సబ్సిడీ డీజిల్ పంపిణీ చేయాలని, వర్షాభావ, సాగునీటి కొరత వలన నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించాలని, రైతులపై భారం మోపకుండా పాత పద్ధతిలో ఉచిత పంటల భీమా పథకాన్ని పునద్దరించాలని, ప్రీమియం మొత్తాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని ఆదుకోవాలన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి శంకర్, న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు కే.పోలారి, ఎస్‌యుసిఐ రాష్ట్ర నాయకులు కే.సుధీర్, న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.రామకృష్ణ, నవ్యాంధ్ర రైతు కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ మన్నవహరి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందరావు, అఖిల భారతరైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్‌వివి సత్యనారాయణ, జాగృతి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరీదు ప్రసాద్, రైతుకూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు సింగోతు నాగేంద్రరావు, ప్రొఫెసర్ విశ్వనాథం, కాంగ్రెస్ కిసాన్ విభాగం రాష్ట్ర నాయకులు తుమ్మల నాగేశ్వరావు, సిపిఐ కార్యవర్గ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు, కృష్ణా జిల్లా సిపిఐ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చుండూరు సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా కౌలురైతుల సంఘం అధ్యక్షులు బుడ్డి రమేష్, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు సూర్యనారాయణరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి వల్రాజు, బి. నాసర్ జి, ఐప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, ఇన్సాప్ రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ జిఎంఆర్‌దే

● రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు



**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం క్రెడిట్‌పై రాజకీయ నాయకులు గొప్పలు చెప్పు కోవడం ఆపాలని సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బోగాపుం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చోరీ అధికార, ప్రతిపక్ష పార్టీల పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈ క్రెడిట్ టిడిపికి గానీ, వైసిపికి గానీ చెందదని, అసలు క్రెడిట్ మొత్తం జిఎంఆర్ సంస్థదేనని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. "భోగాపురం క్రెడిట్ ఎవరిది?" అంటూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన సుదీర్ఘ పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇందులో ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన పలు కీలక పరిణామాలను ఆయన వరుసక్రమంలో వివరించారు. 'కొట్టుకోవడం ఆపండి, ఆ క్రెడిట్ జిఎంఆర్‌ది' అంటూ ప్రారంభించిన ఎబివి, గత టిడిపి ప్రభుత్వ హయాంలో అవసరానికి మించి 5వేల ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం, భూములు కోల్పోతున్న వారి ఆందోళనలకు అప్పటి ప్రతిపక్షం మద్దతివ్వడం వాస్తవమని గుర్తుచేశారు. ఆ తర్వాత భూమిని 3వేల ఎకరాలకు కుదించారని తెలిపారు. తొలుత టెండర్లలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) బిడ్ గెలుచుకున్నా, జిఎంఆర్ కోసం ఆ వేలాన్ని రద్దు చేశారని, అప్పటి పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు బలవంతంగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత నిబంధనలు సవరించి, ముందుగా నిర్ణయించిన ప్రకారమే జిఎంఆర్‌కు ప్రాజెక్టును అప్పగించారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను నిలిపివేసిందని, తర్వాత కాకినాడ సెజ్‌లో జిఎంఆర్ వాటాలను అరబిందో సంస్థకు బదలాయించే ఒప్పందంలో భాగంగా 2023లో పనులను తిరిగి ప్రారంభించడానికి అనుమతించారని ఎబివి వివరించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చాక మంత్రి రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పనులను వేగవంతం చేశారని, కనెక్టింగ్ రోడ్లు, ఇతర సదుపాయాల కోసం పేద రాష్ట్రమైన ఎపి కోట్ల రూపాయలు ఖర్చుచేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఒక బట్టల షాపింగ్ మాల్ ప్రారంభించినట్లు ప్రభుత్వం హడావుడి చేయడం, మీడియాలో అతి ప్రచారంపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

## భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ జగన్‌దే

● వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం క్రెడిట్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌దేనని వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. జగన్ క్రెడిట్‌ను చోరీ చేయ డమే కాకుండా, విమానాశ్రయం విషయంలో అధికార తెలుగుదేశం పార్టీ నేతలు కావాలనే విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయం అంశంపై వైసిపిని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. వైసిపి అధినేత జగన్ వ్యాఖ్యలను టిడిపి నేతలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నారని సజ్జల ధ్వజమెత్తారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్‌బస్సు ఎందుకు? అని జగన్ ఎక్కడా అనలేదని, ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించే సమయంలో ఓ చిన్నారి అడిగిన మాటలను మాత్రమే జగన్ ప్రస్తావించారని, దాన్ని అధికార పార్టీ నేతలు తప్పుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబు కేవలం ఒక నల్లరాయిని తెచ్చి హడావుడిగా శంకుస్థాపన చేసి సరిపెట్టారని సజ్జల విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే భూసేకరణ, పరిహారం చెల్లింపులు, కీలక అనుమతులన్నింటినీ క్లియర్ చేసి శరవేగంగా పనులు జరిపించామని గుర్తుచేశారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన 80శాతం పనులు వైసిపి పాలనలోనే పూర్తయ్యాయని, మిగిలిన కొద్దిపాటి పనులను మాత్రమే ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. కష్టమంతా ఒకరు చేస్తే ఆ క్రెడిట్ మొత్తాన్ని చంద్రబాబు చోరీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మిగిలిన పనులను పూర్తి చేయాల్సిందే కదా అని అన్నారు. భోగాపురం విమానాశ్రయం సాకారమవ్వడంలో నాటి జగన్ ప్రభుత్వ కృషి అత్యంత కీలకమైనదని సజ్జల స్పష్టం చేశారు.

## కూతురితో అసభ్యంగా ప్రవర్తించాడని.. ప్రియుడి మర్మాంగాన్ని కోసేసింది!

● ఆపై పోలీసులకు లొంగిపోయిన నిందితురాలు

● అనంతపురంలో ఘటన... కేసు నమోదు



ఆస్పత్రిలో గాయాల పాలైన సురేష్‌కు చికిత్స

**అనంతపురం(క్రైమ్), ఆగస్టు 1 ప్రభాతవార్త:** సహజీవనం చేస్తున్న ప్రియుడు కన్న కూతురిపై కన్నేసిన కామాంధుడికి ఓ వివాహిత గట్టిగా బుద్ధి చెప్పింది. తల్లి అయినా తన కూతురి జోలికి వస్తే ఎంతకైనా తెగిస్తుందనే ఈ ఘటన ఉదాహరణగా నిలిచింది. ఆ కామాంధుడు చేసిన ఆకృత్యానికి తన స్టైల్‌లో అతనికి చుక్కలు చూపించింది. మరో ఆడ పిల్లకు ఇలా జరగకుండా తగిన గుణపాఠం నేర్పింది. తన ప్రియుడిని కాళ్లు, చేతులు కట్టేసి కూరగాయలు కోసే కత్తితో ఆ ప్రబుద్ధుడి ప్రయివేట్ పార్ట్ కోసేసింది. అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఈ ఉదంతం ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు, అనంతపురంలోని బుడ్డప్పనగర్‌లో సునీత కుటుంబం నివసిస్తోంది. తన భర్త, కూతురితో ఉంది. రాచానపల్లికి చెందిన ఆటో డ్రైవర్ సురేష్‌తో గత 5యేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రియుడు సురేష్ ఎప్పటిలాగే ఇంటికొచ్చాడు. అర్ధరాత్రి వేళ సునీత వాష్ రూమ్‌కి వెళ్ళింది. ఇదే అదునుగా భావించిన సురేష్ ఒంటరిగా వున్న కూతురిపై కన్నేసాడు. ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో భయంతో కేకలు వేసిన కూతురి అరుపులకు వెంటనే అక్కడకు వచ్చిన సునీత ఆగ్రహంతో ఊగిపోయింది. అతడిపై దాడి చేసింది. అంతటితో ఆగకుండా అతని కాళ్లు, చేతులు తాడుతో కట్టేసి అక్కడే వున్న కూరగాయలు కోసే కత్తితో అతని మార్మాంగాన్ని కోసేసింది. తీవ్ర రక్తస్రావానికి గురైన సురేష్‌ను స్థానికులు వెంటనే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం సునీత స్వయంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితుడు, మహిళ, ఆమె కుమార్తె వాంగ్మూలాలను నమోదు చేశారు. అసభ్యంగా ప్రవర్తించాడనే ఆరోపణలు, దాడికి దారితీసిన పరిస్థితులపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన అనంతపురం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## ట్రైనీ ఐపిఎస్ అధికారి ఉదయ్‌కృష్ణారెడ్డిపై డిఒపిటికి అధికారుల లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ట్రైనీ ఐపిఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిపై చర్యలకు జాతీయ పోలీసు అకాడమి అధికారులు డిఒపిటి (కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ)కి లేఖ రాసినట్లు తెలిసింది. సహచర మహిళా ట్రైనీ అధకారిని లైంగికంగా వేధించడం మొదలుకొని , ఆ తరువాత అతనిపై అత్తాపూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు వరకు దారితీసిన పరిస్థితులు, అనంతరం అతను అజ్ఞాతంలో వెళ్లడం, దీని పిదప అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం వరకు అన్ని వివరాలను ఈ లేఖలో అకాడమి అధికారులు పొందుపరచినట్లు తెలిసి ంది. ఉదయ్ కృష్ణారెడ్డిపై గత నెల 18వ తేదీన లైంగిక వేధింపుల కేసు నమోదు కాగా అదే రోజున అతన్ని అకాడమి నుంచి సస్పెండ్ చేశా రు. మరుసటి రోజున అతను బోరబండ మోతీనగర్‌లో తన స్నేహితుడి ఇంట్లో అతిగా మద్యం తాగి అనారోగ్యానికి గురవగా వెంటనే ఆసుప త్రికి తరలించి చికిత్స అందించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. దీని తరువాత అతను ఉన్నట్లుండి అజ్ఞాతంలో వెళ్లాడు. మిర్యాలగూడ వద్ద అరెస్టు చేశారు. ఈ వివరాలను పోలీసు అకాడమి అధికారులు సిటీ పోలీసుల నుంచి అందుకున్నారు. అనంతరం అత నిపై డిఒపిటికి లేఖ ద్వారా తెలిపారని తెలిసింది.

## శ్రీశైలం అడవుల్లో పులి మృతి

● విచారణకు డి.సిఎం పవన్ కల్యాణ్ ఆదేశం



**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాత వార్త ప్రతినిధి:** నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్‌ఎస్‌టిఆర్)లో ఆడ పులి మృతి చెందిన ఘటనపై పర్యావరణ, అటవీ శాఖ మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. 'ఎక్స్' వేదికగా ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ ఘటన తన దృష్టికి వచ్చిందని, ప్రకృతి సమతుల్యతకు పులుల సంరక్షణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఒక పులి ప్రాణం కోల్పోవడం కూడా తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని, మన అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యతను ఈ ఘటన గుర్తు చేస్తోందని అన్నారు. ఈ మృతి వెనుక ఉన్న కారణాలను నిగ్గు తేల్చేందుకు సమగ్రంగా, పారదర్శకంగా విచారణ జరపాలని ఎన్‌ఎస్‌టిఆర్ ఫీల్డ్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు పవన్ తెలిపారు.

'ఇది సహజ మరణమా? లేక వేట, విషప్రయోగం వంటి మానవ తప్పిదాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలి. వన్యప్రాణి సంరక్షణ నిబంధనల ప్రకారం పోస్ట్‌మార్టం, ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించి అసలు కారణాలు తెలుసుకోవాలి' అని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను వెంటనే పెంచాలి, క్షేత్రస్థాయిలో నిఘాను పటిష్ఠం చేయాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనలో ఎవరిదైనా నిర్లక్ష్యం ఉందని తేలితే కఠినమైన చర్యలు తప్పవని, అటవీ, వన్యప్రాణి సంరక్షణకు సంకీర్ణ ప్రభుత్వం కట్టుబడి ఉందని హెచ్చరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల తొమ్మిదేళ్ల ఆడపులి మృతి చెందింది ఆత్మకూరు, నాగలూటి ఫారెస్ట్ రేంజ్‌ల సరిహద్దులోని ఇసుక మడుగు వద్ద గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది పులి మృతదేహాన్ని గుర్తించారు. జాతీయ పులుల సంరక్షణ అథారిటీ నిబంధనల ప్రకారం గురువారం పోస్ట్‌మార్టం పూర్తి చేశారు. పులి శరీరంపై ఎలాంటి బాహ్యగాయాలు లేవని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని అధికారులు ప్రాథమికంగా తెలిపారు.

## పంచాయతీల్లో నిధుల దుర్వినియోగానికి చెక్

### బిల్లుల చెల్లింపుపై మార్గదర్శకాలు

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి పంచాయతీల్లో నిధుల దుర్వినియోగానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్తి పన్ను ఆదాయం, ఆర్థిక సంఘం నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేయకుండా అడ్డకట్ట వేస్తుంది. ప్రభుత్వం రూపొందించిన కొత్త విధానం ప్రకారం, పంచాయతీలన్నీ నెలవారీ ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పరిపాలన ఖర్చులకు ప్రత్యేకంగా పరిమితులు నిర్ణయించారు. రూర్బన్, గ్రేడ్1, గ్రేడ్2, గ్రేడ్3 పంచాయతీలకు వేర్వేరుగా ఖర్చు పరిమితులు అమలు కానున్నాయి. ఆ పరిమితిని మించి బిల్లులు అప్‌లోడ్ చేస్తే స్వర్ణ పంచాయతీ పోర్టల్ వాటిని అనుమతించదు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే కమిషనర్ అనుమతితో అదనపు ఖర్చుకు అవకాశం ఉంటుంది. పంచాయతీ కార్యదర్శులు నేరుగా సిఎఫ్ఎంఎస్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయడం కుదరదు. ముందుగా స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో బిల్లులు నమోదు చేయాలి. జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించి ఆమోదించిన తర్వాతే అవి సిఎఫ్ఎంఎస్‌కు వెళ్లి చెల్లింపులు జరుగుతాయి. గతంలో కొన్ని ప్రాంతాల్లో బోగస్ బిల్లులు, తప్పుడు మరమ్మతుల ఖర్చులు, సిబ్బంది సంఖ్య ఎక్కువగా చూపించి వేతనాలు డ్రా చేయడం వంటి అక్రమాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల నెల్లూరు జిల్లాలో ఒక పంచాయతీకి సంబంధించిన రూ.25 లక్షలు అనుమానాస్పద బిల్లులను డిపిఒ ప్రాథమిక దశలోనే నిలిపివేయడం ఈ కొత్త విధానం అవసరాన్ని స్పష్టం చేస్తోంది. కొత్త విధానంతో పంచాయతీ నిధుల వినియోగంపై మరింత పర్యవేక్షణ పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిధులు వినియోగిస్తే కార్యదర్శులతో పాటు సంబంధిత అధికారులూ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

## ఇదెక్కడి చోద్యం!




'కనురెప్ప కూడా కదపకుండా చెత్త పడేసేవాళ్లే'

విదేశాల్లో చిన్న చాక్లెట్ కాగితాన్ని చెత్తబుట్టలో వేస్తారు

పౌర స్పృహపై బొంబాయి హైకోర్టు మందలింపు

**ముంబై, ఆగస్టు 1:** పౌర స్పృహపై ఒక అరుదైన పాఠం చెబుతూ, దేశంలో బహిరంగ ప్రదేశాలలో చెత్త పడేస్తూ, విదేశాలలో పరిశుభ్రత నియమాలను పాటించే పౌరులను బొంబాయి హైకోర్టు మందలించింది. పరిశుభ్రతను పాటించాల్సిన ప్రాముఖ్యతను కోర్టు నొక్కిచెప్పడంతో పాటు, నియమాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా పిలుపునిచ్చింది. ముంబైలోని కంజూర్‌మార్గ్ డంపింగ్ గ్రౌండ్ వల్ల కలుగుతున్న కాలుష్యం, దుర్వాసన, వాయు ఉద్గారాలు, తత్ఫలితంగా ఎదురయ్యే ఆరోగ్య ప్రమాదాలకు సంబంధించిన పిటిషన్ల విచారణ సందర్భంగా జస్టిస్‌లు జి.ఎస్. కులకర్ణి, ఆర్తి సాతేలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. భారతదేశంలో "కనురెప్ప కూడా కదపకుండా రోడ్డుపై చెత్త పడేసే" వారే, విదేశాలలో "ఒక చిన్న చాక్లెట్ కాగితాన్ని కూడా" చెత్తబుట్టలో వేస్తారని కోర్టు పేర్కొంది. 'స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి ఇదేనా మూల్యం?' ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం అత్యవసరమని ధర్మాసనం స్పష్టం చేసింది. "ఒక వ్యక్తి పరిశుభ్రమైన వాతావరణాన్ని కోరుకుంటే, సమాజం పట్ల పరిశుభ్రతను కాపాడటం వారి ప్రాథమిక బాధ్యత. చర్యలు తీసుకునేటప్పుడు అధికారులు కఠినంగా వ్యవహరించాలని తాము కోరుకుంటు న్నాము" అని కోర్టు పేర్కొంది. పౌరులలో చైతన్యం కల్గించాలని సూచించింది.

## ఇథనాల్ మిక్సింగ్ పెట్రోల్‌పై కేజ్రీవాల్ ఉద్యమం

### ప్రధాని నివాసానికి పాదయాత్ర చేయాలని నిర్ణయం





**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశంలో ఇంధన భద్రత పేరుతో ఇథనాల్ కలిపిన పెట్రోల్ ను తప్పనిసరి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రేపు భారీ ఉద్యమం ప్రారంభం కాబోతోంది. జాతీయ స్థాయిలో ఇ–20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలని ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నిర్ణయించారు. ఈ మేరకు ఆయన రేపు ఢిల్లీలో ఉద్యమం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో ఇ–20కి వ్యతిరేకంగా ఇప్పటికే నిరసనలు చేస్తున్న సామాజిక కార్యకర్త తెహసీన్ పూనావాలా కూడా పాదయాత్ర, నిరాహారదీక్ష చేపట్టబోతున్నారు.

ఈనెల 3వ తేదీ పీఎం నివాసానికి పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్రం ఇ–20 కార్యక్రమానికి వ్యతిరేకంగా తన జాతీయ ఉద్యమాన్ని ప్రారంభిం చడానికి ముందు రోజు, ఒక ప్రముఖ వ్యక్తి ఈ ఆందోళనలో చేర బోతున్నారని కేజ్రీవాల్ ఇవాళ ప్రకటించారు. ఇథనాల్ మిశ్రమం సమస్యపై జులై 5న తొలి క్షేత్రస్థాయి నిరసనకు నాయకత్వం వహించిన పూనావాలా, తాను గాంధీ స్మృతి వరకు పాదయాత్ర చేసి నిరాహార దీక్ష ప్రారంభిస్తానని ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని కేజ్రీవాల్ గుర్తుచేశారు.

రేపు న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవు తుందని, పాల్గొనేవారు ఉదయం 11.30 గంటలకల్లా చేరుకోవాలని కేజ్రీవాల్ తెలిపారు.

## రేపు కర్ణాటక మంత్రివర్గ విస్తరణ

**బెంగళూరు, ఆగస్టు 1:** కర్ణాటకలో సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంత్రివర్గ విస్తరణకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 3వ తేదీన సోమవారం సాయంత్రం 4 గంటలకు నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు కానుంది. ఈ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం తుది ఆమోదం తెలప డంతో బెంగళూరు రాజ్‌భవన్ లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధికారు లను సైతం ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డీకే శివకుమార్ కేబినెట్‌లో 20 మంత్రి పదవు లు ఖాళీగా ఉంటోన్నాయి. వాటిల్లో 18 స్థానాలను ఈ విడతలోనే భర్తీ చేయాలని పార్టీ నాయ కత్వం నిర్ణయించింది. కొన్ని రోజులుగా ముఖ్య మంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ వేర్వేరుగా పంపిన మంత్రుల జాబితాలను కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలించింది. తుది జాబితాకు ఓ రూపాన్ని ఇచ్చింది. ఆదివారం నాటికి ఈ ఫైనల్ లిస్ట్ ముఖ్యమంత్రి చేతికి చేరుతుందంటున్నారు. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను సమతుల్యం చేస్తూ ఈసారి కేబినెట్ కూర్పు ఉండబోతోంది. లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన దావణగెరె ఎమ్మెల్యే ఎస్ఎస్ మల్లికార్జున్, వక్కలిగ వర్గానికి చెందిన నాగమంగళ ఎమ్మెల్యే ఎన్ చలువ రాయస్వామి, హోస్కోటెకు ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్న శరత్ బచ్చెగౌడ పేర్లు దాదాపుగా ఖరారయ్యాయి.




## కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు పతకాల పంట

### బాక్సింగ్‌లో ఆరు స్వర్ణాలు.. తాజాగా సాక్షిచౌదరి, అరుంధతిచౌదరిలకు స్వర్ణం

**గ్లాస్గో, ఆగస్టు 1:** కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కొనసాగిస్తు న్నారు. పదో రోజు పోటీల్లో బాక్సింగ్‌లో ప్రీతి పవార్, జైస్మిన్ లాంబోరియా, సాక్షి చౌదరి స్వర్ణ పతకాలు సాధించి భారత్‌కు ఘన విజయాలను అందించారు. తాజాగా 72 కిలోల విభాగంలో అరుంధతి చౌదరి స్వర్ణపతకం సాధించారు. 60 కిలోల విభాగంలో సచిన్ శివాచ్ స్వర్ణం గెలుచు కున్నాడు. పురుషుల ఎఫ్57 షాట్‌పుట్ విభాగం లో భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. సోమన్ రాణా స్వర్ణ పతకం గెలుచుకోగా, శుభమ్ జుయాల్ రజత పతకాన్ని సొంతం చేసుకొని భారత్‌కు ఒకటి–రెండు స్థానాలను అందించారు. అథ్లెటిక్స్‌లో పురుషుల ట్రిపుల్ జంప్ విభాగంలో ప్రవీణ్ చిత్రవేల్ రజత పతకం సాధించగా, సెల్వ ప్రభు తిరుమరన్ కాంస్య పతకం గెలుచు కున్నారు. ఈ విజయాలతో ఇప్పటివరకు కామన్వెల్త్ క్రీడల్లో భారత్ మొత్తం 36 పతకాలు తన ఖాతాలో వేసుకుంది. వీటిలో 12 స్వర్ణాలు, 16 రజతాలు, 8 కాంస్య పతకాలున్నాయి. ఇంకా బాక్సింగ్‌లో పలువురు భారత బాక్సర్లు ఫైనల్స్‌లో బరిలోకి దిగనుండగా, అథ్లెటిక్స్ లోనూ భారత క్రీడాకారులు పోటీపడనున్నారు. దీంతో భారత్ పతకాల సంఖ్యను మరింత పెంచు కునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాక్షిచౌదరి బాక్సింగ్‌లో మూడవ స్వర్ణాన్ని అందించగా, ఉన్నతి శర్మ జూడోలో కాంస్యం గెలుచుకున్నారు. అంతకు ముందు, ప్రీతి పవార్, జైస్మిన్ లంబోరియా బాక్సింగ్‌లో స్వర్ణాలు గెలుచు కున్నారు. పురుషుల ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్, సెల్వ ప్రభు వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. పురుషుల షాట్ పుట్ ఎఫ్57లో సోమన్ రాణా స్వర్ణం గెలుచు కోగా, శుభం జుయల్ రజతం సాధించాడు.

2-8Pg7exHMNWJQETCL_2-8Pg7exHMNWJQETCL.qxd 02/Aug/26 12:09 AM Page 1



# తిరుమల సమాచారం

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.134 కోట్లు



**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి వరుసగా జూలై మాసంలోనూ కానుకల రూపంలో హుండీ ఆదాయం రూ.134 కోట్లకు పైగానే సమకూరింది. దేశవిదేశాల్లోని భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి సాధారణ రోజుల్లోనూ తిరుమలకు భారీగా తరలి వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా గత నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే రోజువారీగా దాదాపు రూ.4 కోట్లు పైమాటగానే చేకూరింది. భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి భారీగానే చేరాయి. జూలైలో వరుసగా 21న రూ.5.18 కోట్లు, 5న రూ.5.05 కోట్లు, 13న రూ.5.03 కోట్లు, 30న రూ.4.81 కోట్లు, 31న రూ.4.46 కోట్లు, అలాగే 17న ఆణివార ఆస్థానం రోజున రూ.5.31 కోట్లు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి రూ.4.50 కోట్ల వరకు ఆదాయం రావడం విశేషం. గత నెలలో సరాసరి 24.50లక్షలకు పైగానే భక్తులకు స్వామివారి దర్శనం చేసుకున్నారు.



## శ్రీవారి పుష్కరిణి మూసివేత

● సెప్టెంబర్ 10న తిరిగి పునఃప్రారంభం

**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో వేంచేసివున్న ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేసింది. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణిని మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆగస్టు 1వ తేదీ నుండి 31వతేదీ వరకు నెలరోజుల పాటు పూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. నెల రోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు పుష్కరిణిలో స్నానాలకు అనుమతించరు. భక్తులకు స్నానాల కోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు జరిగింది. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు.

## తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు





**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజ లందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం బిజెపి జాతీయ కార్యదర్శి రితురాజ్ సిన్హా, తమిళనాడు మంత్రి వినోద్, ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఎమ్మెల్సీ పద్మశ్రీ ఉదయాస్థమాన సేవలో క్రీడాకారిణి పివి సింధు కుటుంబంతో వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల ఆలయంలో 23నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు

**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల ఆలయంలో ఏడాది పొడవునా జరిగే పలు రకాల ఉత్సవాలు, కైంకర్యాలు, సేవల వల్ల తెలిసీతెలియక జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు ఉత్సవమూర్తులకు నిర్వహించే పవిత్రోత్సవాలు ఈ ఏడాది వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 23నుండి 25వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించేలా నిర్ణయించారు. ఆగస్టు 22న అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సేవలో పాల్గొనాలని భావించే భక్తులకు ఈ నె 21వ తేదీన గురువారం ప్రత్యేకంగా టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేయనుంది. ఆ టికెట్‌ను ఇద్దరు గృహస్థ భక్తులకు కలిపి రూ.5 వేలు చెల్లించి కొనుగోలు చేయవచ్చు. టికెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి జరిగే స్నపన తిరుమంజనంలో, చివరి రోజున పూర్ణాహుతిలో పాల్గొనే అవకాశం కల్పించారు. పవిత్రోత్సవాల టిక్కెట్లు పొంది సేవలో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో ఆయా రోజుల్లో ఉదయం 7గంటలకు వైకుంఠం 1 క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవాలి. భక్తులు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డును చూపితే ఆలయం లోపలకు అనుమతిస్తారు. ఈ ఏడాది వినూత్నంగా భక్తులకు వరుసగా మూడు రోజులు తిరుమలేశుని దర్శించుకునే అవకాశం కలగడంతో పెద్దసంఖ్యలో భక్తులు సద్వినియోగం చేసుకుంటారని టిటిడి అంచనా వేస్తోంది.



మట్టికుండలతో స్వర్ణముఖి పవిత్ర జలాలను ఊరేగింపుగా తెస్తున్న ఆలయాధికారులు, పాలకులు, అర్చకులు, వేదపండితులు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సహస్రఘట్టాభిషేకం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం లోకకళ్యాణార్థం సహస్రఘట్టాభిషేకం నిర్వహించారు. కరువు కాటకాలు, ఎవరికైనా ప్రాణాపాయస్థితిలో ఉన్నపుడు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సక్రమంగా వర్షాలు కురవక వేసవితో జనం తల్లడిల్లుతున్న తరుణంలో వేదపండితులు, అర్చకుల సూచనలతో ఆలయాధికారులు మృత్యుంజయునికి సహస్రఘట్టాభిషేకం నిర్వహించారు. శనివారం ఉదయం స్వర్ణముఖి నది నుంచి రుత్వికులు మట్టికుండల్లో నీటిని మోసుకొని వచ్చి మృత్యుంయ లింగానికి అభిషేకించారు. మృత్యుంజయస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పసుపు గంధంతో ముస్తాబు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను వరుణ దేవుని స్తుతిస్తుండగా ఆలయ అభిషేక ప్రధాన గురుకుల్ డాక్టర్ స్వామినాదన్ గురుకుల్ హోమాలు నిర్వహించారు. కలశ స్థాపన గావించి పూజలు జరిపారు. పూర్ణాహుతి తరువాత మృత్యుంజయ స్వామి ఆలయ ద్వారాన్ని మట్టిగోడతో మూసివేసారు. స్వర్ణముఖి నుంచి తెచ్చిన జలాలతో లింగాన్ని ఆలయ పై కప్పు నుంచి నింపారు. ఈ గోడ నాని కరుగుతుండగా వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తారనే నమ్మకం ఉంది. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ ఇఓ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గురప్పశెట్టి, లక్ష్మమ్మ, డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ శ్రీనివాసులు రాజు, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు.

## నిందితుడు అరెస్ట్

● రూ.7 లక్షల విలువైన బంగారు నగలు, నగదు స్వాధీనం



**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో ఇటీవల జరిగిన గొలుసు అపహరణ, గృహ చోరీ ఘటనలను పోలీసులు ఛేదించారు. ఈ కేసుల్లో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, ఘర్షణ పడిన బాలుడిని జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి సుమారు రూ.7లక్షల విలువైన బంగారు నగలు, ఒక గిల్ట్ చైన్ రూ.500లు నగదు స్వాధీనం చేసుకున్నారు. చోరీ ఘటనలపై తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల పోలీసులు వేగంగా దర్యాప్తు చేశారు. తమిళనాడు తిరువళ్లూరు జిల్లాకు చెందిన ఎన్.సురేష్ కుమార్ (25)ను అరెస్ట్ చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన 16యేళ్ల బాలుడిని జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో నిందితుడు ఎన్.సురేష్ కుమార్ గతంలో కూడా పలు నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పాతబస్తీ (వన్‌టౌన్) పరిధిలో చోరీ కేసును పోలీసులు ఛేదించారు. బంగారం దుకాణంలో చోరీకి పాల్పడ్డ ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. దుకాణంలో పనిచేసే వారే రాజస్థాన్‌కు చెందిన గణపత్‌సింగ్, ఇంద్రసింగ్, దిలీప్‌సింగ్ దొంగతనం చేసినట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.14.35 లక్షలు, 302 గ్రాముల బంగారం, 685 గ్రాముల వెండి ఆభరణాలు విజయవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కుప్పం హాకింగ్స్ విద్యార్థుల అద్భుతం

● బయోమెట్రిక్ సాఫ్ట్‌వేర్ విధానంతో ఓటింగ్ ప్రాజెక్ట్



ప్రాజెక్ట్ వివరాలు వెల్లడిస్తున్న స్కూల్ ఛైర్మన్ హాఫీజ్

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కుప్పంలోని హాకింగ్స్ స్కూల్ విద్యార్థులు ఓ అద్భుతానికి శ్రీకారం చుట్టారు. బయోమెట్రిక్ సాఫ్ట్‌వేర్ విధానంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించే ప్రాజెక్టును విజయవంతంగా ప్రదర్శించారు. తద్వారా బోగస్ ఓట్లు నియంత్రించడంతో పాటు ఎవరి ఓటు హక్కువారు పొందే అవకాశం ఉందని నిరూపించారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు టా ్యబ్‌లతో డెమో ప్రాజెక్టును ప్రదర్శించి మన్ననలు పొందారు. ఈ ప్రాజెక్టులో భాగంగా తొలుత ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులైన విదా ్యర్థుల వివరాలు పొందుపరుస్తారు. ఆయా అభ్యర్థులకు ఓట్లు వేసే ఇతర విద్యార్థుల బయోమెట్రిక్ నమూనాలను ముందేసేకరించి ట్యాబ్‌లో నిక్షిప్తం చేస్తారు. అనంతరం విద్యార్థులు ఓటు వేసే సమయంలో ట్యాబ్‌లో బయోమెట్రిక్ తీసుకుని ఓటు వేసే విధానంను అనుసరించారు. ఇక్కడ వేసిన విద్యార్థి మరో ఓటు వేసేందుకు అవకాశం ఉండదు. దీన్ని ట్యాబ్ తిరస్కరిస్తుంది. ఇలా విద్యార్థులు ఈ ప్రాజెక్టును ఆలోచనాత్మక ంగా రూపొందించారు. ఈసందర్భంగా హాకింగ్స్ స్కూల్ ఛైర్మన్ ఎస్‌డి హాఫీజ్ మాట్లాడుతూ 'నీ ఓటు.. నీ భ ద్రత' అనే నినాదంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ విధానం అమలు చేస్తే ఎన్నికల సమయంలో దొంగ ఓట్లకు చెక్ పెట్టవచ్చని పేర్కొన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ల వివరాలు బయోమెట్రిక్ విధానంకు లింక్ చేసి విజయవంతంగా ఓటింగ్ ప్రక్రియను చేపట్టవచ్చన్నారు. ఈ ప్రాజెక్టును కేంద్ర ఎన్నికల కమీషన్ దృష్టికి సైతం తాము తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ విధానం అమలు చేయాలంటే ఎన్నికల ముందు ఓటర్ల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీధి దీపాల నిర్వహణలో అలసత్వం వద్దు

### విద్యుత్ పొదుపు అందరి బాధ్యత: ఎస్‌పిడిసిఎల్ సిఎండి

**తిరుపతి, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో వీధి దీపాల నిర్వహణలో అలసత్వాన్ని విడనాడాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. తొమ్మిది జిల్లాల్లోని కార్పొరేషన్లు/ మునిసిపాలిటీల పరిధిలో వీధి దీపాల విద్యుత్ సర్వీసులు, 13,568, పంచాయితీల పరిధిలో 41,918 సర్వీసులున్నాయని తెలిపారు. వీధి దీపాల నిర్వహణకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసినప్పటికీ పలు ప్రాంతాల్లో నిర్వహణా లోపం కారణంగా పగటిపూట వీధిదీపాలు వెలుగుతూ విద్యుత్ వృథా అవుతోందన్నారు. వీధిదీపాల నిర్వహణ పూర్తిగా ఆయా ప్రాంతాల్లోని విద్యుత్‌శాఖ సిబ్బంది సమన్వయంతో ఈ సమస్యను అధిగమించాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టాలని క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేస్తున్నా, అవి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. వారితో విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పగటి పూట విద్యుత్ దీపాలు వెలుగుతున్నట్లు తెలుస్తోందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపు తమ బాధ్యతగా భావించినపుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కూడా నిరంతరం వీధి దీపాల నిర్వహణా తీరును పర్యవేక్షి స్తూ, విద్యుత్ వృధాను అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ అంశంలో నిరక్ష ్యం వహించినట్లయితే సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని

## ఎల్ఎమ్ కుటుంబానికి రూ.1.10కోటి బీమా



**తిరుపతి, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని చిత్తూరు రూరల్ డివిజన్, రెడ్డిగుంట సబ్‌డివిజన్ పరిధిలో విధుల నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన అసిస్టెంట్ లైన్ మ్యాన్ ఎన్.జ్ఞానశేఖర్ కుటుంబానికి రూ.1.10 కోటి ప్రమాద బీమా మొత్తాన్ని శనివారం అందించారు. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల తరపున ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి రూ.1.10 కోట్ల చెక్కును జ్ఞానశేఖర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది విధి నిర్వహణలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ శాలరీ ప్యాకేజి కింద మంజూరు చేసిన ప్రమాద బీమా సొమ్ముతో వారి కుటుంబానికి ఆర్థిక భద్రత చేకూరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్ ఖాన్, కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.మురళీ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, జనరల్ మేనేజర్ ఎం.శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునిచంద్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్‌పి సతీష్ బాబు, రీజనల్ మేనేజర్లు పి. సురేష్‌బాబు, ఎంవిఎస్ ప్రవీణ్‌కుమార్, చీఫ్ మేనేజర్ జి. దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి రైల్వేస్టేషన్‌ను కూడా అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయండి: ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** కొండపల్లి రైల్వేస్టేషన్‌ను కూడా అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని విజయవాడ లోక్‌సభా నియోజకవర్గ సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని) సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం కలిశారు. జీఎం మాథుర్‌ను కలిసి పలు కీలక అంశాలపై చర్చించామని తెలిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్‌ను కూడా అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని అడిగామని చెప్పారు. విజయవాడ చుట్టుపక్కల రైల్వే సమస్యల గురించి తెలిపామని అన్నారు. విజయవాడకు ట్రాఫిక్ సమస్య తీరేలా 8 ఆర్వోబీల ఏర్పాటు గురించి మాట్లాడామని తెలిపారు. ఎర్రకట్ట వంతెన పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలకు అతి ముఖ్యమని వివరించారు. గుణదల ఎల్‌సీ 8 కూడా చాలా అవసరమని తెలిపామని ఎంపీ శివనాథ్ అన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి టెండర్లు వేసినా ఎవరూ రాలేదని చెప్పారు. కేంద్ర రైల్వేమంత్రిని ఎంపీలందరం కలిసి విజయవాడను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని కోరుతామని అన్నారు. విజయవాడ బెంగళూరు వయా గుత్తి రైల్వేలైన్ కావాలని కేంద్ర మంత్రిని తాము అడుగుతామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

## కాణిపాకంలో టిడిపి, వైకాపా నాయకుల సత్యప్రమాణం

**కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కర్ణాటక ప్రజలను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు కించ పరుస్తూ మాట్లాడారని గత రెండు, మూడు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై చిత్తూరు తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి పార్టీలకు చెందిన నాయకులు శనివారం సత్యప్రమాణాలకు నిలయమైన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సత్య ప్రమాణం చేశారు. కర్ణాటక ప్రజలను చిత్తూరు ఎమ్మెల్యే గురజల జగన్మోహన్ నాయుడు కించపరిచే విధంగా వైఎస్ఆర్‌సిపి తప్పుడు ప్రచారం చేస్తోందని తెలుగుదేశం నాయకులు చేస్తున్న ఆరోపణలకు వైఎస్ఆర్‌సిపికి ఎలాంటి సంబంధం లేదని వైకాపా నాయకులు శనివారం సత్యప్రమాణం చేశారు. ఈ మేరకు టిడిపి తరపున బిసి సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి పి.షణ్ముగం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర మొదలియార్ సంఘ నాయకులు జ్ఞాన జగదీష్‌లు కాణిపాకంలో సత్యప్రమాణాలు చేశారు.

ఈ సందర్భంగా షణ్ముగం, జ్ఞాన జగదీష్‌లు వేరు వేరుగా పెద్ద ఎత్తున తమ మంది మార్బలంతో సాయంత్రం 4 గంటలకే కాణిపాకం ఆలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాణిపాకంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు చిత్తూరు వెస్ట్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆలయంలోని ప్రధాన తలుపులు, గేట్లను మూసివేసి సాయంత్రం 5 గంటలకల్లా భక్తులను ఆలయం వెలుపలికి పంపివేశారు.



కాణిపాకం ఆలయం వద్ద మోహరించిన టిడిపి వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలను అదుపుచేస్తున్న పోలీసులు

అనంతరం టిడిపి తరపున ప్రమాణం చేస్తున్న షణ్ముగం, వైఎస్ఆర్‌సిపి తరపున ప్రమాణం చేస్తున్న జ్ఞానజగదీష్‌లను పోలీసులకు ఆలయంలోనికి అనుమతించారు. అనంతరం వారు టిక్కెట్టు కొనుగోలు చేసి ఆలయ పుష్కరిణిలో మునిగి గణనాధుడి ఎదుట ఇరువురు సత్యప్రమాణం చేశారు. అనంతరం ఇరువురు వెలుపలికి రాగా ఇరు వర్గాలు దాడులు చేసుకోవడానికి దూసుకురావడంతో సుమారు 20 నిముషాల పాటు ఆలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిఐ శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీసులు ఇరు వర్గాలను అక్కడి నుండి పంపివేశారు.

## కోనలో వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



**రాపూరు (నెల్లూరు), ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెద్ద ఎత్తున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి ఉభయ దేవేరులతో కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి ప్రత్యేకంగా అభిషేకం, గోపూజ, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వైభవంగా స్వామి వారి కళ్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం, స్వామి వారికి భక్తులు సమర్పించిన 100 గోడుగులతో, గిరిజన వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. భక్తులకు భోజన, వసతి సౌకర్యాలతోపాటు, క్యూలైన్ల లో భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లను ఆలయ ఇన్‌చార్జ్ ఇఓ కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించారు. పాలవల్లి లక్ష్మీనారాయణ, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి,వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి, దేవస్థానం సిబ్బంది తదితరులున్నారు.

### శ్రీవారికి రూ.4,12,493 రాబడి

శనివారం స్వామి వారికి భక్తుల ద్వారా రూ.4,12,493 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. నిత్యఅన్నదానానికి విరాళల రూపేణా రూ.91,728, శ్రీవారి అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.24,750, నిత్య కళ్యాణం ద్వారా రూ.43,750, ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.28,400, బ్రేక్ దర్శనం ద్వారా రూ.9,800, వసతి ద్వారా రూ.13,500 రాబడి వచ్చినట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## దుర్గమ్మ సేవలో ఆస్ట్రేలియా మంత్రి బృందం



ఆస్ట్రేలియా మంత్రికి దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** శ్రీ కనకదుర్గమ్మని శనివారం ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ బృందం దర్శించుకున్నారు. వారికి ఆలయ పండితులు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్ దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదాలను శేషవస్త్రములు అందించారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించారు.

**భక్తిశ్రద్ధలతో ఆషాఢం సారె:** ఆషాఢం సారె తెచ్చిన భక్తజనం భక్తిశ్రద్ధలతో దుర్గమ్మకి సమర్పించారు. శ్రీ కనకదుర్గమ్మని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర, సారెలతో ఇంద్రకీలాద్రికి 19వ రోజు శనివారం సాయంత్రం 5 గంటల వరకు 49 సారె బృందాలకు చెందిన 20342 మంది భక్తులు అమ్మకి సారె సమర్పించారు. వారు దుర్గమ్మవారి దర్శనానంతరం 6వ అంతస్తులోని శ్రీ అమ్మవార్లకు సారెను సమర్పించి పూజాదికాలు నిర్వహించారు. వారికి భవానీ అనుగ్రహ దర్శన్ రూ.100లు క్యూ లైన్ దర్శనం మొత్తం సారె భక్తులకు కేటాయించారు. భక్తులందరికి క్యూలైన్లలో త్రాగడానికి మంచినీరు, ఉచిత భోజనం, ఉచిత ప్రసాద వితరణ అందేలా చర్యలు తీసుకున్నారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి వేద పరిరక్షణ ట్రస్ట్ విభాగమునకు హైదరాబాద్‌కు చెందిన పలగుమ్మి అఖిల్ విశ్వేస్, కుటుంబ సభ్యులు రూ.1,15,000 విరాళము శనివారం ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్‌కు అందించారు. గుంటూరుకు చెందిన పాబిశెట్టి లక్ష్మీనారాయణ రు.1లక్ష విరాళాన్ని శ్రీ దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పథకమునకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం, అమ్మ చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

**ఆదివారం ప్రోటోకాల్, విఐపి దర్శనాలు నిలిపివేత:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశముండడంతో ప్రోటోకాల్/ విఐపి దర్శనాలు నిలిపివేసినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఆషాఢ మాసం ఉత్సవాలు సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల వివిధ ప్రాంతాల నుండి సారె సమర్పణకు భక్తులు వస్తున్నందున, ఈ నిర్ణయం తీసుకున్నామని ఇఓ తెలిపారు. అలాగే ఘాట్ రోడ్ వైపు ప్రవేట్ వాహనాల రాకపోకలు నియంత్రిస్తామని పేర్కొన్నారు. దేవస్థానం బస్సులు పూర్తి స్థాయిలో నడుపుతామని, లిఫ్ట్ మార్గం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగిస్తామని వివరించారు. మహా మండపం ర్యాంప్ మీదుగా భక్తులు కొండపైకి చేరుకోవాలని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, చంటి బిడ్డల తల్లులు రద్దీ లేని సమయమైన ఉదయం 8 లోపు, సాయంత్రం 3 నుండి 5 లోపు రావాలని ఇఓ విజ్ఞప్తి చేశారు.

## ఘంటసాల విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు



**తిరుపతి, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరగాయకుడు, తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఘంటసాల విగ్రహాన్ని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుభ్రం చేసి అనంతరం పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఘంటసాల అభిమాని బుజ్జమ్మని సత్కరించారు. ఘంటసాల తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరంలోని భవానీనగర్ కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి గుండాల గోపీనాధరెడ్డి, కళాకారులు కెఎస్ రాజా, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పా పద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య, శాంబోలు హరినాథ్, ఆదిస్వామి తదితరులు పుష్పాంజలి ఘటించారు.

## అదృశ్యమైన విద్యార్థి తల్లిదండ్రులకు అప్పగింత

**తిరుమల, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటి నుండి అలిగి వెళ్ళిన విద్యార్థిని పోలీసులు తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. తిరుమలలో ఉన్న విద్యార్థిని సురక్షితంగా పట్టుకుని చేర్చారు. మూడు రోజుల క్రితం తిరుపతికి సమీపంలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న జయంత్ అదృశ్యమయ్యాడు. విద్యార్థి ఇంటి దగ్గరే ఫోన్ వదిలేసి వెళ్లడంతో సిసి ఫుటేజ్ ద్వారా వెదికారు. చివరగా అలిపిరి ప్రాంతంలోని సిసి కెమెరాలు కనబడటంతో తిరుమలలో గాలించారు. తిరుమలలో ఉన్న అతనిని పోలీసులు గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి తండ్రి వద్దకు చేర్చారు.

2-8pg10_2-8pg10.qxd 02/Aug/26 12:04 AM Page 1



# కామన్వెల్త్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు




ప్రీతి పవార్




జైస్మిన్

## బాక్సింగ్‌లో పవర్ చూపిన ప్రీతి, జైస్మిన్

**న్యూఢిల్లీ:** 2026 గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సర్లు పవర్ పంచ్ చూపి రెండు స్వర్ణ పతకాలను సాధించారు. శనివారం జరిగిన ఈ పోటీల్లో బాక్సింగ్ స్టార్ ప్రీతిపవార్ ఘన విజయం సాధించి దేశానికి తొలి స్వర్ణాన్ని, మరో స్టార్ జైస్మిన్ ఇంకో స్వర్ణాన్ని అందించారు. మహిళల 54 కేజీల బ్యాంకమ్వెయిట్ కేటగిరీ ఫైనల్లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నాపై 5-0తో ఏకగ్రీవ నిర్ణయంతో ఘనవిజయం సాధించింది. 22 యేళ్ల ప్రీతి రింగ్లో మొదటి రౌండ్ నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కచ్చితమైన పంచ్‌లు విసురుతూ, వేగవంతమైన ఫుట్‌వర్క్‌తో ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా మ్యాచ్‌ను తన గుప్పిట్లోకి తెచ్చుకుంది.

తొలి రౌండ్లోనే ఐదుగురు జడ్జిల నుంచి 10-8తో ఆధిపత్యం సాధించిన ఆమె, చివరి వరకు అదే జోరును కొనసాగించి ఏకపక్ష విజయాన్ని అందుకుంది. ఈ టోర్నీలో ఒక్క రౌండ్ కూడా ఓడిపోకుండా ప్రీతి ఫైనలకు చేరుకోవడం విశేషం. తొలి రౌండ్లో స్కాట్లాండ్‌కు చెందిన నియామ్ హ్యూస్టన్ను, క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన టీనా రహీమీని ఓడించిన ఆమె, సెమీఫైనల్లో జాంబియా బాక్సర్ కేథరిన్ మ్వాపేపై 5-0తో విజయం సాధించి గోల్డ్ మెడల్ బౌట్‌కు అర్హత సాధించింది. అలాగే ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌ను 5-0 ఏకగ్రీవ నిర్ణయంతో ఓడించి, భారత క్రీడాకారిణి జైస్మిన్ 57 కేజీల బాక్సింగ్ విభాగంలో రెండో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జైస్మిన్ స్పష్టమైన పంచ్‌లతో మొదటి రౌండ్ నుంచే బౌట్‌ను తన నియంత్రణలోకి తీసుకుని, మూడు రౌండ్ల పాటు జరిగిన ఈ పోటీలో వాల్ష్‌పై నిరంతరం ఒత్తిడి కొనసాగించింది. ఐదుగురు న్యాయమూర్తుల్లో ముగ్గురు 29-28 స్కోరు, ఇద్దరు 30-27 స్కోరుతో తీర్పునిచ్చారు.

జైస్మిన్ అద్భుతమైన సంయమనాన్ని, వ్యూహాత్మక అవగాహనను ప్రదర్శించి వాల్ష్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. పదునైన పంచ్‌లను విసరగలగడం, ప్రత్యర్థి ముందడుగులను అడ్డుకోగలగడం వంటి ఆమె సామర్థ్యమే అగ్రస్థానాన్ని దక్కించుకోవడంలో కీలక పాత్ర పోషించింది.





### కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్‌లో..

## సోమన్‌కు స్వర్ణం

### శుభమ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ పారా అథ్లెటిక్స్‌లో భారత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. శనివారం జరిగిన పురుషుల ఎఫ్57 షాట్‌పుట్ పోటీలో సోమన్ రాణా, శుభమ్ జుయల్ చిరస్మరణీయమైన స్వర్ణ, రజత పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ ఫలితంతో గ్లాస్గో గేమ్స్‌లో పారా అథ్లెటిక్స్‌లో భారతదేశం మూడవసారి డబుల్ పోడియం సాధించగా, ఈ వారం ప్రారంభంలో జరిగిన మహిళల ఎఫ్57 పోటీ తర్వాత షాట్ పుట్ ఈవెంట్లలో ఇది దేశానికి రెండవది. ప్రపంచ పతక విజేత సోమన్ రాణా, తొలి ప్రయత్నంలో 13.38 మీటర్ల త్రోతో తన ఆధిపత్యాన్ని చాటుకుని, రెండవ ప్రయత్నంలో దానిని 13.40 మీటర్లకు మెరుగుపరిచాడు. మిగిలిన నాలుగు త్రోలలో అతను ఆ మార్కును అధిగమించలేకపోయినప్పటికీ, అది అతనికి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకోవడానికి సరిపోయింది. ఈ విజయంతో భారతదేశానికి ఈ క్రీడల్లో పారా అథ్లెటిక్స్‌లో మూడవ స్వర్ణ పతకం కూడా లభించింది. అలాగే స్వదేశీయుడైన శుభమ్ జుయల్ పటిష్టమైన, నిలకడైన సిరీస్ ఆడి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జుయల్ 13.08 మీటర్లతో ప్రారంభించి, తన మూడవ ప్రయత్నంలో 13.27 మీటర్లకు మెరుగుపడ్డాడు. 13.16 మీటర్లు మరియు 12.88 మీటర్ల త్రోల తర్వాత, ఈ భారత ఆటగాడు తన చివరి ప్రయత్నంలో 13.28 మీటర్ల త్రోతో ఈపోటీలో తన అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. పురుషుల ఎఫ్57 ఫలితంతో, పారా క్రీడలపోటీలో భారత్ రికార్డు స్థాయిలో 7 పతకాలను (మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలు) సాధించి తన ప్రచారాన్ని ముగించింది.

### కామన్వెల్త్ ట్రిపుల్ జంప్‌లో..

## ప్రవీణ్ రజతం

### సెల్వ కాంస్యం







**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్ పురుషుల ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో భారత్ చిరస్మరణీయమైన డబుల్ పోడియంను సాధించింది. శనివారం జరిగిన పోటీ ఫైనల్‌లో జాతీయ రికార్డు హోల్డర్ ప్రవీణ్ చిత్రవేల్ రజత పతకాన్ని గెలుచుకోగా, యువ జంపర్ సెల్వ ప్రభు తిరుమరన్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రవీణ్ 16.58 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శనతో రజత పతకాన్ని కైవసం చేసుకోగా, సెల్వ 16.52 మీటర్ల సీజన్‌బెస్ట్ జంప్‌తో మూడవ స్థానంలో నిలిచాడు. ప్రవీణ్, ఈ ఈవెంట్‌లో 16.05 మీటర్లతో ప్రారంభించి, ఆ తర్వాత 15.64 మీటర్లు, 16.31 మీటర్ల ప్రయత్నాలు చేసి, తన నాలుగో జంప్‌లో 16.58 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. అతని చివరి జంప్‌ను ఫౌల్‌గా ప్రకటించారు. ఈలోగా, సెల్వా 15.87 మీటర్లతో ప్రారంభించి, క్రమంగా మెరుగుపడి, తన తొలి మూడు ప్రయత్నాలలో 16.17 మీటర్లు మరియు 16.43 మీటర్లు నమోదు చేశాడు. నాలుగో రౌండ్‌లో ఫౌల్ అయిన తర్వాత, అతను తన ఐదవప్రయత్నంలో ఈ సీజన్‌లోనే అత్యుత్త మమైన 16.52 మీటర్లు సాధించి కాంస్య పతక స్థానానికి చేరుకున్నాడు.

# నేడే హైవోల్టేజ్ పోరు




### పాకిస్థాన్‌తో భారత్ ఢీ




**న్యూఢిల్లీ:** ఏషియన్ లెజెండ్స్ లీగ్ 2026 టోర్నీలో భాగంగా హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 2వ తేదీ ఆదివారం నాడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, పాకిస్థాన్ సమరం జరగనుంది. ఇండియన్ రాయల్స్, పాకిస్థాన్ పాంథర్స్ జట్ల మధ్య జరిగే ఈ ఆరో మ్యాచ్ జాంబియాలోని లుసాకా నగరంలో ఉన్న లోటస్ స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్‌లో జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ హైవోల్టేజ్ పోరు సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమ వుతుంది. ఇండియన్ రాయల్స్ జట్టు శిఖర్ ధావన్ కెప్టెన్సీలో దినేష్ కార్తీక్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, యూసుఫ్ పఠాన్, అంబటి రాయుడు, రిషి ధావన్, స్టువర్ట్ బిన్నీ వంటి స్టార్ స్థాయి ఆటగాళ్లతో ఎంతో బలంగా మైదానంలోకి దిగుతోంది. తమ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టైగర్స్ జట్టును 19 పరుగుల తేడాతో ఓడించి ఇండియన్ రాయల్స్ విజయంతో బోణీ కొట్టింది.

మరోవైపు మహమ్మద్ హఫీజ్ సారథ్యంలో ఉమర్ అక్మల్, షోయబ్ మాలిక్, వహాబ్ రియాజ్, సోహైల్ తన్వీర్, సైద్ అజ్మల్ వంటి వెటరన్ ఆటగాళ్లతో కూడిన పాకిస్థాన్ పాంథర్స్ జట్టు తమ మొదటి మ్యాచ్‌లో ఏషియన్ స్టార్స్ చేతిలో 85 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైంది. దీంతో టీమిండియాతో జరగనున్న ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి టోర్నీలో తిరిగి పుంజుకోవాలని పాకిస్థాన్ జట్టు తీవ్రంగా శ్రమిస్తోంది. కాగా ఆసియా ఖండానికి చెందిన రిటైర్డ్ దిగ్గజ క్రికెటర్లు పాల్గొంటున్న ఏషియన్ లెజెండ్స్ లీగ్ సీజన్ 2 జూలై 30న ప్రారంభమై ఆగస్టు 10న ముగియనుంది.

ఈ టోర్నమెంట్లో మొత్తం 19 టి20 మ్యాచ్‌లు జరగనున్నాయి. గతేడాది జరిగిన తొలి సీజన్లో భారత్ ఫైనల్ చేరుకుని రన్నరప్‌గా నిలిచింది. మైదానంలో మళ్లీ పాత రోజులను గుర్తుచేస్తూ తలపడనున్న భారత్, పాకిస్థాన్ జట్ల పోరు ఈ లీగ్‌కే ప్రతిష్టాత్మకంగా నిలవనుండటంతో ఇరు దేశాల అభిమానులలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## తైపే ఓపెన్‌లో.. ఫైనల్‌కు తన్వీ



**న్యూఢిల్లీ:** తైపే ఓపెన్ 2026లో భారత క్రీడాకారిణి తన్వి శర్మ తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ, దూసుకెళ్లింది. శనివారం ఐదో సీడ్ అయిన హువాంగ్ యుహసున్‌పై వరుస గేమ్‌లలో తిరుగులేని విజయంతో మహిళల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకుంది. ప్రపంచ 34వ ర్యాంకర్, తైపే అరీనాలో కేవలం 33 నిమిషాల్లోనే హువాంగ్‌ను 21-17, 21-11 తేడాతో ఓడించి టైటిల్ పోరులో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన నాలుగో సీడ్ సుపనిదా కటెథాంగ్‌పై క్వార్టర్‌ఫైనల్‌లో కష్టపడి గెలిచిన మ్యాచ్‌లో, మధ్యలో ఊపు కోల్పోయి తిరిగి పుంజుకోవాల్సి వచ్చింది. దానికి భిన్నంగా, సెమీఫైనల్‌లో తన్వి ప్రశాంతమైన ప్రదర్శన కనబరిచింది. ఆమె ఆరంభం నుంచే ఆట వేగాన్ని తన నియంత్రణలో ఉంచుకుని హువాంగ్‌కు పుంజుకునే ఏ అవకాశాన్నీ ఇవ్వలేదు. మరో సెమీఫైనల్‌లో ఉన్నతి హూడా, గుయెన్ థుయ్ లిన్ చేతిలో ఓడిపోవడంతో టోర్నీ నుండి నిష్క్రమించింది. ఇక పురుషుల సింగిల్స్ పోరు క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసింది, ఇందులో కిరణ్ జార్జ్ జపాన్‌కు చెందిన నాలుగో సీడ్ యుడై ఒకిమోటో చేతిలో 21-12, 21-10 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, హెచ్‌ఎస్ ప్రణయ్ రౌండ్ ఆఫ్ 16లో నిష్క్రమించాడు. పురుషుల డబుల్స్ ఈవెంట్ తొలి రౌండ్‌లోనే భార్గవ్ రామ్ అరిగేల, విశ్వ తేజ్ గోబ్బూరులు నిష్క్రమించడంతో, ఈ టోర్నమెంట్‌లో భారత డబుల్స్ ప్రయాణం కూడా ముగిసింది.



### వాణిజ్య ఎల్పీజి సిలిండర్

## ధర రూ.192 తగ్గింపు

### విమాన ఇంధన ధరలు లీటరుకు రూ.5 పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశవ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య సంస్థలు వినియోగించే 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం రూ.192 మేర తగ్గించింది. అదే సమయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను లీటరుకు రూ.5 పెంచుతూ ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరలను ప్రకటించాయి.తాజా సవరణల ప్రకారం ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,930 నుంచి రూ.2,738కుతగ్గింది. మరోవైపు విమాన ఇంధనం ధర లీటరుకు రూ.110నుంచిరూ.115కు పెరిగింది. ఇది వరుసగా జూలై 1న కూడా సిలిండర్‌పై రూ.183.50 తగ్గింపు ప్రకటించారు. మరోవైపు జూలైలో తగ్గించిన ఎటిఎఫ్ ధరలను ఇప్పుడు అదే స్థాయిలో మళ్లీ పెంచడం గమనార్హం. ఫిబ్రవరి చివర్లో మధ్యప్రాచ్యంలో ప్రారంభమైన ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో జూన్ నెలలో కమర్షియల్ ఎల్పీజీ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఫిబ్రవరిలో రూ.1,740.50 ఉన్న 19 కిలోల సిలిండర్ ధర జూన్ నాటికి రూ.3,113.50కు చేరి మొత్తం రూ.1,373 పెరిగింది.

అయితే జూలై, ఆగస్టు నెలల్లో వరుసగా ధరలు తగ్గడంతో వ్యాపార వర్గా లకు కొంత ఉపశమనం లభించింది. అదేవిధంగా 5 కిలోల మార్కెట్ ధర ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.808.50 నుంచి రూ.762కు తగ్గించారు.ప్రతి నెల మొదటి తేదీన అంతర్జాతీయ ఎల్పీజీ ధరలు, విదేశీ మారకపు విలువల ఆధారంగా ఈ ధరలను సవరించగా, రాష్ట్రాల వారీగా విధించే వ్యాట్ వంటి స్థానిక పన్నుల కారణంగా ధరల్లో స్వల్ప తేడాలు ఉండనున్నాయి.

### వొడాఫోన్ ఐడియాకు


## రూ.26.83 కోట్ల జరిమానా నోటీసు




**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియాకు కేంద్ర టెలికాం శాఖ రూ.26.83 కోట్ల లిక్విడేటెడ్ డ్యామేజెస్ చెల్లించాలని నోటీసు జారీ చేసింది. 2022లో నిర్వహించిన స్పెక్ట్రం వేలంలో కేటాయించిన స్పెక్ట్రానికి సంబంధించి కనీస నెట్‌వర్క్ విస్తరణ బాధ్యతలను పాటించలేదనే ఆరోపణల నేపథ్యంలో ఈ నోటీసు జారీ చేసినట్లు సంస్థ శనివారం వెల్లడించింది.శుక్రవారం అందిన ఈ నోటీసును ప్రస్తుతం పరిశీలిస్తున్నామని, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష కొనసాగుతోందని వొడాఫోన్ ఐడియా బిఎస్ఇకి సమర్పించిన నివేదికలో పేర్కొంది. టెలికాం శాఖ జారీ చేసిన నోటీసులో, 2022 స్పెక్ట్రం వేలానికి సంబంధించిన స్పెక్ట్రం కేటాయింపుపై విధించిన కనీస నెట్‌వర్క్ విస్తరణ నిబంధనలను పాటించలేదనే ఆరోపణలతో రూ.26.83 కోట్ల లిక్విడేటెడ్ డ్యామేజెస్ చెల్లించాలని ఆదేశించినట్లు కంపెనీ తెలిపింది.ఈ ఉల్లంఘన 2022 స్పెక్ట్రం వేలానికి సంబంధించిన నోటీస్ ఇన్వైటింగ్ అప్లికేషన్స్‌లో పేర్కొన్న నెట్‌వర్క్ విస్తరణ నిబంధనలకు సంబంధించినదని, స్పెక్ట్రం కేటాయింపు అనంతరం ఆయా బాధ్యతలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ నోటీసు కారణంగా కంపెనీ కార్యకలాపాలపై లేదా ఆర్థిక పరిస్థితిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేదని వొడాఫోన్ ఐడియా స్పష్టం చేసింది.ఈ అంశంపై నోటీసును పూర్తిగా పరిశీలించి, చట్టపరంగా తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కంపెనీ తన ప్రకటనలో తెలిపింది.

# మెగా కంపెనీల షేర్లకు లాభాలు తక్కువే

## జులై నెలపై మార్కెట్ నిపుణుల అంచనాలు




**ముంబయి,ఆగస్టు 1:** బిఎస్ఇ 500 సూచీలోని సగానికి పైగా కంపెనీల షేర్లు మార్కెట్ రాబడిని అధిగమించలేకపోయాయి. బిఎస్ఇలో నమోదైన మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 87 శాతం వాటా కలిగిన ఈ కంపెనీల్లో చాలా వరకు షేర్లు 1 శాతం కంటే తక్కువ లాభాన్నే నమోదు చేశాయి.జులైలో మొత్తం 280 షేర్లు 22 శాతం వరకు పతనమయ్యాయి. అదే సమయంలో బిఎస్ఇ సెన్సెక్స్, బిఎస్ఇ500, బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 1 నుంచి 2 శాతం మధ్య లాభాలను నమోదు చేశాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్ సూచీ మాత్రం 0.1 శాతం తగ్గింది.ఇక నిఫ్టీ50, నిఫ్టీ మిడ్‌క్యాప్100, నిఫ్టీ స్మాల్‌క్యాప్100, నిఫ్టీ500 సూచీలు జూలైలో 1.4 శాతం నుంచి 2.1 శాతం వరకు పెరిగాయి.భారీగా నష్టపోయిన షేర్లుజూలైలో మార్కెట్ విలువ 15 నుంచి 20 శాతం వరకు క్షీణించిన ప్రముఖ కంపెనీల్లో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, బంధన్ బ్యాంక్, థర్మాక్స్, తేజాస్ నెట్‌వర్క్స్, సుజ్లాన్ ఎనర్జీ, జీఈ వెర్నోవా టీ అండ్ డీ ఇండియా, సీమెన్స్ ఎనర్జీ ఇండియా, గుజరాత్ ఎనర్జీ ఉన్నాయి. ఈ నెలలో కల్యాణ్ జ్యువెలర్స్ ఇండియా షేరు ధర ఏకంగా 63 శాతం ఎగిసింది. ఈక్లెర్క్స్ సర్వీసెస్, సీఈ ఇన్ఫో సిస్టమ్స్, లోధా డెవలపర్స్, హెచ్ఈజీ, ఇన్ఫో ఎడ్జ్ (ఇండియా), ఎల్‌టీఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పర్సిస్టెంట్ సిస్టమ్స్ షేర్లు 26 నుంచి 46 శాతం వరకు పెరిగాయి. మొదటి త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం, గ్లోబల్ ఏఐ ట్రేడ్ అమ్మకాల నేపథ్యంలో ఐటీ రంగంలో మళ్లీ కొనుగోళ్లు పెరగడం వల్ల ఎంపిక చేసిన షేర్లు లాభపడ్డాయి. గతనెలలో రంగాల వారీగా చూస్తే బీఎస్ఈ ఐటీ సూచీ 16 శాతం పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత కన్స్యూమర్ డ్యూరబుల్స్ 9.4 శాతం, రియాల్టీ 8.4 శాతం, ఆటో 5.9 శాతం లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, మెటల్ సూచీలు 1.6 నుంచి 3 శాతం వరకు పెరిగాయి. బలహీనంగా నిలిచిన రంగాల్లో బిఎస్ఇ క్యాపిటల్ గూడ్స్ సూచీ 7.1 శాతం, పవర్ సూచీ 6.4 శాతం క్షీణించి అత్యంత బలహీన రంగాలుగా నిలిచాయి.

బిఎస్ఇ టెలికమ్యూనికేషన్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు కూడా 3 శాతం వరకు తగ్గాయి. తాజా ఎన్ఎస్‌డీఎల్ డేటాచూస్తే జులై 2026లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.15,412 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. గత నాలుగు నెలలుగా అమ్మకాల వైపు ఉన్న ఎఫ్‌పీఐలు ఈసారి కొనుగోళ్లకు మళ్లడం విశేషం. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.32,839 కోట్ల నికరంగా పెట్టుబడులు పెట్టారు.

## జిఎస్టీ వసూళ్లు రూ.2.11 లక్షలకోట్లు


### రిఫండ్లు రూ.30 వేల కోట్లకు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 1: కేంద్రం జులై నెలకు సంబంధించిన గూడ్స్ జీఎస్టీవసూళ్ల వివరాలు వెల్లడించింది. జూలైలో రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు ప్రకటించింది. ఇందులో సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) వసూళ్లు రూ.39,835 కోట్లు, స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వసూళ్లు రూ.47,881 కోట్లుకాగా ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) వసూళ్లు రూ.1.23 లక్షలుగా ఉన్నాయి. ఏడాది ప్రాతిపదికన చూస్తే గతేడాది ఇదే నెలకు సంబంధించి జీఎస్టీ వసూళ్లలో 15.4 శాతం పెరుగుదల ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు కావడం ఇది రెండోసారి. చివరగా గత ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2.43 లక్షల కోట్లు వచ్చాయి. ఈ వివరాల్ని కేంద్ర ఆర్థిక శాఖ శనివారం, ఆగష్టు 1న విడుదల చేసింది. జూలై నెలకు సంబంధించి రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి, రూ.29,968 కోట్లకు చేరాయి. విదేశీ దిగుమతుల ద్వారా జీఎస్టీ రెవెన్యూ 28.8 శాతం పెరిగింది. వరుసగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సంకేతం అని నిపుణులు అంటున్నారు.

జీఎస్టీ వసూళ్లలో హరియాణా అత్యధిక వృద్ధి సాధించింది. అదే సమయంలో గుజరాత్ రెండో స్థానంలో, తెలంగాణ కూడా భారీ వృద్ధి (19 శాతం) నమోదు చేసింది. కేంద్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జూలైలో స్థూల (గ్రాస్) జీఎస్టీ వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే నెలలో ఇవి రూ.1.83 లక్షల కోట్లు ఉండగా, ఈసారి సుమారు 15 శాతం వృద్ధి నమోదైంది. రిఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత నికర (నెట్) జీఎస్టీ వసూళ్లు రూ.1.81 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది జూలైలో ఇవి రూ.1.57 లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయి. నెలవారీ ప్రాతిపదికన కూడా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. జూన్‌లో రూ.1.95 లక్షల కోట్లు ఉన్న గ్రాస్ జీఎస్టీ వసూళ్లు జూలైలో 8.4 శాతం పెరిగి రూ.2.11 లక్షల కోట్లకు చేరాయి. అదే విధంగా నెట్ జీఎస్టీ వసూళ్లు రూ.1.62 లక్షల కోట్ల నుంచి రూ.1.81 లక్షల కోట్లకు పెరిగి 11.6 శాతం వృద్ధి నమోదు చేశాయి.జూలైలో దిగుమతులకు సంబంధించిన జీఎస్టీ వసూళ్లు దేశీయ ఆదాయాన్ని మించి వేగంగా పెరిగాయి. దేశీయ లావాదేవీల నుంచి వచ్చిన గ్రాస్ జీఎస్టీ ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.1.45 లక్షల కోట్లకు చేరగా, దిగుమతులపై వసూలైన గ్రాస్ జీఎస్టీ 28.8 శాతం పెరిగి రూ.66,511 కోట్లకు చేరింది.రిఫండ్‌లను మినహాయించిన తర్వాత దేశీయ నెట్ జీఎస్టీ ఆదాయం 10.5 శాతం పెరిగి రూ.1.27 లక్షల కోట్లకు చేరింది.

### 5.9 కోట్లకు పైగా ఆదాయపు పన్ను

## రిటర్నులు దాఖలు




**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ప్రస్తుత అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి గతనెలాఖరునాటికి దేశవ్యాప్తంగా 5.9 కోట్లకు పైగా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది. గణాంకాలను పరిశీలిస్తే ఐటీఆర్1 (సహజ్) దాఖలు సంఖ్యలో స్వల్ప తగ్గుదల కనిపించింది. గత యేడాది ఇదే సమయానికి 3.3 కోట్ల ఐటీఆర్1లు దాఖలవగా, ఈసారి ఆ సంఖ్య 3.15 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఐటీఆర్2 దాఖలు సంఖ్య గత ఏడాదితో పోలిస్తే దాదాపు సమాన స్థాయిలోనే కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ సోషల్‌మీడియాలో స్పందిస్తూ, పన్ను చెల్లింపుదారులందరికీ ధన్యవాదాలు. జూలై 31 నాటికి 2026 అసెస్‌మెంట్ ఇయర్‌కు 5.9 కోట్లకు పైగా ఐటిఆర్‌లు దాఖలయ్యాయి. మీ విశ్వాసం, సమయానికి పన్ను రిటర్నులు దాఖలు చేయడం భారత ఆర్థికాభివృద్ధికి శక్తినిస్తోందని పేర్కొంది. ఐటిఆర్1 దాఖలు సంఖ్య తగ్గడానికి కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు పరిమితి పెరగడం ఒక కారణమై ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీంతో కొంతమంది పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేయాల్సిన అవసరం తగ్గినట్లు విశ్లేషిస్తున్నారు. ఐటిఆర్3 మరియు ఐటిఆర్4 దాఖలుకు గడువు ఆగస్టు 31 వరకు ఉండటంతో, రాబోయే వారాల్లో మొత్తం ఐటిఆర్ దాఖలుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఐటీఆర్1 (సహజ్) అనేది చిన్న, మధ్యతరహా పన్ను చెల్లింపుదారుల కోసం రూపొందించిన సరళమైన రిటర్న్ ఫారం. వార్షిక ఆదాయం రూ.50 లక్షలవరకు, జీతం, ఒక ఇంటినుంచి వచ్చే ఆదాయం, రూ.5,000 వరకు వ్యవసాయ ఆదాయం ఉన్న భారతీయ నివాసితులు దీనిని ఉపయోగించవచ్చు. ఇక ఐటీఆర్2 మూలధన లాభాలు వంటి ఇతర వనరుల నుంచి ఆదాయం పొందే వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు దాఖలు చేసే రిటర్న్ ఫారం. ఆడిట్ అవసరం లేని వ్యక్తులు ఐటిఆర్1, ఐటిఆర్2లను జూలై 31లోపు దాఖలు చేస్తే వడ్డీ లేదా ఆలస్య రుసుము లేకుండా రిటర్నులు సమర్పించే అవకాశం కల్పించబడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14